మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్ | గురువారం • 9-3-2023 • సంపుటి:7 • సంచిక:38 • పేజీలు:12 • వెల:రూ.5

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

ఫాల్గుణమాసం, గురువారం, తిథి: విదియ, సా.8.54 వరకు, నక్షతం: హస్త, ఉ.4.20 నుంచి రేపు ఉ.5.57 వరకు, వర్జ్యం: మ.2.21-4.02 వరకు, దుర్ముహూర్తం: మ.12.03-12.50 వరకు, రాహుకాలం: మ.1.55-3.24 వరకు

జనాభా పెంచేందుకు చైనా అవస్థలు

2 వధువులకు సొమ్ము ఇవ్వడంపై చర్యలు

శరవేగంగా 5జీ విస్తరణ

మరో 27 నగరాల్లో జియో 5జీ సేవలు

తెలుగు రాష్ట్రాల్లో ఈ సిటీల్లోనే 2

పాక్ మాటలకు స్పందించడం కూడా దండగే..

భారత్ ఘాటు విమర్శలు

యునైటెడ్ నేషన్స్: అంతర్జాతీయ వేదికపై పాకిస్థాన్‌కు మరోసారి భంగపాటు తప్పలేదు. ఐరాసలో మహిళల భద్రతపై చర్చ సందర్భంగా కశ్మీర్ అంశాన్ని లేవనెత్తిన దాయాది పాక్‌కు భారత్ గట్టి సమాధానమిచ్చింది. అలాంటి ద్వేషపూరిత, అసత్య ప్రచారాలకు ప్రతిస్పందించడం కూడా దండగే అని దుయ్యబట్టింది. అసలేం జరిగిందంటే. .అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో 'మహిళ, శాంతి, భద్రత' అనే అంశంపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా పాకిస్థాన్ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో జర్దారీ మాట్లాడుతూ.. మరోసారి జమ్మూకశ్మీర్ అంశాన్ని ప్రస్తావించారు. దీంతో ఐరాసకు భారత శాశ్వత ప్రతినిధి రుచిరా కాంబోజ్ ఘాటుగా స్పందించారు. ''ఈ రోజు మనం ప్రపంచవ్యాప్తంగా మహిళలకు..మిగతా 2లో

మోదీ ప్రియమైన ప్రధాని కాదు

పిరమైన ప్రధాని

- మొన్నటి దాకా వన్ నేషన్ వన్ రేషన్
- ఇప్పుడు వన్ నేషన్ వన్ ఫ్రెండ్
- మహిళల వ్యక్తిగత వికాసానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట
- దేశంలోనే అత్యుత్తమ పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి
- మున్సిపల్, ఐటీ శాఖా మంత్రి కేటీఆర్

తొర్రూర్/మహబూబాబాద్, మార్చి 8 (మనం న్యూస్): నరేంద్ర మోదీ ప్రియమైన ప్రధాని కాదని.. పిరమైన ప్రధాని అంటూ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి కల్వకుంట్ల తారకరామారావు సెటైర్లు వేశారు. తొర్రూరు సభలో మంత్రి కేటీఆర్ పాల్గొని మాట్లాడారు. 'రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రిగా పని చేసేవారెవరైనా చెప్పమంటే రెండు గంటలు చెప్పేదమ్ముంది మాకు. ఏ ఊరికి వెళ్లినా ఏం చేశామో చూపెట్టేందుకు సాక్ష్యాలు ఉన్నయ్. కండ్ల ముందర కనిపించే సొలత్లు ఉన్నయ్. మనతో పాటే కేంద్రంలో అక్కడో ప్రభుత్వం వచ్చింది నరేంద్ర మోదీ నాయకత్వంలో.. ఇవాళ తెలంగాణ ఏ మున్సిపాలిటీలో ఏం చేశామ్.. ఏ ఊళ్లో ఏం చేశామ్.. ఏ కులానికి, ఏ మతానికి, విద్యార్థులకు, రైతులకు ఏం చేశామ్.. చెప్పమంటే చెప్పే సత్తా మాకుంది.మరి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన ప్రధాని, ఆయన పార్టీకి, నేతలకు సత్తా ..మిగతా 2లో

నేడు తెలంగాణ కేబినెట్ సమావేశం

హైదరాబాద్, మార్చి 8 (మనం న్యూస్): నేడు తెలంగాణ మంత్రివర్గం సమావేశం కానుంది. ఎమ్మెల్సీ కవితకు ఈడీ నోటీసుల నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికపై చర్చించే అవకాశం ఉంది. ఇదే సమావేశంలో కవితను అరెస్టు చేస్తే ఏం చేయాలనే విషయంపై కూడా చర్చించనున్నట్లు సమాచారం. కాగా కవిత రిక్వెస్ట్ మేరకు ఈడీ ఆమెను ఈనెల 11న విచారించనుందని సమాచారం. అయితే.. ఈ క్రమంలోనే.. సీఎం కేసీఆర్ అధ్యక్షతన ఈ భేటీ జరగనుంది. ఈ సమావేశంలో కీలక అంశాలపై మంత్రులతో కేసీఆర్ చర్చించనున్నారన్నారు. ముఖ్యంగా ఈడీ విచారణకు హాజరుకావాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు నోటీసులు అందిన నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యం సంతరించుకుంది. కాగా ఢిల్లీ వెళ్లే ముందు ఎమ్మెల్సీ కవితతో సీఎం కేసీఆర్ ఫోన్‌లో మాట్లాడారు. తమ కార్యక్రమాన్ని కొనసాగించాలని, ఆందోళన పడాల్సిన పనిలేదని కవితకు భరోసా ఇచ్చారు. బీజేపీ అక్రమాలపై న్యాయపరంగా పోరాటం చేద్దామని తన కుమార్తె కవితకు కేసీఆర్ ధైర్యం చెప్పారని, పార్టీ అండగా ఉంటుందంటూ కవితకు చెప్పినట్లు తెలుస్తోంది. కాగా ఈ నెల 10న గురువారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఎమ్మెల్సీ కవిత దీక్ష చేపట్టనున్నారు. దీనికోసం శంషాబాద్ ఎయిర్పోర్టు నుంచి ఢిల్లీ బయలుదేరిన విషయం తెలిసిందే. అయితే మరికాసేపట్లో ఢిల్లీకి చేరుకోనున్నారు.

త్రిపుర సీఎంగా రెండోసారి

ప్రధాని సమక్షంలో మాణిక్ సాహా ప్రమాణం

అగర్తల: త్రిపుర ముఖ్యమంత్రిగా మాణిక్ సాహా ప్రమాణస్వీకారం చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన బీజేపీ.. ముఖ్యమంత్రిగా మరోసారి సాహానే ఎంపిక చేసింది. దాంతో ఆయన రెండోసారి సీఎం పీఠాన్ని అధిష్ఠించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ..మిగతా 2లో

దళిత బంధు కాస్త బీఆర్ఎస్ బంధుగా మారింది

- బీఆర్ఎస్ నాయకుల మాటలు కోటలు దాటుతాయి పనులు మాత్రం ప్రగతి భవన్ దాటవు
- రాష్ట్రంలో ప్రభుత్వ ఆస్తులు తరిగి కల్వకుంట్ల ఆస్తులు పెరిగాయి
- కల్వకుంట్ల కుటుంబానికి ఆపదొస్తే తెలంగాణ సమాజానికి రుద్దుతున్నారు
- కల్వకుంట్ల కుటుంబం కంటే 100 రెట్లు మెరుగైన పాలన బిజెపి ఇస్తుంది
- కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి కిషన్ రెడ్డి

2

మహిళలకు కేసీఆర్ గొప్ప కానుక

ఆరోగ్య మహిళా పథకం

కరీంనగర్‌లో ప్రారంభించడం శుభసూచకం

భవిష్యత్‌లో మరిన్ని మహిళా ఆస్పత్రులు

మంత్రి తన్నీరు హరీష్‌రావు

కరీంనగర్ బ్యూరో, మార్చి 8 (మనం న్యూస్): మహిళా దినోత్సవం రోజున సీఎం కేసీఆర్ మహిళలకు అందిస్తోన్న మరో గొప్ప కానుక ఆరోగ్య మహిళ పథకం అని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. బుధవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని బుట్టి రాజారాం కాలనీ పట్టణ ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళ పథకాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళల కష్టాలు తీర్చేందుకు అనేక పథకాలు తెచ్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. మిషన్ భగీరథ, ఆడపిల్లల కోసం రెసిడెన్షియల్ స్కూళ్లు ప్రారంభించామని, గర్భిణుల కోసం ఆరోగ్య లక్ష్మి పథకాన్ని అమలు చేస్తున్నామని, మహిళల రక్షణ కోసం షీ టీమ్స్, ఆడపిల్లల పెళ్లి కోసం కళ్యాణ లక్ష్మి పథకాలు చేపడుతున్నామన్నారు. మహిళలు తాము పడుతున్న ఆరోగ్య సమస్యలు బయటకు చెప్పుకోవడానికి బిడియ పడుతుంటారని, కొందరు ఆర్థిక ఇబ్బందులు, ఆసుపత్రిలోని ..మిగతా 2లో

అస్సాంలో గూఢచర్యం

పాక్ ఏజెంట్లకు సిమ్ కార్డుల సరఫరా..!

న్యూఢిల్లీ, మార్చి 8: పాకిస్థానీ ఏజెంట్లకు సిమ్ కార్డులు సరఫరా చేస్తున్న ఐదుగురు వ్యక్తులను అస్సాంలో అరెస్టు చేశారు. నాగౌన్, మోరిగాన్ జిల్లాల్లోని ఈ అరెస్టులు జరిగినట్లు పోలీసు అధికారులు వెల్లడించారు. వీరి వద్ద నుంచి మొబైల్ ఫోన్లు, ఇతర ప్రమాదకర మెటీరియల్ స్వాధీనం చేసుకొన్నారు. విదేశీ దౌత్యకార్యాలయానికి రక్షణ శాఖ కీలక సమాచారం చేరవేసేందుకు వినియోగిస్తున్న ఓ హ్యాండ్ సెట్ కూడా దీనిలో ఉన్నట్లు గుర్తించారు. ఈ ..మిగతా 2లో

తెలంగాణ ప్రజలు సెంటిమెంట్‌ను పట్టించుకునే స్థితిలో లేరు

బీజేపీకి, దర్యాప్తు సంస్థలకు సంబంధమే లేదు

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్

హైదరాబాద్, మార్చి 8 (మనం న్యూస్): మహిళా దినోత్సవం నిర్వహించే అర్హత బీఆర్ఎస్‌కు లేదని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. బీఆర్ఎస్‌లో మహిళా విభాగమే లేదన్నారు. ఉద్యమంలో పాల్గొన్న మహిళలకు ఎమ్మెల్సీ ఇచ్చారా? అని ప్రశ్నించారు. తొలి ఐదేళ్ల పాలనలో ఒక్క మహిళకు కూడా మంత్రి పదవి ఇవ్వలేదని విమర్శించారు. బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు ఎవరో తెలియదని ఎద్దేవా చేశారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మహిళల దినోత్సవ వేడుకల్లో సంజయ్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఢిల్లీ మద్యం కేసులో ఎమ్మెల్సీ కవితకు ఈడీ నోటీసులు.. ఆమె స్పందనపై విమర్శలు చేశారు.''కవితకు ఈడీ ఇచ్చిన నోటీసులకు, తెలంగాణ సమాజానికి ఏం సంబంధం? విచారణకు పిలిస్తే వెళ్లి నిర్దోషిత్వాన్ని నిరూపించుకోండి. కోర్టులు కొడతాయా అని గతంలో ..మిగతా 2లో

దర్యాప్తుకు పూర్తిగా సహకరిస్తా

కానీ టైం కావాలీ.. ఈడీకి ఎమ్మెల్యే కవిత లేఖ

ఢిల్లీకి బయలుదేరి వెళ్ళిన ఎమ్మెల్సీ

హైదరాబాద్, మార్చి 8 (మనం న్యూస్): ఈడీకి ఎమ్మెల్సీ కవిత లేఖ రాశారు. రేపు ఈడీ ఎదుట విచారణకు హాజరు కాలేనని 15న హాజరవుతానని లేఖలో పేర్కొన్నారు. 10వ తేదీన ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నామని.. ఇతర కార్యక్రమాలతో బిజీ షెడ్యూల్ ఫిక్స్ అయ్యాయని ఈడీకి వివరించారు. ఈడీ స్పందన ఎలా ఉండనుంది.. ఏం చెప్పనుంచి పర్మిషన్ ఇస్తుందా? లేదా? అనే విషయంపై ఉత్కంఠత నెలకొంది. ఈనేపథ్యంలో.. బంజారాహిల్స్ రోడ్ నంబర్ 14లోని ఎమ్మెల్సీ కవిత ఇంటికి వెళ్ళే దారులు అన్ని మూసివేశారు అధికారులు. కవిత ఇంటి వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. లోనికి వెళ్లేందుకు ఎవరినీ అనుమతి ఇవ్వడం లేదు పోలీసులు ఎలాంటి..మిగతా 2లో

తగ్గిన బంగారం, వెండి ధర

న్యూఢిల్లీ, మార్చి 8: దేశంలో బంగారం ధర తగ్గుముఖం పట్టింది. దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల మేలిమి పసిడి ధర రూ.615 మేర తగ్గి 55,095 వద్ద ముగిసింది. వెండి ధర సైతం కిలోకు రూ. 2,285 మేర తగ్గి రూ.62,025 వద్ద స్థిరపడింది. అంతర్జాతీయ మార్కెట్లో ధరలు తగ్గుముఖం పట్టడంతో పసిడి ధర దిగి వచ్చింది. గత ట్రేడింగ్లో 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ.55,710 వద్ద ముగిసింది. అంతర్జాతీయంగా బంగారం, వెండి ధరలు తగ్గడంతో స్పాట్ మార్కెట్లో బంగారం ధరలు తగ్గుముఖం పట్టినట్లు హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్సు బంగారం ధర 1814 డాలర్లు, ఔన్సు వెండి 20.05 డాలర్ల చొప్పున ట్రేడవుతున్నాయి. వడ్డీ రేట్లపై అమెరికా ఫెడ్ ఛైర్మన్ జెరోమ్ పావెల్ చేసిన వ్యాఖ్యలు ఇందుకు దోహదం చేశాయి. వడ్డీ రేట్లు అంచనాలకు మించి పెరుగుతాయని సంకేతాలు ఇచ్చారు. దీంతో బంగారం ధరలు తగ్గుముఖం పట్టాయని సౌమిల్ గాంధీ తెలిపారు. (వాస్తవ ధరలకు స్పాట్ మార్కెట్ ధరలకూ వ్యత్యాసం ఉంటుంది. పన్నులు అదనం)

మంచిమాట

మన లక్ష్యాలు, ఆలోచనలు, విలువలు మరిచిపోయినప్పుడు మాత్రమే అపజయం పాలవుతారు.

శుభోదయం

అధికారులపై మేయర్ ఆగ్రహం

నకిలీ ధ్రువీకరణ పత్రాలపై జీహెచ్ఎంసీ మేయర్, కమిషనర్ సమీక్ష

హైదరాబాద్, మార్చి 8 (మనం న్యూస్): జీహెచ్ఎంసీలో నకిలీ జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీ వ్యవహారం కలకలం రేపుతోంది. ఈ వ్యవహారంలో ఏం జరిగిందన్న అంశంపై జీహెచ్ఎంసీ మేయర్, కమిషనర్, ఉన్నతాధికారులతో రెండున్నర గంటల పాటు సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎంహెచ్వో, స్టాటస్టికల్ అధికారులపై మేయర్ విజయలక్ష్మి ఆగ్రహం వ్యక్తం చేసినట్టు సమాచారం ..మిగతా 2లో

మహిళా వ్యాపారులకు సింగిల్ విండో విధానం అమలు చేస్తాం

మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్

హైదరాబాద్, మార్చి 8 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలోమహిళా వ్యాపారులకు సింగిల్ విండో విధానం అమలు చేస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. హోటల్ తాజ్ కృష్ణా వేదికగా వీ హబ్ 5వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరై ..మిగతా 2లో

అక్రమంగా ప్రవేశిస్తే రువాండాకు తరలిస్తాం..!

రిషి సునాక్ హెచ్చరిక

లండన్: దేశంలోకి అక్రమంగా ప్రవేశించేవారిపై ఇక కఠినంగా వ్యవహరిస్తామని బ్రిటన్ ప్రధానమంత్రి రిషి సునాక్ హెచ్చరించారు. అక్రమ మార్గాల ద్వారా చొరబడే వారిని శరణార్థిగా పరిగణించేందుకు అనుమతించబోమని స్పష్టం చేశారు. బోట్ల ద్వారా అక్రమంగా దేశంలోకి ప్రవేశిస్తున్నవారికి అడ్డుకట్ట వేసేందుకు బ్రిటన్ కొత్తగా తీసుకువచ్చిన విధానానికి సంబంధించిన వివరాలను రిషి సునాక్ మీడియా ముందు వెల్లడించారు. 'అక్రమంగా దేశంలోకి ప్రవేశిస్తే..మిగతా 2లో

జనాభా పెంచేందుకు చైనా అవస్థలు

బీజింగ్, మార్చి 8: చైనాలో జననాల రేటు గణనీయంగా తగ్గిపోవడంతో ప్రభుత్వం అప్రమత్తమైంది. తాజాగా జననాలను పెంచేందుకు చర్యలు చేపట్టింది.పెళ్లి సమయంలో వధువుకు సొమ్ము ముట్టజెప్పే సంప్రదాయాన్ని కట్టడి చేయడం మొదలుపెట్టింది. చైనాలో వరుడు తన సంపదను వధువు వద్ద ప్రదర్శించడానికి, ఆమెను పెంచినందుకు అత్తింటివారికి సొమ్ములు ముట్టజెప్పే సంప్రదాయం ఉంది. దీనిని 'కైలీ' అంటారు. చైనాలో జరిగే మూడొంతుల పెళ్లిళ్లలో ఈ సంప్రదాయం కొనసాగుతోంది. ఇందుకోసం వరుడి కుటుంబాల్లో వార్షికాదాయానికి దాదాపు కొన్ని రెట్ల మొత్తం వధువు కుటుంబీకులకు చెల్లించాల్సిన పరిస్థితులు కూడా నెలకొన్నాయి. ఇప్పటికే పలు మార్లు ఈ సంప్రదాయాన్ని అడ్డుకొనేందుకు చైనా యత్నించింది.జననాల రేటు పతనాన్ని అడ్డుకొనేందుకు తాజాగా మరోసారి చైనా అధికారులు ఈ సంప్రదాయంపై దృష్టిపెట్టారు. ఓ వైపు దేశంలో ఆర్థిక మందగమనం కారణంగా పెళ్లిళ్ల వ్యవహారం ఖరీదుగా మారిపోయింది. ఇప్పటికే దేశంలో చాలా తక్కువ మంది పెళ్లిళ్లు చేసుకొని సంతానాన్ని కంటున్నారు. ఈ పరిస్థితికి 'కైలీ' కారణమని భావిస్తున్నారు. జనవరిలో సెంట్రల్ హుబే ప్రావిన్స్లో అధికారులు కైలీ విధానం అమలు చేసేవారిపై చర్యలు తీసుకోవడం మొదలుపెట్టారు. అంతేకాదు జింగ్సి నగరంలో కైలీ అడగబోమని యువతుల చేత సంతకాలు చేయించారు. ఉమెన్స్ డే సందర్భంగా జింగ్హూ ప్రావిన్స్ రాజధానిలో సామూహిక వివాహాలను కూడా ఏర్పాటు చేశారు.మరోవైపు జననాల రేటు పెంచేందుకు చైనాలో కొత్త పాలసీలను తీసుకొస్తున్నారు. సంతానం కన్నవారికి సబ్సిడీలు ఇవ్వడం, పెళ్లిళ్లకు అదనపు లీవ్లు ఇవ్వడం వంటివి ప్రవేశపెట్టింది. దీంతోపాటు పెళ్లిచేసుకొని జంటలు తమ సంతానాన్ని రిజిస్టర్ చేసుకొనే అవకాశం కూడా ఇస్తున్నారు. కానీ, ఈ నిర్ణయాలు పురుషులకు అనుకూలంగా ఉన్నాయని.. సమాజంలో స్త్రీలకు ఉన్న ఆధిపత్యాన్ని దెబ్బతీసేందుకు జిన్పింగ్ సర్కారు యత్నిస్తోందనే ఆరోపణలు ఉన్నాయి. చైనాలో కొన్ని చోట్ల వరుడి కుటుంబీకులు సొమ్ము తీసుకొనే సంప్రదాయం కూడా ఉంది. కానీ, అధికారులు దానిపై దృష్టిపెట్టకపోవడాన్ని తప్పుపడుతున్నారు. చైనాలో వన్చైల్డ్ పాలసీని అమలు చేసిన సమయంలో కైలీ విధానం అమల్లోకివచ్చింది. ఆ సమయంలో పురుషుల సంఖ్య గణనీయంగా పెరిగిపోయి.. స్త్రీల సంఖ్య తగ్గింది. దీంతో వధువు కుటుంబీకులు భారీ స్థాయిలో సొమ్మును ఆశించడం మొదలుపెట్టారు. తమ జనాభా ఇటీవలి కాలంలో తొలిసారిగా తగ్గినట్లు చైనా ప్రకటించింది. 2021 కంటే 2022 చివరినాటికి తమ దేశ జనాభా 8.50 లక్షలు తగ్గిందని అక్కడి నేషనల్ బ్యూరో ఆఫ్ స్టాటిస్టిక్స్ (ఎన్బీఎస్) మంగళవారం తెలిపింది. 95.6 లక్షల జననాలు, 1.04 కోట్ల మరణాలు ఉండటంతో చైనా మొత్తం జనాభా 141.18 కోట్లుగా ఖరారు చేశారు. ఇందులో పురుషులు 72.2 కోట్లు ఉండగా, మహిళలు 68.97 కోట్ల మంది ఉన్నారు. ఈ లెక్క చైనా ప్రధాన భూభాగానికే పరిమితం. హాంకాంగ్, మకావ్ భూభాగాలతోపాటు స్థానికంగా ఉంటున్న విదేశీయులను పరిగణనలోకి తీసుకోలేదు.

పాక్ మాటలకు స్పందించడం కూడా దండగే

(మొదటిపేజీ తరువాయి)

భద్రత, శాంతియుత పరిస్థితులను నెలకొల్పాలనే ముఖ్యమైన అంశంపై చర్చ జరుపుతున్నాం. ఈ చర్చ ఆవశ్యకతను మేం గుర్తించి దానికి పూర్తి గౌరవిస్తున్నాం. దానిపైనే మా దృష్టంతా. ఈ సమయంలో జమ్మూకశ్మీర్పై పాకిస్థాన్ ప్రతినిధులు చేసిన పనికిమాలిన, నిరాధారమైన, రాజకీయ ప్రేరేపిత వ్యాఖ్యలను మేం తీవ్రంగా ఖండిస్తున్నాం. అలాంటి ద్వేషపూరిత, అసత్య ప్రచారాలకు ప్రతిస్పందించడం కూడా దండగే'' అని ఆమె మండిపడ్డారు. కశ్మీర్ అంశాన్ని ఎత్తిచూపి అంతర్జాతీయ వేదికలపై భారత్ను దోషిగా నిలబెట్టాలని పాక్ గతంలోనూ పలుమార్లు ప్రయత్నించి భంగపాటుకు గురైన సంగతి తెలిసిందే. జమ్మూకశ్మీర్, లద్దాఖ్ పూర్తిగా భారత్లో అంతర్భాగమేనని, వాటిపై ఎవరూ జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని భారత్ ఇదివరకే దాయాదికి గట్టిగా చెప్పింది. పొరుగు దేశంతో తాము సాధారణ సంబంధాలనే కోరుకుంటున్నామని న్యూఢిల్లీ మరోసారి స్పష్టం చేసింది. అయితే ఆ బంధం కొనసాగాలంటే.. బీభత్సం, శత్రుత్వం లేని వాతావరణాన్ని సృష్టించాల్సిన బాధ్యత ఇస్లామాబాద్పైనే ఉందని నొక్కి చెప్పింది.

త్రిపుర సీఎంగా రెండోసారి

(మొదటిపేజీ తరువాయి)

కేంద్ర హోంమంత్రి అమిత్ షా, పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డా, అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ హాజరయ్యారు. అలాగే ఈశాన్య రాష్ట్రాల సీఎంలు పాల్గొన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో 60 స్థానాలున్న త్రిపుర అసెంబ్లీలో బీజేపీ 32 సీట్లు కైవసం చేసుకొని అతిపెద్ద పార్టీగా అవతరించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే మిత్రపక్షం ఐపీఎఫ్టీ పార్టీతో కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. మొదట్లో ముఖ్యమంత్రి పదవికి సాహాతో పాటు కేంద్రమంత్రి ప్రతిమా భౌమిక్ పేరు కూడా వినిపించింది. అయితే నూతనంగా ఎన్నికయిన ఎమ్మెల్యేల సమావేశంలో సాహాకు అనుకూలంగా నిర్ణయం తీసుకున్నారు. బిప్లవ్ దేబ్ స్థానంలో సాహా గతేడాది మార్చి 14న త్రిపుర సీఎంగా బాధ్యతలు చేపట్టారు.

అస్సాంలో గూఢచర్యం

(మొదటిపేజీ తరువాయి)

ఘటనపై అస్సాం రాష్ట్ర పోలీస్ శాఖ ప్రతినిధి ప్రశాంత భు యాన్ మాట్లాడుతూ ఇంటెలిజెన్స్ బ్యూరో, ఇతర మార్గాల్లో లభించిన సమాచారం ఆధారంగా ఈ ఆపరేషన్ నిర్వహించినట్లు వెల్లడించారు. రెండు జిల్లాల్లో కలిపి దాదాపు 10 మంది వ్యక్తులు వివిధ సర్వీసు ప్రొవైడర్ల నుంచి తప్పుడు మార్గాల్లో సిమ్కార్డులను కొనుగోలు చేస్తున్నట్లు వివరించారు. వీటిల్లో కొన్ని పాకిస్థాన్ ఏజెంట్లకు సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. మంగళవారం నిర్వహించిన ఆపరేషన్లో అష్కిల్ ఇస్లాం, బొడోరుద్దీన్, మిజనూర్ రహ్మాన్, వాహిదుజ్ జమాన్లను అరెస్టు చేసినట్లు ప్రకటించారు. వీరి వద్ద నుంచి 18 మొబైల్ ఫోన్లు, 136 సిమ్కార్డులు, ఫింగర్ప్రింట్ స్కానర్, హైటెక్ సీపీయూ, బర్త్ సర్టిఫికెట్లు, పాస్బుక్స్, ఫొటోలు ఉన్నాయి. నిందితులను ఇంటరాగేషన్ చేయగా వారిలో ఒకరు రక్షణశాఖ సమాచారాన్ని పాకిస్థాన్కు ఇస్తున్న విషయం వెలుగులోకి వచ్చింది. అష్కిల్ ఇస్లాం అనే వ్యక్తి పాకిస్థాన్కు వాట్సాప్ కాల్స్ చేస్తున్నట్లు తేలింది. అతడు భారత రక్షణ దళాల కీలక సమాచారం పాకిస్థాన్కు అందించినట్లు గుర్తించారు. అతడు వాడుతున్న మొబైల్కు రెండు ఐఎంఈఐ నెంబర్లు కనుగొన్నారు. వీరిని ఇంటెలిజెన్స్ బ్యూరో కూడా విచారించనున్నదని పోలీసు అధికారులు పేర్కొన్నారు.

తెలంగాణ ప్రజలు సెంటిమెంట్ను పట్టించుకునే స్థితిలో లేరు

(మొదటిపేజీ తరువాయి)

కేసీఆరే అన్నారు. దర్యాప్తు సంస్థలకు, బీజేపీకి ఏం సంబంధం? కాంగ్రెస్ హయాంలోనూ ఈ దర్యాప్తు సంస్థలు ఉన్నాయి. కవిత వల్ల మహిళలు తలదించుకునే పరిస్థితి వచ్చింది. కేసీఆర్, కేటీఆర్లు కవిత విషయంపై ఎందుకు స్పందించలేదు. సెంటిమెంట్ను తెలంగాణ ప్రజలు పట్టించుకునే పరిస్థితిలో లేరు'' అని సంజయ్ వ్యాఖ్యానించారు. లిక్కర్ స్కామ్లో కవిత ప్రమేయంపై కేసీఆర్, కేటీఆర్ ఇప్పటికీ ఎందుకు స్పందించడం లేదు? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. బిడ్డను కాపాడుకునేందుకు కేసీఆర్ కొత్తకొత్త డ్రామాలు ఆడుతున్నారని ఆరోపించారు. కేసీఆర్ కుటుంబం చేతిలో ప్రజలు మోసపోవడానికి సిద్ధంగా లేరని వ్యాఖ్యానించారు. కేసీఆర్ బిడ్డ కవిత చేసిన దుర్మార్గపు చర్యల వలన ప్రజలు ఛీత్కరించుకునే పరిస్థితి వచ్చిందన్నారు. దొంగే.. దొంగ దొంగ అన్నట్టు కవిత వ్యవహారం ఉందని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పార్టీలో ఎంతమంది మహిళలకు స్థానం కల్పించారు? అంటూ ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీలో తొలి కేబినెట్లో మహిళా మంత్రే లేరని అన్నారు. తెలంగాణలో 17% హత్యలు, అత్యాచారాలు పెరుగుతున్నాయని లెక్కలే చెబుతున్నాయని బండి సంజయ్ అన్నారు. కవిత చేసిన దొంగ దందా, పత్తాల దందా తెలంగాణ కోసమా? తెలంగాణ సమాజం కోసమా? అంటూ ప్రశ్నించారు. దర్యాప్తు సంస్థలు అన్నవి బీజేపీ ప్రభుత్వం వచ్చాక రాలేదు. అంతకుముందు నుంచే ఉన్నాయని స్పష్టం చేశారు బండిసంజయ్.

మోదీ ప్రియమైన ప్రధాని కాదు

పిరమైన ప్రధాని

(మొదటిపేజీ తరువాయి)

ఉండాలి కదా? తెలంగాణ ఆడబిడ్డలకు ఏం చేశారు? తెలంగాణ గిరిజనులకు ఏం చేశారు? తెలంగాణ రైతులకు ఏం చేశారు? తెలంగాణలోని ఏ వర్గానికి ఏం చేశారో చెప్పే సత్తా వారికి ఉన్నదా? వరంగల్కు వచ్చిన సమయంలో ప్రధాని అందరి జన్ధన్ ఖాతాలు తెరిస్తే ధనాధన్ రూ.15 లక్షలు వేస్తామని చెప్పారని, మరి అందరికి రూ.15లక్షలు వచ్చాయా? మరి కేసీఆర్ ఇచ్చిన రైతుబంధు వచ్చిందా? నాకు ఓటేస్తే ప్రధాని అయ్యాక ఐదారేళ్లలోనే రైతుల ఆదాయం డబుల్ చేస్తా? అన్నడు.. మరి రైతుల ఆదాయం డబుల్ అయ్యిందా? నిన్నగాక మొన్న ఓ టమాట రైతు దిగుబడి అమ్మితే అంతాపోంగా రూ.2 లాభం వచ్చింది' అని తెలిపారు.

ఏం చేశావయ్యా మోదీ ఎనిమిదేళ్లలో అంటే..

'స్విస్ బ్యాంకుల్లోని నల్లధనం తెచ్చి పేదలకు పంచుతానని మోదీ చెప్పారని, మరి పంచాడా? రూ.15లక్షలు ఎవరి ఖాతాలో పడ్డయ్ ? 'ఈ పైసలన్నీ ఆయన దోస్తు ఖాతాలో వేసిండు. అంటూ కేటీఆర్ ప్రశ్నించారు. వన్ నేషన్ వన్ రేషన్, వన్ నేషన్.. వన్ ట్యాక్ అన్నడు.. ఇప్పుడు కొత్తగా వన్ నేషన్ వన్ ఫ్రెండ్ తీసుకువచ్చిండు. మొత్తం దోస్తుకు దోచిపెడుతున్నడు. శ్రీలంకకుపోయి పైరవీలు చేసి వాళ్ల దోస్తుకు ప్రాజెక్టు ఇవ్వాలని చెప్పి.. గవర్నమెంట్ అని నమ్మబలికి అదానీకి రూ.6వేలకోట్లు ఇచ్చుడు.. అందులో నుంచి బీజేపీలోకి తెచ్చుకున్నడు. ఆ దొంగ సొమ్ముతోని బీజేపీ ఎమ్మెల్యేలు కొనుడు, ప్రభుత్వాలను కూల్చడం, పార్టీలను చీలుస్తున్నది. ఇదీ మోదీ నీతి. ఏం చేశావయ్యా మోదీ ఎనిమిదేళ్లలో అంటే.. చెప్పేందుకు ఏం లేదు. ఆకాశంలో అప్పులున్నయ్. మోదీ వచ్చినప్పుడు గ్యాస్ సిలిండర్ ధర రూ.400 ఉండే, ఇవాళ్ల రూ.1200కు చేరింది. ఆయన దేశంలో ఉన్నవారంతా పిచ్చొళ్లు అనుకుంటున్నడు. రూ.400 సిలిండర్ను రూ.1200 చేసినా నాకు కర్రుకాల్చి వాత పెడుతలేరు.. రూ.400 నుంచి రూ.4వేలు చేసినా నన్ను ఏం చేయలేరు.. వీళ్లతోని ఏం కాదు అని అనుకుంటున్నరు' అని విమర్శించారు.

ఖాజీపేట కోచ్ ఫ్యాక్టరీని గుజరాత్కు తీసుకుపోయిండు..

'ఖాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ పెడుతామని చెప్పి.. గుజరాత్కు తీసుకుపోయిండు. గుజరాత్లో రూ.20వేలకోట్లతో కోచ్ ఫ్యాక్టరీ పెట్టుకుంటున్నడు. బయ్యారం ఉక్కు కర్మాగారం పెడుతామని చెప్పి మాట ఇచ్చి పెట్టారా? ములుగులో ట్రైబల్ యూనివర్సిటీ పెడుతామని పెట్టిండా? ఆలోచన చేయాలి. కేవలం హిందూ, ముస్లింల పంచాయితీలు పెట్టిండు. మతపరమైన మంటలు పెట్టి పనికిరాని పంచాయితీలు పెట్టి, మాటలు చెప్పి ఓట్లు వేయించుకోవడం తప్ప చేసిన ఒక్క పని లేదు. సిలిండర్ ధర పెంచినోడు. ఇవాళ నేను సర్కారు దవాఖానకే పోతా.. అక్కడ ప్రసూతి అయితేనే మేనమామ కేసీఆర్ ఇచ్చే కేసీఆర్ కిట్ వస్తది అనే పరిస్థితి వచ్చింది' అన్నారు.

కేసీఆర్ను కాపాడుకుందాం..

'అంగన్వాడీకి వెళ్తే ఆరోగ్యలక్ష్మి కార్యక్రమం, పెరిగి పాఠశాలకు వెళ్తే సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం, హాస్టల్కు వెళ్తానంటే భారతదేశంలో ఎక్కడా లేనివిధంగా వెయ్యి గురుకుల పాఠశాలల్లో 6లక్షల మంది విద్యార్థులకు విద్యనందిస్తున్నాం.రాబోయే ఎన్నికల్లో ఎర్రబెల్లి దయాకర్రావుకు సిరిసిల్ల కంటే ఎక్కువ మెజారిటీ తీసుకు రావాలని సవాల్ విసురుతున్నా'నన్నారు కేటీఆర్.

దేశంలోనే అత్యుత్తమ పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు : కేటీఆర్

దేశంలోనే అత్యుత్తమ పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. తొర్రూరులో మహిళా దినోత్సవ వేడుకల్లో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా 20వేల మంది మహిళలతో నిర్వహించిన భారీ బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించారు. 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తొర్రూరులో సభ పెడుతున్నాం రావాలని ఆహ్వానించారు. వడ్డీ లేని రుణాలు రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చే రూ.750కోట్లు, అభయహస్తానికి సంబంధించిన రూ.545కోట్ల తొర్రూరు మహిళ సాక్షిగానే ఇస్తాను అని చెప్పారు.

త్రీస్టార్, ఫోర్స్టార్ పేరుతో జిల్లాలకు స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకింగ్స్, రేటింగ్స్ వచ్చాయి. పంచాయతీరాజ్ శాఖతోనే ర్యాకులు వస్తాయి. త్రీస్టార్, ఫోర్స్టార్లో ఒకటి నుంచి ఆరు ర్యాంకులకు అవార్డులు ఇస్తే.. ఇందులో నాలుగు జిల్లాలు తెలంగాణావే ఉన్నయ్. పల్లె ప్రగతి కార్యక్రమంలో రాష్ట్రంలో ఏ గ్రామానికి వెళ్లినా సీఎం కేసీఆర్ మార్గదర్శకత్వంలో పంచాయతీరాజ్ శాఖ అద్భుతమైన కార్యక్రమాలు చేపడుతున్నది. గ్రామస్థాయి వార్డు సభ్యుడు, కార్యదర్శి నుంచి రాష్ట్ర స్థాయి అధికారుల వరకు అందరూ సీఎం కేసీఆర్ ఆలోచన మేరకు పని చేస్తున్నందుకే అవార్డులు వస్తున్నయ్' అన్నారు కేటీఆర్.

శరవేగంగా 5జీ విస్తరణ

న్యూఢిల్లీ, మార్చి 8: ప్రముఖ టెలికాం సంస్థ రిలయన్స్ జియో తన 5జీ సేవల్ని శరవేగంగా విస్తరిస్తోంది. ఇప్పటికే దేశవ్యాప్తంగా పలు నగరాల్లో 5జీ సేవల్ని అందుబాటులోకి తీసుకొచ్చిన జియో.. తాజాగా హోలీ పర్వదినాన్ని పురస్కరించుకొని మరో 13 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లోని 27 నగరాల్లో ఈ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ప్రకటించింది. దీంతో ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 331 నగరాలు/పట్టణాల్లో 5జీ సేవలను తీసుకొచ్చినట్లు టెలికం దిగ్గజం వెల్లడించింది. తాజాగా ఈ సేవలు అందుబాటులోకి వచ్చిన పట్టణాల జాబితా తెలంగాణలోనే అత్యధికం ఉండటం విశేషం. తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, కర్ణాటక, కేరళ, మధ్యప్రదేశ్, జమ్మూకశ్మీర్, మహారాష్ట్ర, పంజాబ్, ఉత్తర్ప్రదేశ్, ఉత్తరాఖండ్, పశ్చిమబెంగాల్లోని అదనంగా మరో 27 నగరాల్లో 5జీ సర్వీసులను అందుబాటులోకి తీసుకొచ్చినట్టు జియో తెలిపింది. కొత్తగా సేవలు ప్రారంభించిన ఆయా నగరాలు/పట్టణా జాబితాలో ఏపీలో తాడిపత్రి, తెలంగాణలోని జగిత్యాల, కోదాడ, కొత్తగూడెం, నిర్మల్, సంగారెడ్డి, సిద్దిపేట, తాండూరు, జహీరాబాద్ ఉన్నాయి. అలాగే, భాటపర (ఛత్తీస్గఢ్), అనంత్నాగ్ (జమ్మూకశ్మీర్), కర్ణాటకలోని భద్రావతి, దొడ్డబళ్లాపూర్, చింతామణి, రామనగర; కేరళలోని చంగరస్సీ, కొడుంగల్లూర్, మువతుపుళ ఉండగా.. కకాట్పి మూర్వారా (మధ్యప్రదేశ్), సతారా (మహారాష్ట్ర), పఠాన్కోట్ (పంజాబ్), కోవిల్పట్టి, పొల్లాచి (తమిళనాడు; రాంపూర్ (ఉత్తర్ప్రదేశ్); కాశీపూర్, రామ్నగర్ (ఉత్తరాఖండ్), బంకురా (పశ్చిమబెంగాల్) ఉన్నాయి. ఆయా నగరాల పరిధిలోని వినియోగదారులు జియో వెల్కమ్ ఆఫర్ను వినియోగించుకోవచ్చని తెలిపింది. ఎలాంటి అదనపు ఛార్జీలు లేకుండానే 1జీబీపీఎస్ కంటే ఎక్కువ వేగంతో అపరిమిత డేటాను వాడుకోవచ్చని పేర్కొంది. 2023 నాటికల్లా దేశవ్యాప్తంగా జియో 5జీ సర్వీసుల్ని అందుబాటులోకి తీసుకురానున్నట్టు రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ గతంలో ప్రకటించిన విషయం తెలిసిందే. జియో ట్రూ 5జీ టెక్నాలజీ ప్రయోజనాలను ప్రతి వినియోగదారుడికీ అందించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. 2023 డిసెంబర్ నాటికి ఈ సేవలు ప్రతి పట్టణం/నగరంలో అందుబాటులోకి తీసుకురానున్నట్టు పేర్కొన్నారు. జియో అధికారిక వెబ్సైట్లో పేర్కొన్న వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్లోని విశాఖపట్నం, అనకాపల్లి, మచిలీపట్నం, అనంతపురం, భీమవరం, చీరాల చిత్తూరు, ఏలూరు, గుంతకల్, గుంటూరు, హిందూపూర్, కడప, కాకినాడ, కర్నూలు, మదనపల్లి, నంద్యాల్, నరసరావుపేట, నెల్లూరు, ఒంగోలు, ప్రొద్దుటూరు, రాజమహేంద్రవరం, శ్రీకాకుళం, తెనాలి, తిరుమల, తిరుపతి, విజయవాడ, విజయనగరంలలో జియో 5జీ సర్వీసులు ఉన్నాయి. తాజాగా తాడిపత్రిలో సర్వీసులు మొదలైనట్టు ఆ సంస్థ ఈరోజు ప్రకటించింది. ఇకపోతే తెలంగాణ విషయానికి వస్తే ఇప్పటివరకు హైదరాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, ఖమ్మం, మహబూబ్నగర్, మంచిర్యాల, నల్గొండ, నిజామాబాద్, రామగుండం, వరంగల్ నగరాల్లో మాత్రమే అందుబాటులో ఉండగా.. తాజాగా హోలీ సందర్భంగా రాష్ట్రంలో మరో 8నగరాలకు (జగిత్యాల, కోదాడ, కొత్తగూడెం, నిర్మల్, సంగారెడ్డి, సిద్దిపేట, తాండూరు, జహీరాబాద్) ఈ సేవల్ని విస్తరించడం విశేషం.

మహిళలకు కేసీఆర్ గొప్ప కానుక ఆరోగ్య మహిళా పథకం

(మొదటిపేజీ తరువాయి)

మగ డాక్టర్లకు సమస్యలు చెప్పుకోలేక హాస్పిటల్ కు వెళ్ళడమే మానేశారన్నారు. ఇలాంటి వారికోసమే ఆరోగ్య మహిళ పథకమని, ఇందులో మహిళలు సాధారణంగా ఎదుర్కొనే ఎనిమిది రకాల వైద్య సేవలు అందుతాయని తెలిపారు. ఇకపై మహిళ వైద్యులతో, మహిళ సిబ్బందితో 'ఆరోగ్య మహిళ' పేరుతో బుధవారం నుండి వంద ఆస్పత్రుల్లో ప్రారంభిస్తున్నామని తెలిపార. ఆసుపత్రుల సంఖ్యను దశలవారీగా పెంచుతామని, ప్రతి మంగళవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు వంద ఆస్పత్రుల్లో మహిళల కోసం ప్రత్యేక పరీక్షలు చేసి మందులు, వైద్యం ఉచితంగా అందిస్తామన్నారు . సర్జరీలు, ఇతర అడ్వాన్సుడు వైద్య పరీక్షల కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రత్యేక సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు హరీష్రావు తెలిపారు. తల్లి బాగుంటేనే కుటుంబం బాగుంటుందన్న ఆశయంతో ఈ పథకం ప్రారంభిస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో ఆరోగ్య మహిళ ఆస్పత్రుల సంఖ్య పెంచుతామన్నారు. మహిళలంతా తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరూ వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఓ సర్వే ప్రకారం 40-50 శాతం మంది మహిళలు వివిధ రకాల ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారన్నారు. వ్యాధి తొలిదశలోనే గుర్తించి చికిత్స తీసుకోవాలన్నారు. శ్రీరామనవమి తర్వాత మహిళల కోసం న్యూట్రిషన్ కిట్ పథకం ప్రారంభిస్తున్నామని, ఇప్పటికే కేసీఆర్ కిట్ ప్రసవించిన మహిళకు ఇస్తున్నామన్నారు. పోషకాహారంతో కూడిన న్యూట్రిషన్ కిట్ గర్భిణులకు ఇవ్వబోతున్నామన్నారు . మహిళలు అడగకపోయినా అనేక పథకాలు కేసీఆర్ ప్రవేశపెడుతున్నారని, మహిళల కోసం తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం జిల్లా ప్రధాన ఆస్పత్రిలో 3.14 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఆరోగ్య మహిళ ప్రాంగణం, పిసిఒడి, ఫ్యామిలీ ప్లానింగ్ ఇన్ ఫెర్టిలిటీ వార్డ్, 80 లక్షలతో డయాగ్నస్టిక్ రేడియాలజీ, మాతా శిశు సంరక్షణ కేంద్రం మూడో అంతస్తులో 6.25 లక్షలతో ఏర్పాటుచేసిన అదనపు పడకలు, 23.75 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేసిన క్రిటికల్ కేర్ ఆసుపత్రి భవనాలను మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్ శ్వేతా మహంతి, నగర మేయర్ సునీల్ రావు, శాసనసభ్యులు రసమయి బాలకిషన్,సుంకే రవిశంకర్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండా శ్రీనివాస్, రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ రవీందర్ సింగ్, జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్, పోలీస్ కమిషనర్ సుబ్బరాయుడు అదరపు గరిమగర్వాల్ జిబి శ్యాం ప్రసాద్ లాల్, జడ్పీ సీఈవో ప్రియాంక, అసిస్టెంట్ కలెక్టర్ లెనిన్ వాత్సల్ టోప్పో, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవీని మధు చైర్మన్, డిప్యూటీ మేయర్ చల్లా స్వరూప రాణి హరిశంకర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జువెరియా, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సుబ్బండెంట్ రత్నమాల కమిషనర్ సేవా ఇస్లావత్, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అధికారులపై మేయర్ ఆగ్రహం

(మొదటిపేజీ తరువాయి)

జీహెచ్ఎంసీ కమిషనర్ లోకేశ్ కుమార్ మాట్లాడుతూ.. ఆర్డీవో ప్రొసీడింగ్స్ లేకుండా మంజూరైన 21వేల బర్త్, డెత్ సర్టిఫికెట్లు గుర్తించామన్నారు. రద్దు చేసిన జనన, మరణ ధ్రువీకరణ సర్టిఫికెట్ల దరఖాస్తు దారులందరికీ నోటీసులు ఇస్తామన్నారు.''వీరందరికీ త్వరలోనే మొబైల్ ద్వారా సమాచారం అందిస్తాం. వారు తమ దరఖాస్తులను మళ్లీ అప్లోడ్ చేయాల్సి ఉంటుంది. మొత్తం 15 మీసేవా కేంద్రాల్లో ఈవిధమైన సర్టిఫికెట్లు అప్లోడ్ అయినట్టు గుర్తించాం. ఈ వ్యవహారంపై మీసేవా విభాగంతో పాటు పోలీసు శాఖకు ఫిర్యాదు చేస్తాం. జనన, మరణ ధ్రువీకరణపత్రాల జారీ విభాగంలో 12 మంది ఆపరేట్ల నియామకం రోస్టర్ విధానంలో జరగలేదు. సీఎంహెచ్వో, స్టాటస్టికల్ అధికారులకు ఇంటర్వ్యూ చేసే అధికారం లేదు. దానిపై విచారణ చేస్తాం. 2021 జులై నుంచి ఆన్లైన్ విధానం ప్రారంభించిన తర్వాత 4.30లక్షలకు పైగా జనన, మరణ ధ్రువపత్రాలు మంజూరు చేశాం'' అని కమిషనర్ వివరించారు.

దర్యాప్తుకు పూర్తిగా సహకరిస్తా

(మొదటిపేజీ తరువాయి)

అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీకేడ్స్ ఏర్పాటు చేశారు పోలీసులు.కాగా.. బెదిరింపు వ్యూహాలు మమ్మల్ని అడ్డుకోలేవని, దర్యాప్తు సంస్థలకు పూర్తిగా సహకరిస్తానని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు చాలా కాలంగా పెండింగ్లో ఉందని రాజకీయ భాగస్వామ్యంలో మహిళలకు సముచిత భాగస్వామ్యాన్ని కల్పించేందుకు దానిని పార్లమెంటులో ప్రవేశపెట్టాలన్నది మా ఏకైక డిమాండ్ అన్నారు. బీజేపీ ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించాలని డిమాండ్ చేస్తూ మార్చి 10వ తేదీన జంతర్ మంతర్ వద్ద ఒకరోజు శాంతియుత నిరాహారదీక్ష కోసం దేశవ్యాప్తంగా ఉన్న ప్రతిపక్ష పార్టీలు, మహిళా సంఘాలతో పాటు భారత్ జాగృతి కలిసి వస్తుందన్నారు.ఈ సంఘటనల నేపథ్యంలో.. మార్చి 9న న్యూఢిల్లీలో హాజరు కావాలని ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ నాకు సమన్లు పంపిందని తెలిపారు. చట్టాన్ని గౌరవించే పౌరురాలిగా, నేను దర్యాప్తు సంస్థలకు పూర్తిగా సహకరిస్తానని, అయితే, ధర్నా, ముందస్తు అపాయింట్మెంట్ల కారణంగా. నేను దానికి హాజరయ్యే తేదీపై న్యాయపరమైన అభిప్రాయాలను కోరతా అన్నారు. మా అధినేత సీఎం కేసీఆర్ పోరాటానికి, గొంతుకు వ్యతిరేకంగా, మొత్తం బిఆర్ఎస్ పార్టీపై ఈ బెదిరింపు వ్యూహాలు మమ్మల్ని అడ్డుకోలేవని కేంద్రంలోని అధికార పార్టీ తెలుసుకోవాలని నేను కోరుకుంటున్నానని అన్నారు. అణచివేత ప్రజాస్వతిరేక పాలన ముందు తెలంగాణ ఎన్నడూ తలవంచబోదని ఢిల్లీలోని అధికార వ్యాపారులకు కూడా గుర్తు చేస్తానని తెలిపారు. ప్రజల హక్కుల కోసం నిర్భయంగా, ఉధృతంగా పోరాడుతామన్నారు కవిత. ఢిల్లీకి వెళ్లిన కవిత.. ఎమ్మెల్సీ కవిత బుధవారం నాడు ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. ఇప్పటికే షెడ్యూల్ కార్యక్రమాలు చాలా ఉన్నందున.. ఆమె గురువారం ఈడీ విచారణకు హాజరవుతారా? లేదా? అనే

మహిళల అభ్యున్నతి కోసం కృషి చేద్దాం

- ప్రపంచ దేశాలకు ఆదర్శంగా మన సంస్కృతి సాంప్రదాయాలు
- సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య
- సత్తుపల్లిలో ఎమ్మెల్యే సండ్ర ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం
- అన్ని రంగాలలో సేవలందించిన మహిళలకు ఘనసన్మానం

సత్తుపల్లి టౌన్, మార్చి 8 (మనం న్యూస్): మన సంస్కృతీ సాంప్రదాయాలు ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచాయని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆధ్వర్యంలో స్థానిక లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వయం సహాయక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పలు రకాల స్టాళ్లను పరిశీలించారు. చిరు ధాన్యాలతో సత్తుపల్లి మునిసిపాలిటీ కి రూ.100కోట్లతో అభివృద్ధి అనే అంశంతో రూపోదించిన చిత్రం ప్రత్యేక ఆకర్షణగా నిలవగా, మహిళల సాధికారత కొరకు ఎన్ని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి మహిళలు పూలాభిషేకం చేసి ధన్యవాదాలు చేసారు. అనంతరం జరిగిన సభలో అంతర్జాతీయ మహిళ దినోత్సవం ఎలా వచ్చింది, అందుకు న్యూయార్క్ నగరంలో చేపట్టిన ఉద్యమం, మహిళల హక్కుల కోసం పోరాడిన తీరును వివరించారు.సభ అనంతరం సత్తుపల్లి పట్టణ, మండల పరిధిలోని ప్రభుత్వ శాఖలలో విశేష సేవలందిస్తున్న మహిళలతో మునిసిపల్ కమీషనర్, కౌన్సిలర్లు, మండల ఎంపీపీ, సర్పంచులు, ఎంపీటీసీలను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు.- స్త్రీ నిధి సంఘంలో రుణం పొంది ప్రమాదవశాత్తు మృతిచెందిన వల్లెపు స్వాతి కి రూ.2లక్షలు, షేక్ హుస్సేన్ బీ కి రూ.60వేలు విలువైన చెక్కులను బాధిత కుటుంబాలకు అందజేశారు. స్వయం సహాయక సంఘాలకు మంజూరైన వడ్డీలేని రుణాల రూ.4.67కోట్ల విలువైన చెక్కులను అందించారు.

పాఠశాల స్థలంలో ఆలయ నిర్మాణానికి యత్నం

- స్థలాన్ని సందర్శించిన ఎంఈవో

కారేపల్లి రూరల్, మార్చి 8 (మనం న్యూస్) : మూసివేసిన పాఠశాల స్థలంలొ ఆలయ నిర్మాణం చేపడుతుండటంతొ సమాచారం అందుకున్న ఎంఈవో బుధ వారం స్థలాన్ని సందర్శించారు. మండల పరిధిలోని గాదెపాడు గ్రామ పంచాయతీలొని చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ఆవరణలొ గ్రామస్థులు ఆలయాన్ని నిర్మాణంచపట్టేందుకు యత్నంచగా మండల విద్యాశాఖాధికారి జయరాజు సందర్శించి గ్రామస్థులతొ మా ట్లాడారు. పాఠ శాల అవరణలొ ఆలయ నిర్మాణం చేపట్టడం తగదని, జిల్లా కలెక్టరు అను మతి తీసుకున్న తరువాతనే పనులు చేపట్టాలని గ్రామ స్థులకు, స్థానిక సర్పంచ కేళోత్ స్వప్నసూర్యకుమార్‌లకు తెలిపారు. అనుమ త వచ్చే వరకు ఎటువంటి నిర్మాణాలు చేపట్టవద్దని సూచించారు. కాంప్లెక్స్‌హెచ్ఎం, ప్రేమ్‌సాగర్, సిఆర్‌పి పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

వివక్షత లేని సమాజాన్ని నిర్మించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉంది

- జిల్లా కలెక్టర్ అనుదీప్
- మహిళా దినోత్సవం సందర్భంగా పలువురికి సన్మానం

భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 8 (మనం ప్రతినిధి) : వివక్షత లేని సమాజాన్ని నిర్మించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు . అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరిం చుకుని కొత్తగూడెం క్లబ్బులో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్ర మాన్ని ప్రారంభించారు . ఈ సందర్భంగా మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో రాణిస్తున్నారని చెప్పారు . సమాజంలో మహిళలపై జరిగే అఘాయిత్యాలను పోరులుగా ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని చెప్పారు . వ్యతిరేకించకపోతే నేరమవుతుందని చెప్పారు . సమాజంలో ఎంతో పురోగతి సాధించామని , అతివలు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారని ఇది చాలా సుభపరిణామమని చెప్పారు . మన జిల్లాకు చెందిన త్రిష అండర్ 19 క్రికెట్ పోటీల్లో పాల్గొని మన దేశానికి కప్ తీసుకురావడంతో ప్రధాన భూమిక పోషించారని ఆయన గుర్తు చేశారు . వంట గదికే పరిమితమైన మహిళలు నేడు ఆ స్థాయిని దాటి అన్ని రంగాలలో విశేషంగా రాణిస్తున్నారని చెప్పారు . ఏ కార్యక్రమం విజయవంతం కావాలన్న మహిళలు నేడు ముందుండి నడిపిస్తున్నారని వారి సేవలను కొనియాడారు . ప్రభుత్వ , ప్రైవేటు , రాజకీయ రంగాలలో నేడు మహిళలు బాధ్యతాయుతమైన విధులు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని చెప్పారు . చిన్నా , పెద్దా అనే తేడా లేకుండా ఎక్కడా వివక్షతను ప్రోత్సహించకుండా సమన్వయం సాధించాలని ఆయన పేర్కొన్నారు . చదువులో కూడా ఎంతో ముందంజలో ఉంటున్నారని చెప్పారు . గతంలో ఆడపిల్ల పుడితే బాద పడేవారని నేడు ఆ స్థాయి నుండి ఇంటికి మహాలక్ష్మి ఆడపిల్ల కావాలని కోరుకుంటున్నారని తెలిపారు .

మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

– ఎంఎల్‌సి వనమా వెంకటేశ్వరరావు

కొత్తగూడెం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరావు మాట్లాడుతూ, మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్లు చెప్పారు . అభివృద్ధి విషయంలో మహిళల తోడ్పాటు ఎంతో ఉందని చెప్పారు . ఉద్యోగ పరంగా , రాజకీయంగా , ఆర్థికంగా మహిళలు ఎంతో పురోభివృద్ధిని సాధిస్తున్నారని చెప్పారు . మహిళ లేకపోతే సమాజమే లేదని ఆయన స్పష్టం చేశారు . ఆడపిల్లలు వద్దనే స్థాయి నుండి ఆడపిల్లలే కావాలనే స్థాయికి సమాజం వచ్చిందని చెప్పారు . నేడు మహిళలు రాజకీయాల్లో సైతం ప్రదాన పాత్రను పోషిస్తున్నారని అభినందిస్తూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు . అనంతరం వివిధ రంగాలలో విశేష ప్రతిభ కనబరిచిన మహిళలను శాలువా , మెమెంటోలతో ఘనంగా సత్కరించారు . అంతకు ముందు మహిళా శిశు సంక్షేమ అధికారి శ్రీమతి లెనినా మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా అందిస్తున్న సేవలను వివరించారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కాపు సీతాలక్ష్మి , మహిళా శిశు సంక్షేమ అధికారిజడ్పీ సిఈఓ విద్యాలత , డిఆర్డిఓ మధుసూదన్ రాజు , జిల్లా వైద్యాధికారి డాక్టర్ శిరీష,ఇంటర్మీడియట్ అధికారి సులోచనారాణి , ఉపాధి కల్పన అధికారి విజేత , ఆర్డీఓ స్వర్ణలత , కౌన్సిలర్లు , ధర్మరాజు , సత్యభామ సుజాతనగర్ జడ్పిటిసి బిందు చౌహాన్ , లక్ష్మీదేవిపల్లి యంపిటిసి కొల్లు పద్మ తదితరులు పాల్గొన్నారు .

చిట్ట చివరి ఆయకట్టుకు సాగు నీరు అందేలా పటిష్ట చర్యలు చేపట్టాలి

- రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం, మార్చి 8 (మనం బ్యూరో) : నీటిపారుదల శాఖ అధికారులు చిట్ట చివరి ఆయకట్టుకు సాగు నీరు అందేలా పటిష్ట చర్యలు చేపట్టాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. బుధవారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో నీటిపారుదల, వ్యవసాయ, విద్యుత్ శాఖల అధికారులతో యాసంగి (రబీ) సీజన్ లో సాగునీటి సరఫరాపై జిల్లా నీటిపారుదల సలహా మండలి సమావేశాన్ని మంత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నుండి పాలేరు రిజర్వాయర్ లోకి ఇప్పటికి 19 టీఎంసీ ల నీరు వచ్చినట్లు తెలిపారు. గత యాసంగిలో 1.72 లక్షల ఎకరాల ఆయకట్టు ఉండగా, అది ప్రస్తుతం 2.25 లక్షల పైచిలుకుకు పెరిగింది. ప్రస్తుత యాసంగికి సాగునీటి సరఫరాకి ప్రణాళికాబద్ధంగా కార్యాచరణ చేయాలన్నారు. నాగార్జున సాగర్ లో తగినంత నీరు ఉందని, అవసరం మేరకు నీటి సరఫరా ఉంటుందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. హెడ్ ఎండ్ లో ఉన్న రైతులు, చివరి ఆయకట్టు రైతుకు నీరు చేరేలా సహకారం అందించాలన్నారు. నీటిపారుదల అధికారులకు ఈ విషయమై సహకరించాలని, ఈ దిశగా రైతులకు పూర్తి అవగాహన కల్పించాల న్నారు. నీటిపారుదల, వ్యవసాయ, విద్యుత్ శాఖల మధ్య సమన్వయం ఉండాలన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ, వారి వారి పరిధిలో క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంటూ, చురుకుగా ఉండాలని, ఏ సమస్య ఎదురైనా పరిష్కరించే విధంగా సిద్ధంగా ఉండాలన్నారు. ప్రస్తుత యాసంగికి అవసరమైన తడి సరిగ్గా జరగట్లేదని, రైతుల నుండి ఆందోళనలు వస్తున్నట్లు తెలిపారు. సిఇ క్షేత్ర పరిధిలో చివరి ఆయకట్టు వరకు పర్యటించి, సమస్యలు అవగతం చేసుకుంటూ ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆయన అన్నారు. పాలేరుకు వచ్చిన నీరు దామాషా ప్రకారం సత్తుపల్లి చివరి ఆయకట్టుకు అందేలా చూడాలన్నారు. చివరి ఆయకట్టుకు నీరందించే బాధ్యతను ఇఇ వెంకటేశ్వర రావు (9705877963) కి అప్పగించి నట్లు మంత్రి తెలిపారు. సమావేశంలో జెడ్పి చైర్మన్ లింగాల కమల్ రాజ్ మాట్లాడుతూ, అధికారుల మధ్య సమన్వయ లోపం వల్ల నీరు సమృద్ధిగా ఉన్న రైతులు ఇబ్బందులు పడుతున్నా రన్నారు. మొత్తం ఆయకట్టును కాపాడాలన్నారు. రైతులు ప్రభుత్వం మీద నమ్మకంతో పంటలు వేశారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాలన్నారు. పంపిణీ లోపాన్ని సరిదిద్దే చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, యూనిట్ అధికారిగా సిఇ కి బాధ్యత ఉందన్నారు. సిఇ జిల్లాను సమన్వయం చేయాలన్నారు. ఇంజనీర్లు కాల్వల వెంబడి పర్యటించి, తనిఖీలు చేస్తూ, రైతులు ఆందోళన చేస్తే, విషయాన్ని అవగాహన చేయాలని, నీరు ఎప్పుడు వస్తుంది, ఏ ఏ జాగ్రత్తలు తీసుకో వాలో తెలియజేయాలని, ఎఇ, డిఇ స్థాయినుండే బాధ్యతగా ఉండాలని ఆయన తెలిపారు. ఎక్కువ రోజులు ఆయకట్టును తడిపితే అయ్యే నష్టం గురించి వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ రెండు నెలలు అప్రమత్తంగా ఉండాలని, రైతులను సంప్రదించి, ఎక్కడ సమస్య ఉంటే అక్కడే పరిష్కరించాలని అన్నారు. లష్కర్ల కొరత ఉన్నందున, విఆర్‌ఏ లను విధులందు ఏర్పాటుచేస్తామని ఆయన తెలిపారు. చివరి ఆయకట్టు రైతులకు నష్టం కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ, నీటిపారుదల శాఖలో పెద్ద సంఖ్యలో సిబ్బంది ఉన్నట్లు, శాఖలో సమన్వయ లోపం తలెత్తకుండా చూడాలన్నారు. పాలేరు రిజర్వాయర్ నుండి చివరి ఆయకట్టుకు నీరు అందే క్రమంలో తరుగును ముందే తీసి, మిగతా నీటిని పంపిణీ చేయాలన్నారు. రైతులు ఎంతో వ్యయ ప్రయాసాలకోర్చి సాగు చేస్తారని, పంటకు నీరు రాకపోతే నష్టపోతారని, సైన్టిఫిక్ గా నీటిని కేటాయించాలని ఆయన తెలిపారు. సమా వేశంలో సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ, నీటి కేటాయింపుల్లో నాగార్జున సాగర్ ఒప్పంద రైతులకు అన్యాయం జరుగుతు ందన్నారు. నాగార్జున సాగర్ నుండి వచ్చిన నీటిలో పై ప్రాంతాలకు ఎన్ని టీఎంసీ లు, చివరి ఆయకట్టు ప్రాంతాలకు ఎన్ని టీఎంసీలు వాడారో తెలుపాలన్నారు. రెండవ పంట కొరకు కేవలం 8 టీఎంసీల నీరు మాత్రమే చివరి ఆయకట్టుకు ఇచ్చినట్లు తెలిపారు. వారాబంది దామాషా ప్రకారం చేపట్టడం లేదని ఆయన అన్నారు. నాగార్జున సాగర్ లో 519 అడుగుల నీరు ఉన్నప్పుడే నీటికి ఇబ్బందులు రాలేదని, ఇప్పుడు 557 అడుగులు ఉండగా సాగునీటికి ఇబ్బందులు ఎందుకని అన్నారు. సాగునీటి అధికారుల వైఫల్యంతో రైతులు ఇబ్బందులు పడుతున్నట్లు ఆయన తెలిపారు. వారాబంది అన్ని ప్రాంతాలకు దామాషా ప్రకారం పంచాలన్నారు.ఈ సమావేశంలో డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు ఎన్. వెంకటేశ్వర రావు, అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ శంకర్ నాయక్, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, ట్రాన్స్కో ఎస్ఇ సురేందర్, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, నీటిపారుదల, విద్యుత్ శాఖల ఇంజనీర్లు, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

- చదువు ద్వారానే ఏదైనా సాధ్యం...
- మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి
- ఉన్నత చదువులతో మహిళల ఆర్థిక ఎదుగుదల...
- రామగుండం సీపీ ఆర్.రాజేశ్వరీ...
- ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

పెద్దపల్లి,మార్చి08(మనంప్రతినిధి)రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ పెద్దపల్లి పోలీస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి ప్రభుత్వ జూని యర్ కళాశాల మైదానంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్ర మానికి ముఖ్య అతిథిలుగా ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీ, పెద్దపల్లి డీసీపీ వైభవ్ గైక్వాడ్, మంచిర్యాల డీసీపీ సుధీర్ రాంనాథ్ కేకన్, పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ మమతారెడ్డిలు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభి ంచారు. అనంతరం పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ మహిళ సాధికారతకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని పెద్దపల్లి దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలోని గ్రామీణ, పట్టణ మహిళల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ మహిళా గ్రూపులకు వడ్డీలేని రుణాలను మంజూరు చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెద్దపల్లి జిల్లాకు రూ.16కోట్ల నిధుల కేటాయింపు చేశార న్నారు. మహిళలను ఉన్నత చదువులతో ఆర్థిక ఎదుగుదల జరుగుతుందన్నారు. మహిళలు వ్యాపార వాణిజ్య రాజకీయ రంగాలలో పాటు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే చదువులో ముందుండాలని సూచించారు. మహిళలకు చదువు శిరోభూషణంగా 100ఆభరణాలతో ఆలంకరించిన సౌభాగ్యవతిగా నిలుపుతుందన్నారు. ఇంటి బాధ్యతలన్నీ చేపట్టి విద్యావంతులను చేసి కుటుంబాన్ని పోషించే మహిళగా ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. సృష్టికి మూలమైన అమ్మను అమ్మగా పూజించడం గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేశారు. రామగుండం కమీషనర్ రెమా రాజేశ్వరీ మాట్లాడుతూ మహిళా ఆత్మస్థైర్యంతో జీవితంలో ముందుకు సాగిపోవాలని అన్నారు.మహిళా దినోత్సవం రోజున తల్లితం డ్రులను, చదువునేర్పిన గురువులను, ప్రతి ఒక్క రిని గుర్తుచేసుకోవాలని, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఇంత మంది మహిళలు ఈకార్యక్రమానికి హాజరు కావడం చూస్తే ఆప్రాంత మహిళల్లో ఎంత చైతన్యం ఉందో అర్థమ వుతు ందన్నారు. ఇబ్బందులెదురైతే ధూర్యంగా వాటిని అధిగమించాలని, మనకు ఆత్మవిశ్వాసం ఉండాల న్నారు. దేనైనా ఎదుర్కొనే ధైర్యంతోనే ఎంతటి ఇబ్బందులెదురైనా అధిగమించొచ్చని గుర్తు చేశారు. అమ్మాయిలు ప్రలోభాలకు ఆకర్షణకు గురై భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని, చదువులతోనే భవిష్యత్తు బాగుంటుందన్నారు. నేను ఇంత గర్వంగా మీముందు మాట్లాడగలుగుతున్నాను అంటే దానికి ప్రధాన కారణం చదువేనని, ఆచదువే లేకపోతే జీవితంలో చైతన్యం లేదన్నారు. మన జీవితం మొత్తం దిగిపోతుంది మనకున్న ఆవకాశం ఎంత చిన్నదైనా కూడా దాన్ని గట్టిగా పట్టుకొని ముందుకు ఎదిగాల్సి బాధ్యత మనకుందని అన్నారు. మహిళలు అవకాశాన్ని బట్టి మహిళలు సైతం అబలకాదు ఆదిపరాశక్తి అని నిరూపించుకోనే సత్తా నేటి మహిళల్లో ఉందని, ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో మహిళలు కలెక్టర్లుగా ను, పోలీస్ కమీషనర్‌లుగా, జిల్లా ఎస్పీలతో పాటు ఎన్నో ఉన్నత పదువుల్లో ఉన్నారు అని గుర్తు చేశారు. బుధవారం పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఈకార్యక్రమం నిర్వహించడం జరిగిందని దీనికి ఇంత పెద్ద ఎత్తున సహకరించి ముందుకు వచ్చినందుకు అందరికి ధన్యవాదాలు తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి డీసీపీ వైభవ్ గైక్వాడ్, పెద్దపల్లి ఏసీపీ ఎడ్ల మహేష్, సబ్ డివిజన్ పోలీస్ అధికారులందరిని సీపీ అభినందించారు. అంతకుముందు విద్యార్థులు మరియు మహిళలు జీవితంలో వ్యవహరించాల్సిన తీరు మరియు విద్యార్థినీలు చదువుల్లో రాణింపు, బాల్య వివాహాలు, హెల్మెట్ ఉపయోగం, సైబర్ నేరాలు మొదలైన అంశాలపై మంచి సందేశంతో కూడి ప్రదర్శనలు ఎంతోగానో ఆకట్టుకున్నారు.

రాకుంటే మీకే.... వస్తే మాకే.....?

- డబుల్ బెడ్ రూమ్ పంపిణి విషయంలో బీఆర్ఎస్ శ్రేణుల మాయజాలం
- పేద ఆశావహుల నుండి లక్షలలో వసూల్
- జిల్లా అంతటా దళారుల ప్రమేయం
- చోధ్యం చూస్తున్న అధికారులు ప్రజా ప్రతినిధులు
- అవగాహనలేక బడుగువర్గాల అవస్థలు
- మంత్రివర్య దృష్టి సారించడం అవశ్యం

సూర్యాపేట మార్చి 08 మనం ప్రతినిధిః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటై ముఖ్య మంత్రిగా ఉద్యమ నేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు రెండు పర్యా యాలు గెలిచి పదవి బాధ్యతలను స్వీకరించారు.....

ఆ సందర్భంలోనే రాష్ట్రంలో పేద వర్గాలకు.... రెండు పడకల ఇండ్లను నిర్మించి ఇస్తామని మొదటి సారి ప్రమాణ స్వీకారం చేస్తు..... మళ్లీ తిరిగి రెండోవసారి ముఖ్యమంత్రి కావడం జరిగింది. ఈ సందర్భంలోనే అనేక సార్లు డబుల్ బెడ్ రూమ్ మంజురు విషయంలో త్వరితగతిన పూర్తి చేయాలని సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా డబుల్ బెడ్ రూమ్ నిర్మాణాలు పూర్తి అయిన ఇండ్లను పంపిణి చేయాలనే అధికారులకు సంకేతాలు ఇవ్వడం జరిగింది..... ఇందులో భాగంగా సూర్యాపేట జిల్లాలోని హుజుర్‌నగర్ 150, కోదాడ 894, సూర్యాపేట 726, తుంగతుర్తి 230 నియోజకవర్గాలలో నిర్మాణాలు పూర్తి అయి పంపిణికి సిద్ధంగా ఉన్నాయి.... ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా సూమారు 20వేల మంది నిరుపేదలు ధరఖాస్తు చేసి అర్హులుగా గుర్తించారు..... ఇక్కడ వరకు భాగానే ఉన్న..... జిల్లాలో కొందరు నాయకులు, ప్రజా ప్రతినిధులు ఇదే అధునుగా భావించి.... పేద అమాయక ప్రజల నుండి వసూళ్లకు పాల్పడుతున్నట్లు సమాచారం.... జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలో పంపిణికి సిద్ధంగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ కేటాయింపు, అర్హుల ఎంపిక డ్రా పద్ధతిలో చేస్తామని, ఒక పక్క అధికారులు చెబుతుంటే... మరో పక్క ధరఖాస్తు చేసుకున్న పేద బలహీన వర్గాల కుటుంబాల నుండి స్థానిక ప్రజా ప్రతినిధులు తమకే బెడ్ రూమ్ ఇండ్లను వచ్చే విధంగా తాము చూస్తామని చెప్పి నమ్మబలుకుతూ వారి..... అవసరాలను ఆసరగా చేసుకుని లక్ష నుండి రెండు లక్షల వరకు సొమ్మును వసూళ్లకు పాల్పడుతున్నట్లు తరోపణలు వినిపిస్తున్నాయి..... మరికొందరు నాయకులు, ప్రజా ప్రతినిధులు దళారుల అవతారం ఎత్తి డబుల్ బెడ్ రూమ్ రాకపోతే... మీ పైసలు మీకే ఇస్తామని.... వస్తే మాసే అంటు లిఖిత పూర్వకంగా హమీ పత్రాలను ఇస్తు నిరుపేద ధరఖాస్తు దారులనుండి అడ్వాన్స్‌గా వసుళ్లకు పాల్పడుతున్నట్లు జిల్లా వ్యాప్తంగా ఆరోపణలు గుప్పుమంటున్నాయి. చేసేది ఏమి లేక అమయాక ప్రజలు అడిగినంత సొమ్మును అప్పు చేసి మరి దళారి అవతారమెత్తిన ప్రజా ప్రతినిధులకు ముట్ట చెబుతున్నట్లు తెలుస్తుంది..... ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడటంలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇండ్ల కేటాయింపు విషయంలో మధ్యవర్తుల మాటలు నమ్మకూడదని పట్టణ, గ్రామ, మండలాలో ప్రజలకు అధికారులు, ఇటు ప్రజా ప్రతినిధులు... అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైన ఉంది. లేకుంటే దళారుల మాయ మాటలతో నిజమైన అర్హులు నష్టపోయే అవకాశం లేకపోలేదు..... అదేవిధంగా మరింత అప్పుల పాలై కుటుంబాలతో బజారునపడే పరిస్థితి లేకపోలేదు..... ఇదిలా ఉంటే గతంలో పంపిణి చేసిన ఇండ్లలో అత్యధిక శాతం సొంత నివాసాలు ఉన్నవారికే రెండు పడకల గదుల కేటాయింపు జరిగిందనే ఆరోపణలు ప్రజ ల నుండే వినిపించిన విషయం తెలిసిందే....కానీ దీనిపై అప్పటి ఉన్నత అధికారి ప్రత్యేక విచారణ కొరకు జిల్లా స్థాయి అధికారులను నియమించి అట్టి ఆరోపణలపై విచారణ చేయించిన విషయం తెలిసిందే.....అయితే అన్ని మౌళిక వసతులతో పూర్తిస్థాయిలో నిర్మాణమైన ఇండ్లు... జిల్లాలోని దొండపాడు, కుతుబ్షాపురం, బురుగు గడ్డ, యాటవాకిల్ల, వేముల తండా, కందిబండ, బేతవోలు, ఏపూర్, మోదీన్‌పూరం, కేసారం, చీదేళ్ల, మద్దిరాల, జి కొత్తపెల్లి, వర్ధమానుకోట, చిల్పకుంట్ల, కల కోవ, ఆకుపాముల, ఎర్రరాం, మోతె, విజ్ఞపురం, జమునానగర్, కృష్ణ సముద్రం, రాయపాడు గ్రామాలలో 20వేల ఇండ్లను ప్రభుత్వం పంపిణి చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తుంది.... ఏది ఏమైన డబుల్ బెడ్‌రూమ్‌ల పంపిణి విషయంలో జిల్లా మంత్రి ప్రత్యేక దృష్టిని కేంద్రికరించి ఎక్కడ అవినీతి అక్రమాలకు చోటు లేకుండా కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవం అవశ్యం...

ప్రభుత్వ హాస్పిటల్లో ఉద్యోగం... సేవలేమో ప్రైవేట్ హాస్పిటల్‌లో...

- పోస్టింగ్ ములుగులో.. ఉద్యోగం చేసేది హుజరాబాద్ లో...
- మద్యం మత్తులో వైద్యం చేసిన ఘనుడు.. వ్యక్తి మృతి

జమ్మికుంట, మార్చి 8 (మనం న్యూస్: సారు చేసే ఉద్యోగం సర్కారు దవాఖానాలో.. సేవలు చేసేది మాత్రం తమ సొంత దవాఖానాలో.. సర్కారు దవాఖానాకు వచ్చిన కేసులన్నింటిని తన సొంత ఆస్పత్రికి తరలించుకుంటూ కోట్లకు పడగలెత్తుతూ మద్యం మత్తులో వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ ప్రాణాలు తీస్తున్న సదరు డాక్టర్ నిర్వాకాన్ని పట్టించుకునే నాధుడే లేడు . జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మమతా హాస్పిటల్ డాక్టర్ సుధాకర్ లీలలు అన్నీ ఇన్ని కావు... సారు పోస్టింగ్ ములుగు జిల్లా కేంద్రంలో అయితే సేవలందించేది మాత్రం హుజూరాబాద్ సర్కారు దవాఖానాలొ.. మెరుగైన వైద్యం అందిస్తామని నమ్మబలుకుతూ జమ్మికుంట పట్టణంలోని తన సొంత మమతా హాస్పిటల్ లోకి రోగులను పంపిస్తున్నాడు. హుజరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన రోగులను మెరుగైన వైద్య చికిత్స కోసం వరంగల్, కరీంనగర్, హైదరాబాదు లాంటి నగరాలకు పంపించాల్సింది పోయి అందుబాటులో మెరుగైన వైద్యం అందుతుందని రోగుల బంధువులకు కల్లబొల్లి మాటలు చెబుతూ తమ సొంత ఆస్పత్రి అంబులెన్సులను ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో ఉంచి జమ్మికుంట ఆసుపత్రికి తరలిం చడం గమనార్హం. ఇంత జరుగుతున్న జిల్లా వైద్యాధి కారులు మాత్రం పట్టించుకున్న దాఖాలాలు లేవు.

మెరుగైన వైద్యం కోసమని వచ్చిన రోగి ప్రాణాన్ని గాలిలో కలిపిన ఘనుడు ....

సైదాపూర్ గ్రామానికి చెందిన ధోనికేన మొగిలి (58) పురుగుల మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేయగా గమనించిన కుటుంబ సభ్యులు ఆరవ తారీకు హుజరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తీసుకురాగా అక్కడ తూతూ మంత్రంగా వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యుడు సుధాకర్ మెరుగైన వైద్యం కోసం పెద్ద ఆసుపత్రికి వెళ్లాలని చెప్పకుండా తన సొంత ఆస్పత్రి అయిన జమ్మికుంట పట్టణంలోని మమతా హాస్పిటల్ కు తీసుకు వెళ్లాల్సిందిగా సూచించాడు. దీంతో ప్రాణాలు దక్కించుకోవాలని ఆలోచించిన బంధువులు హుటాహుటిన జమ్మికుంట మమత ఆసుపత్రిలో చేర్పించారు. అనంతరం మూడు రోజులపాటు రోగిని పరిశీలనలో ఉంచి మెరుగైన వైద్యం అందిస్తామని దానికి రోజుకు 40,000 వరకు ఖర్చు అవుతుందని బేరసారాలాడి వైద్యం మొదలుపెట్టి నట్లు మృతుని కుటుంబీకులు తెలిపారు. ఏడవ తేదీన హోలీ పండుగ సందర్భంగా సదరు వైద్యుడు హోలీ పండుగ నిర్వహించుకొని తన మిత్ర బృందంతో పార్టీ

ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

పర్వతగిరి, మార్చి 8, మనం న్యూస్ : మహిళల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన మహిళా క్లినిక్ లను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గోపి పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పర్వతగిరి మండల కేంద్రములోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని వరంగల్ జిల్లా కలెక్టర్ గోపి, స్థానిక శాసనసభ్యులు ఆరూరి రమేష్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గోపి మాట్లాడుతూ మహిళలు ప్రధానంగా ఎదుర్కొనే 8 రకాల ఆరోగ్య సమస్యలకు 'ఆరోగ్య మహిళ' కార్యక్రమం ద్వారా వైద్యం అందిస్తారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మహిళలకు పలు రకాల వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తారు, వ్యాధి నిర్ధారణ అయిన మహిళకు పూర్తిగా వైద్య సేవలు అందుతాయన్నారు. ప్రతి ఒక్కరు ఇక్కడ వైద్య పరీక్షలు చేయించుకోవాలి అని సూచించారు. అనంతరం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ మాట్లాడుతూ ప్రతీ మహిళా ఏదో ఒక ఆరోగ్య సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. వాటి పరిష్కారం కోసమే తెలంగాణ ప్రభుత్వంతెలంగాణ ప్రభుత్వం ఈ పథకం తీసుకువచ్చినట్టు స్పష్టం చేశారు. మహిళల సంక్షేమం కోసం ఇప్పటికే కేసీఆర్ కిట్, కళ్యాణ లక్ష్మి వంటి పథకాలను అందిస్తున్న తెలంగాణ సీఎం కేసీఆర్ ఇప్పుడు ఆరోగ్య మహిళ కార్యక్రమంతో మహిళల పక్షపాతిగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ఆర్డీఓ మహేందర్ జీ, తహసీల్దార్ అజ్మీరా కోమి, ఎంపిపి లూనావత్ కమల, వైస్ ఎంపిపి ఎర్రబెల్లి రాజేశ్వరరావు, జెడ్పీటీసి సింగ్ లాల్, జెడ్పీ కోఆప్షన్ ఎండి సర్వర్, స్థానిక సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్ రావు, ఎంపీటీసి మాడుగుల రాజు, ఉప సర్పంచ్ రంగు జనార్ధన్, వైద్యాధికారులు ప్రశాంతి, ఏఎంసీ డైరెక్టర్ ఏకాంతం, వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్ లు ,మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

8 రకాల పరీక్షలు ఇవే.....

1. మధుమేహం, రక్తపోటు, రక్తహీనత, ఇతర సాధారణ పరీక్షలు చేస్తారు. 2. ఓరల్, సర్వైకల్, రొమ్ము క్యాన్సర్ల స్క్రీనింగ్ నిర్వహిస్తారు. 3. థైరాయిడ్ పరీక్ష, సూక్ష్మ పోషకాల లోపాలను గుర్తించడం, అయోడిన్ సమస్య, ఫోలిక్‌యాసిడ్, ఐరన్‌లోపంతోపాటు విటమిన్ బి12, విటమిన్ డి పరీక్షలు చేసి చికిత్స, మందులు అందజేస్తారు. 4. మూత్రకోశ సంబంధిత ఇన్ఫెక్షన్లు, పెల్విక్ ఇన్‌ఫ్లమేటరీ వ్యాధుల పరీక్షలు చేస్తారు. 5. మెనోపాజ్ దశకు సంబంధించి పరీక్షలు చేస్తారు. అవసరమైన వారికి హార్మోన్ రీప్లేస్మెంట్ థెరపీ చేయడంతో పాటు కౌన్సెలింగ్ నిర్వహిస్తారు. 6. నెలసరి, సంతాన సమస్యలపై ప్రత్యేకంగా పరీక్షలు చేసి, వైద్యంతోపాటు అవగాహన కల్పిస్తారు. అవసరమైన వారికి అల్ట్రాసౌండ్ పరీక్షలు చేస్తారు. 7. సెక్స్ సంబంధిత అంటువ్యాధుల పరీక్షలు చేసి, అవగాహన కల్పిస్తారు. అవసరమైన వారికి వైద్యం అందిస్తారు. 8. బరువు నియంత్రణ, యోగా, వ్యాయామంపై అవగాహన కల్పిస్తారు.

స్టేషన్ ఘన్‌పూర్‌లో....

నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని ఏ రాష్ట్రంలో అయితే మహిళలు గౌరవింపబడతారో ఆ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అందుకోసమే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు మహిళా పక్షపాతి అని మార్చు తొమ్మిదవ తేదీన మహిళల కోసం ఇండ్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి మహిళా బాంధవుడు అవుతున్నాడని స్టేషన్గన్పూర్ శాసనసభ్యులు డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు బుధవారం స్టేషన్ ఘన్పూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా సభకు స్థానిక సర్పంచి తాడికొండ సురేష్ కుమార్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఈరోజు ఎంతో మంది మహిళలు అతి కిందిస్థాయి నుండి వచ్చిన వారు ఉన్నత స్థానాలకు ఎదిగారని కలెక్టర్లు అయ్యా వివిధ ప్రభుత్వ శాఖలలో పని చేస్తున్నారంటూ ఆయన అన్నారు మహిళల కోసం 100 కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నాడని మార్చి 9వ తేదీన 545 కోట్లతో మహిళలకు ఇండ్ల నిర్మాణం చేపట్టి అభయహస్తం అందిస్తున్నట్టు వారు తెలిపారు. స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ కేంద్రంలో మహిళా డిగ్రీ కళాశాలకు అనుమతులు లభించాయని కేటీఆర్ స్వయంగా చెప్పినట్లు వారు తెలిపారు. స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలో అభివద్ధిలో నాలుగో స్థానంలో ఉందని కెసిఆర్ కేటీఆర్ హరీష్ రావు తర్వాత నాలుగవ స్థానం నన్ను గుర్తించారని అందుకోసమే మహిళల కోసం చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలను గౌరవిస్తూ వారిని సన్మాన కార్యక్రమాన్ని చేసినట్లు వారు తెలిపారు. రానున్న రోజులలో మహిళలు నన్ను ఆశీర్వదించాలని మీకు అండదండగా ఉండి నియోజకవర్గంలో అభివద్ధి పనులు మరిన్ని చేపడతానని వారన్నారు ఈ సమావేశంలో స్థానిక ఎంపీపీ రేఖాగట్టయ్య చిలుపూరు ఎంపీపీ సరితా బాలరాజు. జఫర్గడ్ జడ్పిటిసి బేబీ శ్రీనివాస్, స్టేషన్ ఘన్పూర్ జడ్పిటిసి మారపాక రవి, స్టేషన్ ఘన్పూర్ తహసిల్దార్ పూల్ సింగ్ చౌహాన్, ఏపీఓ కవిత, స్టేషన్ ఘన్పూర్ వైస్ ఎంపీపీ చల్ల సుధీర్ రెడ్డి, ఆకుల కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల గణేష్, స్థానిక ఎంపీటీసీ లు దయాకర్ నరసింహులు, రాజు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మహిళ నాయకురాళ్ళు, వివిధ గ్రామాలకు చెందిన మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

వరంగల్‌లో.....

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని'' పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం నుండి నిర్వహించనున్న ''ఆరోగ్య మహిళ'' కార్యక్రమాన్ని నర్సంపేటలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి నందు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్, హాస్పిటల్ సూపరింటెండెంట్, వైద్య సిబ్బంది, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కొమ్మాల జాతర మెత్సవం సందర్భంగా నియోజక వర్గంలోని పలు గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు ఏర్పాటు చేసిన ప్రభ బండ్లను సందర్శించి ప్రారంభించి కుటుంభ సమేతంగా కొమ్మాల లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పి వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎంపీపీ కాట్ల కోమల బద్రయ్య, మండల పార్టీ అధ్యక్ష్యులు సుకినే రాజేశ్వర రావు, క్లస్టర్ బాధ్యులు, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

లింగాల ఘనపురంలో.....

మహిళలు అన్ని రంగాలలో రానించాలని సష్టికి మూలం మహిళ అని ఎంపిపి చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి అన్నారు. మహిళా దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో మండల ఆశ కార్యకర్తల ఆధ్వర్యంలో ఎంపిపి చిట్ల జయశ్రీ ని ఘనంగా సన్మానిచ్చారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ మహిళా అధివద్ధికి సిఎం కేసీఆర్ ఎన్నో అధివద్ధి సంక్షేమ పథకాలు తీసుకరావటం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మల్లికార్జున్, మండల వైద్య అధికారి కర్ణాకర్ రాజు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

వరంగల్ శివనగర్‌లో....

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ శివనగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వరంగల్ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులతో కలిసి మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కార్మికులతో కలిసి కేక్ కట్ చేసి వారందరినీ శాలువాతో సత్కరించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేతో పాటు మహిళా కార్పొరేటర్లు, అన్ని డివిజన్ల కార్పొరేటర్లు, మహిళా నాయకులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు

ధర్మసాగర్‌లో....

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ధర్మసాగర్ మండలం కరుణాపురంలో సోసైటీ ఆఫ్ గెత్సేమనే సోషల్ సర్వీసు కరుణాపురం అధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సోసైటీ మెంబర్లు పలువురు మాట్లాడుతూ సమాజంలో మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా పనులు చేస్తున్నారని అన్నారు. మగువ తెగువతో ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. ఆకాశంలో సగభాగమైన మహిళలు ఆలోచన, ఆచరణ, అభివద్ధి రంగాల్లో సముచితమైన స్థానం ఉందని అన్నారు. మహిళలు ఆత్మనూన్యత భావానికి లోను కాకుండా ఆత్మ విశ్వాసంతో అడుగు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కరుణామయి, కరుణ, దివ్య, నిర్మల, హర్ష, రీమా పాల్గొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి మహిళలకు పంచి పెట్టి సంబరాలు జరుపుకున్నారు.

హనుమకొండలో....

మహిళలు సాధించుకున్న విజయానికి గుర్తుగా మహిళా దినోత్సవమని చైతన్య, ప్రిన్సిపాల్-రోహిణి నర్సింగ్ కాలేజీ అన్నారు. బుధవారం ఉదయం 11.00 గంటలకు సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మహిళలు విద్య, ఉద్యోగం, ఉపాధి వలన ఎంతో అభివద్ధి సాధిస్తారని కాబట్టి వీటికి ప్రాధాన్యత తప్పనిసరిగా ఇవ్వాలని అన్నారు. భవిష్యత్తును తీర్చి దిద్దుకోవడానికి మంచి ప్రణాళికలు రూపొందించుకుని, కుటుంబ సహకారంతో సాధించుకోవాలని సూచించారు. అమెరికా లోని సోషలిస్ట్ పార్టీ అఫ్ అమెరికా 1909లో జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రకటించిందని అప్పట్లో పని గంటలు, ఓటు హక్కు కోసం మహిళలు చేసిన ఉద్యమమే మహిళా దినోత్సవంగా జరుపుకుంటున్నామని, 1910 లో డెన్మార్క్ లోని కోపెన్ హెగెన్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ అఫ్ వర్కింగ్ విమెన్ అనే సదస్సు లో క్లారా జెట్కిన్ అనే కార్యకర్త ఆలోచనతో 17 దేశాలనుండి వచ్చిన 100 మంది మహిళలు ఏకగ్రీవంగా మహిళా హక్కులు సార్వత్రిక ఓటు హక్కు ఉద్యమాన్నికి మద్దతు ఇస్తూ సంవత్సరంలో ఒక రోజు మహిళా దినంగా పాటించాలని ప్రతిపాదనను ఏకగ్రీవంగా ఆమోదించారు. ప్రపంచంలో మన దేశంలో మహిళ 146 దేశాలలో 135 వ స్థానంలో ఉందని గ్లోబల్ జెండర్ గ్యాప్ 2022 లో ప్రపంచ ఆర్థిక ఫోరమ్ చెప్తున్నాయి. మహిళలు పురోగతి సాధించాల్సిన స్వేచ్ఛ, సమానత్వం, భాగస్వామ్యం తప్పనిసరి అని అన్నారు. కుటుంబంలో స్త్రీ పాత్ర ప్రధానమైనదని ఎన్నో విషయాలలో అభివద్ధిని సాధించి విజయాలను అందుకున్న ప్రతి మహిళకు ఈ సందర్భంగా అభినందనలు తెలియ చేయాలని అన్నారు. సర్వోదయ సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ కవిరాజ్ మాట్లాడుతూ సర్వోదయ సంస్థ మహిళా భాగస్వామ్యాన్ని సమాజంలో పెంపొందించడానికి వ్యక్తిగత నైపుణ్యాలను, ఆర్థిక చేయూతను అందిస్తున్నారని గ్రామీణ ప్రాంతాలలో ఒంటరి మహిళలకు, కుటుంబ హింసకు గురైన మహిళలకు సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్-ప్రిన్సిపాల్ మాధవి, కళాశాల సిబ్బంది భావన, స్టెల్లా, సమత, సంస్థ సిబ్బంది ఇందిరా, రవీందర్, అక్తర్, సతీష్, శ్రీలత, తిరుమల, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

గీసుగొండలో.....

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమానికి హాజరైన గంగదేవిపల్లి గ్రామ సర్పంచ్ గోనె మల్లరెడ్డి, వార్డు మెంబర్లు కోఆప్షన్స్ సభ్యులు డ్వాక్రా గ్రూపుల మహిళలు గ్రామాల్లోని ప్రతి మహిళా సోదరిమణులు పాల్గొన్నారు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా వరంగల్ ములుగు రోడ్ అయ్యప్ప టెంపుల్ దగ్గర ఉన్న ప్రతిమ మెడికల్ అండ్ రిలిఫ్ హస్పిటల్ వారిని పిలిపించి గ్రామ ప్రజలందరికీ ఉచితంగా ఈసిజి, షుగర్, బిపి మందులను పంపిణీ చేయడం జరిగిందని తెలియజేస్తూ జననం నీవే గమణం నీవే సష్టివి నీవే సష్టికర్తవునీవే కర్మవు నీవే ఈ జగమంతా నీవే అంటే ఈ సష్టి మొత్తానికి మహిళే కారణం మహిళా లేనిదే సష్టి లేదు ఒక తల్లిగా చెల్లిగా భార్యగా తన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తూ కుటుంబాన్ని చక్కదిద్దడంతో పాటు సమాజం దేశం ప్రపంచాన్నే నడిపిస్తుంది మహిళలు మగవారికి తీసిపోకుండా అన్ని రంగాలల్లో ప్రతిభ కనపరుస్తూ ఉన్నత శిఖరాలను ఆరోధిస్తున్నారు డ్రైవర్లుగా పోలీసులుగా కలెక్టర్లుగా తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తూ మగవారికే ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు అయిన మహిళలపై అత్యాచారాలు ఆఘత్యలు చేస్తూన్నారు చదువుకునే అమ్మాయిలను హత్యలు అత్యాచారలు చేయడం చివరికి చిన్న పిల్లలపై కూడా అత్యాచారాలు చేస్తున్నారు ఇలాంటి హంతకులను కఠినంగా శిక్షించి ఇలాంటి సంఘటనలు జరగకుండా మహిళా చట్టాలను అమలు చేయాలని అన్నారు ఆడపిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించడం మగ పిల్లలను ప్రైవేటు స్కూళ్లలో చదివించడం మనకు మనమే ఆడపిల్లలను చిన్నచూపు చూస్తున్నాము ఆడపిల్లలను ఇంట్లోనే ఉంచి మగవారు బయట చెడు తిరుగుల్లో తిరుగుతున్న పట్టించుకోకుండా వదిలేయడం మగ పిల్లలను క్రమశిక్షణలేకుండా పెంచి చెడు అలవాట్లకు లోను కాకుండా తమ తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉంటుందని విజ్ఞప్తి చేశారు.

మల్లూర్‌లో....

మహిళలు అన్ని రంగాల్లో పురుషులకు దీటుగా రాణించాలని మల్లారం సర్పంచ్ గోనె పద్మ శ్రీనివాస రావు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మల్లారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గోనె పద్మ శ్రీనివాస రావు ఆధ్వర్యంలో బుధవారం నాడు మహిళా ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పద్మ మాట్లాడుతూ... సృష్టికి మూల కారణమైన స్త్రీలు నేటి ఆధునిక యుగంలో సైతం లింగ వివక్షతకు, అవమానాలకు, అసమానతలకు, హత్యలకు, మానభంగాలకు, అణిచివేతకు గురికావడం అత్యంత విచారకరమని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా రక్షణ చట్టాలు ఎన్ని తెచ్చినప్పటికీ ఆచరణలో సగం కూడా అమలు కాకపోవడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు సైతం బాలికలు అన్ని రంగాల్లో ముందు ఉండేలా బాల్యం నుండే తీర్చిదిద్దాలని, వారి అభిరుచి మేరకు వారు ఎంచుకున్న రంగాల్లో ఉన్నత చదువులు చదివించి జీవితంలో ఆర్థికంగా స్థిరపడేలా ప్రోత్సహించాలని కోరారు. ఇంటి నిర్వహణ, పిల్లల పోషణ, ఉద్యోగ బాధ్యతలతో పురుషుల కన్నా మహిళలు ఎక్కువ శ్రమిస్తున్నప్పటికీ పురుష అహంకారానికి మహిళలు అన్ని విషయాల్లో పీడించబడుతున్నారని అన్నారు. పురుషులకు దీటుగా అనేక రంగాల్లో రాణిస్తున్నప్పటికీ ప్రస్తుత సమాజంలో మహిళలకు అనేక అవరోధాలు వస్తున్నాయని, వాటిని అప్రమత్తంగా ఎదుర్కొంటూ ధైర్యసాహసాలతో ముందడుగు వేసినప్పుడే మహిళల హక్కులు కాపాడబడతాయని గోనె పద్మ శ్రీనివాస రావు అన్నారు. అనంతరం గ్రామపంచాయతీ పారిశుద్ధ్య మహిళ సిబ్బందిని శాలువాలతో సత్కరించారు. మల్లారం గ్రామాభివృద్ధికి ఏనలేని కృషి చేస్తున్న గ్రామ సర్పంచ్ గోనె పద్మను గ్రామ మహిళలు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుంకు స్వప్న రాము, మాజీ ఎంపీటీసీ మెంత్రి సరస్వతి భూమయ్య, ఆశా వర్కర్లు, ఏఎన్ఎం, కారోబార్ శ్రీకాంత్, వార్డు మెంబర్లు, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

బాలసముద్రంలో...

బాలసముద్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ భాస్కర్ సతీమణి రేవతి భాస్కర్ కు బిఆర్ఎస్ నేత చాగంటి రమేష్, సాయి భరత పూల మొక్కను అందించి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. వీరివెంట పలువురు బిఆర్ఎస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలనాథ దేవస్థానంలో 108 కళాశాలతో మహాభిషేకం

స్టేషన్ ఘన్పూర్, మార్చి 8, మనము న్యూస్ : తిరుమలనాథ దేవస్థానం బ్రెమ్మోత్సవాల్లో చివరి రోజు విశేషమైన కార్యక్రమములు నిర్వహించి నట్లు అర్చకులు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయం 9 గంటలకు లక్ష్మినారాయణ యాగం 11 గం. మహా పూర్ణాహుతి, 12 గం. లక్ష్మి అమ్మ వారికి 108 కళాశాలతో మహా అభిషేకం, 2 గం. చక్రస్నానం, తీర్థ ప్రసాద వితరణ, రాత్రి 7 గం. పుష్పయాగం, కంకణ విసర్జన, మహదాశీర్వచనం, మహా నైవేద్యం, తీర్థ ప్రసాద గోష్ఠి, ఉత్సవాల పరిసమాప్తి చేసినట్లు అర్చకులు తెలిపారు. ఈ సంవత్సరము తిరుమలలో దేవస్థానంలో ప్రత్యేకమైన కార్యక్రమాలు నిర్వహించాము భక్తులు అనేకమంది కళ్యాణాన్ని చూడడానికి వచ్చారని అన్నప్రసాదము, గరుడ ప్రసాదము, ప్రత్యేక మెము కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వారు తెలిపారు

మంత్రి కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సీపి

పర్వతగిరి, మార్చి 8, మనం న్యూస్ : బుధవారం పర్వతగిరి మండలం ఏనుగల్లు గ్రామానికి విచ్చేసిన రాష్ట్ర మంత్రివర్యులు కేటీఆర్ ని వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్ప గుజ్జాలు అందజేశారు.

జర్నలిస్ట్‌కు ఆర్థిక సాయం అందజేసిన సీఎన్ఆర్

మహాముత్తారం, మార్చి 8, (మనం న్యూస్): మహాముత్తారం మండలంలోని మాదారం గ్రామానికి చెందిన సూర్య దినపత్రిక విలేకరి పంతకాని సూర్య నారాయణ ఇటీవలే రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు,కాటారం పిఎస్ఎస్ చైర్మన్ చల్లా నారాయణరెడ్డి హన్మకొండ లోని రిలీఫ్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న పంతకానీ సూర్యనారాయణ ను పరామర్శించి,త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు.

ఉమ్మడి వరంగల్ జిల్లా

మహిళా ఆరోగ్యంతో ఇంటింటా సౌభాగ్యం

- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా
- మహిళల ఆరోగ్యానికి అండగా ఆరోగ్య మహిళా కేంద్రాలు
- 100 కోట్ల పైగా ఖర్చు చేస్తూ జిల్లాలో కార్పోరేట్ స్థాయి వైద్య అందించేలా అభివృద్ధి
- ప్రతి రోజు 30 మంది మహిళలకు ఉచితంగా క్యాన్సర్ పరీక్షలు నిర్వహించేలా ప్రత్యేక కార్యాచరణ
- ప్రభుత్వం కల్పించిన సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలి

భూపాలపల్లి, మార్చి 8, మనం ప్రతినిధి: మహిళల ఆరోగ్యంతో ఇంటింటా సౌభాగ్యం ఉంటుందని, కుటుంబ సంక్షేమం సమాజ అభివృద్ధికి అహర్నిశలు శ్రమించే మహిళలు ఆరోగ్యానికి అండగా రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. భూపాల్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఆరోగ్య మహిళా కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, స్థానిక మున్సిపల్ చైర్పర్సన్ వెంకటరాణి సిద్దూ లతో కలిసి ఆరోగ్య మహిళా కేంద్రాన్ని కలెక్టర్ ప్రారంభించారు.జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ మహిళా దినోత్సవ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ మన జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భూపాల్ పల్లి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కాళేశ్వరంలో రెండు ఆరోగ్య మహిళా కేంద్రాలను ప్రారంభిస్తున్నామని అన్నారు. మన జిల్లాలో పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందించేందుకు ప్రభుత్వ 100 కోట్లకు పైగా ఖర్చు చేస్తూ కార్యక్రమాల నిర్వహిస్తుందని, ఆయుష్ ఆసుపత్రి, వైద్య కళాశాల ,2 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్ నిర్మాణ పనులకు ప్రభుత్వ నిధులు మంజూరు చేసిందని, పనులు వేగంగా జరుగుతున్నాయని, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. మన జిల్లాలో కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ కింద గర్భిణీ స్త్రీలకు పోషకాహారం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన తెలంగాణ రాష్ట్రంలో మహిళల కోసం ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.మహిళలు ఆరోగ్యవంతంగా ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి మహిళల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధతో ఈఆరోగ్య మహిళ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, ఈ ఆరోగ్య మహిళ కేంద్రంలో ప్రతి మంగళవారం మహిళలకు పూర్తిస్థాయి ఆరోగ్య పరీక్షలు చేసి, రోగ నిర్ధారణ చేసుకొని తదుపరి వైద్య సేవల అందిస్తుందని తెలిపారు. ఆరోగ్య మహిళా కేంద్రాల ద్వారా 8 విభాగాల్లో 57 రకాల పరీక్షల నిర్వహించి అవసరమైన చికిత్స అందించడం జరుగుతుందని అన్నారు. రొమ్ము క్యాన్సర్, సర్వైవల్ క్యాన్సర్, ఓరల్ మొదలగు వాటికి కూడా ప్రాథమిక పరీక్షలు ఆరోగ్య కేంద్రాలలో నిర్వహించి లక్షణాలు గల వారికి జిల్లా కేంద్రంలో ధృవీకరణ పరీక్షలు నిర్వహిస్తామని, అనంతరం ధృవీకరణ జరిగిన మహిళలకు ప్రత్యేకంగా హైదరాబాద్ లో ఎం.ఎన్.జె , నీలోఫర్ లో ఉచిత చికిత్స అందించడం జరుగుతుందని అన్నారు. మన జిల్లాలో రొమ్ము క్యాన్సర్ ధృవీకరణ యంత్రాన్ని ప్రభుత్వం కేటాయించిందని, మార్చి 10 నుంచి అందుబాటులోకి తీసుకొని వచ్చి ప్రతి రోజూ 30 మందికి పరీక్షలు నిర్వహించేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తామని కలెక్టర్ తెలిపారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ తల్లి గర్భంలో ఉన్నప్పటి నుంచి వృద్ధాప్యం వరకు ఆడవారి ఆరోగ్యం, రక్షణ, సంక్షేమం సాధికారత లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని, మహిళల సర్వతోముఖాభి వృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ టీఎస్ దివాకర, మున్సిపల్ చైర్పర్సన్ వెంకట్రాణి సిద్దు , గ్రంథాలయ సంస్థ చైర్మన్ బూర రమేష్ గౌడ్, డాక్టర్ శ్రీరామ్, కౌన్సిలర్లు అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు, వైద్యులు ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సీఎమ్ఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన జడ్పీటీసీ, ఎంపీపీ

మొగుళ్లపల్లి, మార్చి 8, మనం న్యూస్ :జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో లబ్ధిదారులకు బుధవారం రోజున సీఎంఆర్ఎఫ్ చెక్కులను జడ్పిటిసి జోరుక సదయ్య, ఎంపీపీ యారా సుజాత సంజీవరెడ్డి చేతుల మీదగా అందచేశారు.భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర వెంకటరమణ రెడ్డి ఆదేశాల మేరకు గణేష్ పల్లి, ఎల్లారెడ్డి

మహిళల వ్యక్తిగత వికాసానికి ప్రభుత్వం పెద్దపీట

- ఆరోగ్యలక్ష్మి ప్రారంభించిన రాష్ట్ర మున్సిపల్, ఐటీ శాఖా మంత్రి కేటీఆర్

తొర్రూర్ / మహబూబాబాద్, మార్చి 8, (మనం న్యూస్): మహిళల సాధికారత కోసం తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, గడిచిన ఎనిమిదేళ్లలో వినూత్న ఆదర్శవంతమైన సంక్షేమ అభివృద్ధి పథకాలను అందించిందని, ఈ మార్పును గమనించాలని రాష్ట్ర మున్సిపల్, ఐటి శాఖా మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ డివిజన్ కేంద్రంలో పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి తాగునీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభకు ఐటి మున్సిపల్ ఇండస్ట్రీస్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మహిళలకు కుట్టు మిషన్లు అందచేశారు. విశిష్ట సేవలు అందించిన మహిళలను సత్కరించి అవార్డులను అందించారు. మున్సిపాలిటీలోని ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ ను, యతిరేజ రావు పార్క్ ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో కేటీఆర్ మాట్లాడుతూ మహిళ వ్యక్తిగత వికాసానికి 750 కోట్ల వడ్డీ లేని రుణాలను అందించామన్నారు. 545 కోటలను అభయ హస్త లబ్ధిదారులకు, సుమారు 1 వెయ్యి 500 కోట్ల రూపాయలు మహిళల అభివృద్ధికి కేటాయిస్తున్నట్లు మంత్రి తెలిపారు. దేశంలోనే అత్యుత్తమ పంచాయితీ రాజ్ శాఖ మంత్రిగా ఎర్రబెల్లి దయాకర్ రావు ఘన కీర్తిని సాధించాడని, కేంద్ర ప్రకటించిన అవార్డుల్లో 20 ఆదర్శ గ్రామాలకు 19 తెలంగాణలోని గ్రామాలు ఎంపిక అవ్వడం, స్వచ్ఛ సర్వేక్షన్లో 6 కు ఎంపిక కావడం మంత్రి వారి సిబ్బంది పనితనానికి ప్రతీక అని అన్నారు. అసమర్థుల వల్ల గత 65 సంవత్సరాలు వెనుకబడ్డ ప్రాంతంగా అభివృద్ధికి అందనంత దూరంలో ఉన్న పల్లెలు స్వరాష్ట్రం సిద్దించాక కెసిఆర్ పాలనలో మిషన్ భగీరథ తో ఆడతల్లుల హరిగోశలు తీర్చినట్లు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు తో కాలువల్లో చెరువుల్లో రెండు పంటలకు సాగునీరు అందిస్తున్న ఘనత మనదని అన్నారు. 24 గంటల నాణ్యమైన కరెంటుతో అందించి రైతుల కష్టాలను తీర్చిన మహానుభావుడు కేసిఆర్ అని అన్నారు. రైతుబంధు ఎదురు పెట్టుబడితో సహాయం కై 65 వేల కోట్ల రూపాయలు ,65 లక్షల మంది రైతుల ఖాతాల్లో జమ చేస్తూ రైతుల వికాసమే ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. రైతు బీమా తో రైతు మరణిస్తే ఆ కుటుంబానికి ధీమాన్నిచ్చే 5 లక్షల ఆర్థిక సహాయంతో రైతు కుటుంబం రోడ్డున పడకుండా కాపాడుకుంటున్నామని అన్నారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తూ ప్రతి గింజను వడ్ల కొనుగోలు కేంద్రాల ద్వారా నష్టం ఏర్పడుతున్నప్పటికీ కొనుగోలు చేస్తున్నామని అన్నారు. కేసీఆర్ అంటే కె అంటే కుంటలు, సి అంటే కాలువలు, ఆర్ అంటే రిజర్వాయర్లు అని ప్రతి రైతు నోట ఇదే మాట అని అన్నారు. హరిత హారంతో అడవుల శాతాన్ని పెంచుతూ, పచ్చటి తోరణంలా ప్రతి పల్లెను తీర్చుదిద్దుకుంటున్నామని, పార్కులు, నర్సరీలు, డంపింగ్ యార్డులు, వైకుంఠధామాలు, క్రీడా ప్రాంగణాలు, రైతు వేదికలు, గోదాములు చెక్ డ్యాములు ఎర్రటి ఎండల్లో కూడా కాలువల్లో చెరువుల్లో జలకళ తోనికిసలాడుతుందన్నారు. పాలకుర్తి నియోజకవర్గం లో నేతన్నలు పద్మశాలి కుటుంబాలు అధిక సంఖ్యలో ఉన్నందున 20 ఎకరాల్లో మినీ టెక్స్టైల్ పార్కు ఏర్పాటు చేయుటకు జీవో జారీచేయనైనదని మంత్రి కేటీఆర్ అన్నారు. తొర్రూర్ డివిజన్ మున్సిపాలిటీలోని పీహెచ్సీలో 100 పడకలకు, పాలకుర్తిలో 50 పడకలకు అప్గ్రేడ్ చేస్తున్నట్లు, తొర్రూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి 25 కోట్లు మంజూరి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. పాలకుర్తిలో అడగకుండానే అన్ని వరాలు ఇచ్చే దయగల మంత్రి దయన్న అని, మహిళల వ్యక్తిగత వికాసానికి చేస్తున్న కృషి ఎనలేనిదని 1000 మందికి నెల రోజులపాటు భోజన వసతి కల్పించి, కుట్టు మిషన్లను అందిస్తున్నందుకు మనస్ఫూర్తిగా గర్వపడుతున్నామని కే టి ఆర్ అన్నారు. బిజెపి మోడీ ప్రభుత్వం 400 వందల ఉన్న గ్యాస్ ను 1200 వందలకు చేసి సామాన్య ప్రజలకు బతుకు భారంలా మార్చాడని, 20 కోట్లు తెలంగాణకు వచ్చేటివి సొంత రాష్ట్రం గుజరాత్ లో పెట్టుబడులకు పెట్టుకున్నాడని విమర్శించారు. మతపరమైన కల్లోలాలు సృష్టిస్తూ ప్రభుత్వ సంస్థలను ప్రవేటి రంగం చేయాలనే నీచమైన ఆలోచనలో ఉన్నారని, మోటార్లకు మీటర్లు పెడుతూ, ఉసురు తీసుకుంటున్న ప్రభుత్వం మోడీ ప్రభుత్వం అని మంత్రి అన్నారు. కెసిఆర్ దయాకర్ రావు లాంటి మంచి నాయకున్ని కడుపులో పెట్టుకొని చూసుకోవాలన్నారు. సర్కార్ దవాఖానాల్లోనే మెరుగైన ఉచిత వైద్య సేవలు అందజేస్తున్నట్లు, వెయ్యి గురుకులాల్లో ఆరు లక్షల మంది విద్యార్థినీ విద్యార్థులకు విద్యను వసతులు కల్పిస్తున్నామని 18 వేల కోట్లు ఫీజు రియంబర్స్మెంట్ చెయ్యనైనదని, 7వేల మందికి 20 లక్షల చొప్పున విదేశీ విద్యకు పంపనైనదని , గిరిజన ఆవాసాలకు వీటి రోడ్లు త్వరలో మంజూరు చేయనున్నట్లు కల్వకుంట్ల తారక రామారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి, బండ ప్రకాష్ ఎంపీలు మాలోత్ కవిత పసునూరి దయాకర్ వినోద్ కుమార్ ఎమ్మెల్యేలు శంకర్ నాయక్ ఆరూరి రమేష్ చల్ల ధర్మారెడ్డి పెద్ది సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక అదనపు కలెక్టర్లు అభిలాష అభినవ్ డేవిడ్ ఆర్డీవో రమేష్ మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, వార్డ్ కౌన్సిలర్లు జడ్పిటిసి శ్రీనివాస్ ప్రజా ప్రతినిధులు మున్సిపల్ కమిషనర్ కుమార్, తహసిల్దార్ వివిధ గ్రామాల మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామనవమి నుంచి గర్భిణులకు ఉచిత న్యూట్రిషన్ కిట్‌లు

- మహిళల్లో చైతన్యం రావాలి.. సిజేరియన్ డెలివరీలు తగ్గాలి
- ఆరోగ్య మహిళ, న్యూట్రిషన్ కిట్స్, వడ్డీ లేని రుణాలు విడుదల చేసిన మంత్రి
- మంత్రి హరీష్‌రావు

కరీంనగర్ బ్యూరో, మార్చి 8 (మనం న్యూస్): తల్లి బాగుంటేనే కుటుంబం బాగుంటుందనే ధ్యేయంతో ఈ శ్రీరామనవమి నుండి గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్స్ పంపిణీ కార్యక్రమం అమలు చేయనున్నట్లు రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు అన్నారు. బుధవారం కరీంనగర్ మార్క్ ఫెడ్ ఆవరణలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా వేడుకల్లో మంత్రులు హరీష్ రావు, గంగుల కమలాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ తెలంగాణలోని 50శాతం మంది మహిళలు వివిధ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆర్థిక ఇబ్బందులతో,ఆరోగ్య సమస్యను భర్తకు చెప్పుకోలేక చిన్న సమస్యను పెద్దగా చేసుకుంటున్నారు అన్నారు. కెసిఆర్ కిట్ తో గర్భిణీలకు విశేషమైన సేవలు అందుతున్నాయని తెలిపారు. ఇప్పటివరకు 13 లక్షల మంది లబ్ధిదారులకు కేసీఆర్ కిట్లను పంపిణీ చేశామని, తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న చర్యలతో ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పులు ప్రభుత్వ ఆసుపత్రుల్లో నమ్మకంతో 30 నుండి 63 శాతానికి పెరిగాయన్నారు. మహిళా ఆరోగ్యం పేరుతో మహిళలకు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వమే చికిత్స అందిస్తుందన్నారు. మెరుగైన సేవల కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో 8 రకాల సమస్యలకు 8 వార్డులను ఏర్పాటు చేశామని, చికిత్స కోసం వచ్చిన మహిళలు పైసా ఇవ్వాల్సిన అవసరం లేదని అన్ని ప్రభుత్వమే భరిస్తుందన్నారు. త్వరలోనే కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఎమ్మార్ై స్కానింగ్ మిషన్ అందుబాటులోకి తీసుకు వస్తామని,సమస్య పెద్దది కాకముందే మహిళలు ఆసుపత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకొని చికిత్స పొందాలన్నారు. తల్లి బలంగా ఉంటే బిడ్డ బలంగా ఉంటుందని,బిడ్డ బలంగా ఉంటే... తెలంగాణ బలంగా ఉంటుందని,తెలంగాణ బలంగా ఉంటే దేశం బలంగా ఉంటుందన్నారు. గర్భం దాల్చిన మూడు నుంచి నాలుగు నెలల్లో ఒక కిట్టు,ఆ తర్వాత ఏడో నెలలో మరో కిట్టు,మొత్తం తొమ్మిది నెలల్లో ఒక గర్భిణీకి రెండు న్యూట్రిషన్ కిట్లను అందజేస్తామని తెలిపారు.ఈ న్యూట్రిషన్ కిట్లలో నెయ్యి ప్రోటీన్ ఖర్జూరాలు చిక్కీలు, టానిక్కులు గోళీల తోపాటు బలవర్ధకమైన ఆహార పదార్థాలు ఉంటాయని అన్నారు. ప్రతి సంవత్సరం 6 లక్షల మంది గర్భిణి స్త్రీలకు రెండు న్యూట్రిషన్ కిట్లను అందిస్తాం అన్నారు.

మహిళలు ఆసక్తిగా ఎదురుచూస్తున్న వడ్డీ లేని రుణాలను సీఎం కేసీఆర్ ఈరోజే విడుదల చేశారన్నారు. మొదటి దశలో 750 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను మీ మీ ఖాతాల్లో జమ చేస్తున్నామన్నారు. రెండవ దశ రుణాలను 3,4 నెలల తర్వాత అందజేస్తామన్నారు. ఓవైపు తెలంగాణ ప్రభుత్వం న్యూట్రిషన్ పాలసీ పేరుతో కార్యక్రమాలు చేపడుతుంటే... మరోవైపు బిజెపి ప్రభుత్వం పార్టిషన్ పాలిటిక్స్ చేస్తుందన్నారు. పేదల గురించి ఆలోచించే ప్రభుత్వం బిఆర్ఎస్‌ది అన్నారు. తెలంగాణలో పుట్టిన బిడ్డనుండి కాటికి కాలు చాచిన వృద్ధుడి వరకు ప్రతి ఒక్కరి సంక్షేమం కోసం అడుగడుగునా ఆలోచించే ప్రభుత్వం బిఆర్ఎస్,సీఎం కేసీఆర్ మాత్రమేనన్నారు. గత ప్రభుత్వాల హయాంలో తాగునీటి కోసం మహిళలు నీటి యుద్ధాలు చేసిన రోజులుండేవని,కానీ తెలంగాణ ప్రభుత్వం మిషన్ భగీరథ పేరుతో ప్రతి ఇంటికి శుద్ధమైన తాగు నీటిని... నల్లా ద్వారా నేరుగా వంటింట్లోకి సరఫరా చేస్తుందని, తాగు, సాగునీటి సమస్యను పరిష్కరించిన ఘనత సీఎం కేసీఆర్ దే అన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న వ్యవసాయ సంక్షేమ పథకాలతో రాష్ట్రంలో భూమికి బరువయ్యే వంటలు పండుతున్నాయని, పండిన ప్రతి గింజను మంత్రి గంగుల కమలాకర్ కొనుగోలు చేస్తున్నారన్నారు.వ్యవసాయం అంటే తంటా అనే పరిస్థితి నుండి వ్యవసాయమే పండుగ అనే పరిస్థితికి వచ్చిందన్నారు. నీరు ఫుల్ కరెంట్ ఫుల్ టోటల్ గా తెలంగాణ పవర్ ఫుల్ అయిందన్నారు.తెలంగాణలో అమలు చేస్తున్న పథకాలను మన రాష్ట్రంలో కూడా అమలు చేయాలంటూ ఇతర రాష్ట్రాల్లోని ప్రజలు డిమాండ్ చేస్తున్నారన్నారని,లేకపోతే తమను తెలంగాణలో కలపాలని కోరుతున్నారు. కరీంనగర్లో ఈ సంవత్సరం నుండి ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ని ప్రారంభిస్తామని,కరీంనగర్ లో ప్రైవేట్ మెడికల్ కాలేజీ ఉందని ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఇవ్వమని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మొండి చెయ్యి చూపితే... 500 కోట్లతో ప్రభుత్వ మెడికల్ కాలేజీని ఏర్పాటు చేసిన ఘనత సీఎం కేసీఆర్ దిఅన్నారు.మాకు కూడా ప్రభుత్వ మెడికల్ కాలేజీ కావాలని పట్టు బట్టి సాధించిన ఘనత మంత్రి గంగులకు దక్కుతుందన్నారు.ముహూర్తాల పేరుతో సిజిరియన్ చేపిస్తే అది తల్లికి ఇటు బిడ్డకు నష్టాన్ని చేకూరుస్తుంది అవసరమైతే తప్ప నార్మల్ డెలివరీ ఉత్తమని అన్నారు. రాష్ట్ర బిసి సంక్షేమం, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ ఆడబిడ్డ కళ్ళల్లో ఆనందం చూడాలని ఆరోగ్య మహిళ అనే అద్భుతమైన పథకం చెపట్టినన ఘనత సీఎం కేసీఆర్ ది అన్నారు. ఈ పథకాన్ని కరీంనగర్ గడ్డ నుండి ప్రారంభించడం ఆనందంగా ఉందని, ప్రపంచంలోని ఏ దేశంలో కూడా అమలు చేయని గొప్ప పథకమన్నారు. ఒక్కరోజు కాదు ప్రతిరోజు మహిళా దినోత్సవం కావాలన్నారు. మహిళా సంక్షేమం కోసం సిఎం కెసిఆర్ కృషి చేస్తున్నారు. నిరుపేదింటి ఆడబిడ్డల వివాహాల కోసం కల్యాణ లక్ష్మి పథకం... తొలిచూరు కాన్పు కోసం సీఎం కేసీఆర్ కిట్టు లాంటి గొప్ప గొప్ప పథకాలను అమలు చేస్తున్నారు. పక్కనే ఎల్ఎండి ఉన్న తాగునీరు రాని రోజులు ఉండేవి, కానీ ఇప్పుడు ప్రతిరోజు నీటి సరఫరాతో పాటు కోట్లాది రూపాయలతో కరీంనగరాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో మహిళలు ఆనందంగా ఉన్నారు. ఆడబిడ్డలను ఆనందంగా ఉంచాలని సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు చేపడుతున్నారని,గొప్ప గొప్ప పథకాలు చేపడుతున్న సిఎం కెసిఆర్ కు దీవెనలు ఇవ్వాలన్నారు. కేకును కట్ చేసి సంబరాలు ఉత్సవాల్లో భాగంగా పలు స్వయం సహాయక సంఘాలకు చెక్కులను పంపిణీ చేశారు. 965 స్వశక్తి సంఘాలకు17.45 కోట్ల రూపాయలు, 8వేల469 మందికి 684.75 కోట్ల బ్యాంక్ లింకేజీ రుణాలు, శ్రీనిధి ద్వారా 4వేల86 మందికి 62 కోట్ల రూపాయల విలువూన చెక్కులను అందజేశారు. మెప్మా ద్వారా16వేల309 కోట్ల 49 లక్షల రూపాయలు, 50,000 సహాయ బృందాలకు ఐదు కోట్లు శ్రీనిధి ద్వారా లబ్ధిదారులకు అందించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్ శ్వేతా మహంతి, అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్, జడ్పీ సీఈఓ ప్రియాంక, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జవేరియా, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ రత్న మాల, డిఆర్డిఏ శ్రీలత, డి సి ఓ శ్రీ మాల, డిఎమ్ఓ పద్మావతి, రిసోర్స్ పర్సన్స్ లకు చీర సారతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్ శ్వేతా మహంతి, నగర మేయర్ సునీల్ రావు, శాసనసభ్యులు రసమయి బాలకిషన్,సుంకే రవిశంకర్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండా శ్రీనివాస్, రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ రవీందర్ సింగ్, జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్, పోలీస్ కమిషనర్ సుబ్బరాయుడు, అదనపు కలెక్టర్లు గరిమ అగర్వాల్, శ్యాం ప్రసాద్ లాల్, జడ్పీ సీఈవో ప్రియాంక, అసిస్టెంట్ కలెక్టర్ లెనిన్ వాత్సల్ టోప్పో, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు, డిప్యూటీ మేయర్ చల్లా స్వరూప రాణి హరి శంకర్, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, స్వయం సహాయక బృందాలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

తాండూర్ టౌన్, మార్చ్ 8, (మనం న్యూస్): అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో వికారాబాద్ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సాహూ శ్రీలత ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అన్ని రంగాల్లో సమాన అవకాశాలు సాధించాలని, మరింత చైతన్యవంతులు కావాలని, మహిళల హక్కుల కోసం పోరాటాలు చేయాలని, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు . ఎన్నో రంగాల్లో మహిళలు చేసిన సేవలను గుర్తు చేశారు. వికారాబాద్ జిల్లా' అమ్మ మహిళ వసతిగృహం' నిర్వాహకురాలు చాలామంది విద్యార్థులకు ఉచిత భోజనాన్ని అలాగే చాలా తక్కువ ఫీజుతో హాస్టల్ వసతిని కూడా గత 11 సంవత్సరాలుగా కల్పిస్తున్నారని ఆమె కొని ఆడారు. అలాగే మా ఇల్లుల అభ్యున్నతి కోసం అత్యంత ప్రాధాన్యతనిస్తున్నది కేవలం బిజెపి ప్రభుత్వమేనని, దేశ అత్యున్నత పదవిలో ద్రౌపతి ముర్మును రాష్ట్ర పతిగా నియమించిన ఘనత బిజెపి పార్టీకి దక్కుతుందని, కానీ టిఆర్ఎస్ ప్రభుత్వంలో మాత్రం మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, ఇటీవల ఎన్నో సంఘటనలు చూసాము, రాజకీయ నాయకుల కుటుంబీకులకు, వారి బంధువులకు వాళ్లలో ఎవరేమి తప్పు చేసినా, ఎవరిని చంపిన వారిపై కేసులు ఉండవు, శిక్షలు ఉండవు, కానీ అదే ఓ పేదవాడు తప్పు చేస్తే వాళ్లపై వెంటనే శిక్షలు విధిస్తారు. ఇటువంటి కక్షపూరితమైన సంఘటనలు టిఆర్ఎస్ ప్రభుత్వంలో నడుస్తున్నాయ నీ ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ లావణ్య, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సుజాత, పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు ఉమాదేవి, రేణుక, శృతి, హారతి, జై శ్రీ జ్యోతి, వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్, మాజీ గ్రంథాలయ చైర్మన్ మురళి గౌడ్, పటేల్ విజయ్ కుమార్, పూజారి పాండు, భాను పవర్, నరేష్, కృష్ణ, మరియు బిజెపి నాయకులు మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భగవత్ స్వరూప మహిమాన్వితురాలు మహిళ

- వికారాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

వికారాబాద్, మార్చి 8 మనం న్యూస్: వికారాబాద్ జిల్లా, భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు, వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, బుధవారం నాడు వికారాబాద్ పట్టణంలో భారత రాష్ట్ర సమితి పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన 111 వ అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు.వికారాబాద్ జిల్లా నియోజకవర్గ మహిళలకు 111వ అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు.ముందుగా మొక్కలు నాటి, బతుకమ్మ ఆడారు మహిళ లందరూ ఆనందోత్సవాల నడుమ అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మానవ జీవితానికి పురుడు పోసిన మహిళామూర్తికి... సమాజం ఎప్పు డు రుణపడి ఉండాలని, మగవారి జీవితంలో ప్రతి దశలో మహిళ భగవత్ స్వరూపినిగా జీవితంలో తోడు ఉంటుందన్నారు.నేటి ఆధునిక సమాజంలో కూడా ఆడపిల్ల పుట్టిందనే వివక్షత అక్కడక్కడ కొనసాగడం చాలా బాధాకరమని, సమాజం చైతన్యవంతమై, అన్ని రంగాలలో ముందుంటు న్నటువంటి మహిళలకు ప్రాధాన్యత కల్పించా లన్నారు. అనంతరం భారత రాష్ట్ర సమితి పార్టీ జిల్లా కార్యాలయం ఆవరణలో హోలీ వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారి సతీమణి,సబితా ఆనంద్ ఫౌండేషన్ చైర్ పర్సన్ డాక్టర్ మెతుకు సబితా ఆనంద్, మార్కెట్ కమిటీ చైర్మన్ దీప, కౌన్సిలర్ పుష్పలత రెడ్డి, మహిళ ప్రజాప్రతినిధులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలోని 4 మున్సిపాల్టీలలోని మెప్మా మహిళా సంఘాలకు 12 కోట్ల రూపాయలు వడ్డీలేని రుణాలు

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 8 (మనం ప్రతినిధి) : మహిళల ఆర్థికాభివృద్ధికి వడ్డీలేని రుణాలు ఎంతో దోహదపడతాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. బుధవారం కొత్తగూడెం క్లబ్బులో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 22 మండలాల పరిధిలోని గ్రామీణ ప్రాంతాల మహిళా స్వయం సహాయక సంఘాలకు 2018-19లో 10545, అలాగే 2019-20లో 11417 మహిళా సంఘాలకు వడ్డీ లేని 14.96 కోట్లు రుణాలు అందచేసినట్లు చెప్పారు. అనంతరం కొత్తగూడెం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు, మెప్మా మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు మంజూరు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జిల్లాలోని నాలుగు మున్సిపాల్టీలలోని మెప్మా మహిళా సంఘాలకు 12 కోట్ల రూపాయలు వడ్డీలేని రుణాలను అందచేసినట్లు చెప్పారు. ఈ నిధులతో మహిళలు వ్యాపారాలు నిర్వహించి మరో 100 మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని చెప్పారు. మున్సిపాల్టీలు పరి శుభ్రతలో స్వచ్ఛ సిబ్బంది సేవలను అభినందించారు . పట్టణాలు ఇంత పరిశుభ్రంగా ఉంటున్నాయంటే స్వచ్ఛ సిబ్బంది నిరంతర శ్రమేనని చెప్పారు. గత మూడు సంవత్సరాల నుండి పట్టణాల అభివృద్ధికి అందరి సహాయ, సహకారాలతో పనిచేస్తూ చక్కటి ప్రగతిని సాధిస్తున్నామని చెప్పారు. కౌన్సిలర్లు, స్వచ్ఛ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది ప్రతి ఒక్కరు ఎంతో బాగా పని చేస్తున్నారని అభినందించారు. మీ నిరంతర సేవల వల్లే నేడు పట్టణాలు పరిశుభ్రతను సాధించాయని వారి సేవలను కొనియాడారు. ప్రగతి అనేది నిరంతర ప్రక్రియ అని ఎక్కడా ఆగిపోకుండా ఉత్సాహంగా పని చేస్తున్నారని చెప్పారు. మన పనిని మనం సక్రమంగా చేస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నామని చెప్పారు. కొత్తగూడెం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరావు మాట్లాడుతూ మహిళలు సాధికారిత సాధిస్తున్నారని చాలా సంతోషమని చెప్పారు. మహిళలు అభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం వడ్డీలేనిరుణాలను అందచేస్తున్నదని, సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. మహిళలు ఎవరిపై ఆధారపడకుండా అభివృద్ధి సాధించాలని చెప్పారు. మహిళా సంఘాలు రుణాలతో యూనిట్లు ఏర్పాటు చేసి పురుషులకు ఆదర్శంగా నిలవాలని చెప్పారు. కొత్తగూడెం మున్సిపాల్టీ అభి వృద్ధికి 115 కోట్లు, పాల్వంచ మున్సిపాల్టీ అభివృద్ధికి 100 కోట్లు ప్రభుత్వం కేటాయించినట్లు చెప్పారు. మంచినీటి సమస్య పరిష్కారానికి కావాల్సిన 130 కోట్ల నిధులు మంజూరుకు కృషి చేస్తానని చెప్పారు. కొత్తగూడెం మున్సిపార్టీ అభివృద్ధిలో ఆదర్శంగా నిలుస్తున్నదని చెప్పారు. కొత్తగూడెం మున్సిపల్ పరిధిలో 36 వార్డులుంటే 20 మంది మహిళలే ఉన్నారని, ప్రభుత్వం మహిళలకు అన్ని అవకాశాలను కల్పిస్తున్నట్లు చెప్పారు. అందరం సమైఖ్యతో పని చేసి కొత్తగూడెం మున్సిపాల్టీని మరింత అభివృద్ధి చేసి ఆదర్శ మున్సిపాల్టీగా తయారు చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ కాపు సీతాలక్ష్మి, డిఆర్డిఓ మధుసూదన్ రాజు, మున్సిపల్ కమిషనర్ రఘు, కౌన్సిలర్లు, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ | రంగారెడ్డి వికారాబాద్

డాక్టర్స్ కాలనీ మహిళా మండలి నూతన కమిటీ ఏర్పాటు

ఎల్బీనగర్, మార్చి 8, (మనం న్యూస్): సరూర్ నగర్ డివిజన్ డాక్టర్స్ కాలనీ మహిళా మండలి నూతన కమిటీ నీ కాలనీ కమిటీ ప్రధాన కార్యదర్శి వక్కలంక శ్రీనివాసరావు ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. అధ్యక్షురాలిగా కల్వకుంట్ల మమత, ప్రధాన కార్యదర్శిగా తోడేటి సరిత, కోశాధికారిగా అడ్డు నిత్య ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా వక్కలంక అన్నపూర్ణ, కామినేని రామలక్ష్మి, వీరవల్లి జ్యోతి , సంయుక్త కార్యదర్శులుగా పన్నాడి సునీత, తడకల రాధిక, వాణి, కార్యనిర్వాహక కార్యదర్శిగా సుగురు సంధ్య, సభ్యులుగా పద్మ ,శిరీష, రమాదేవి, పద్మ, సూర్యకళ, రజిని, శ్రీలక్ష్మి, వనితా రెడ్డి, రచన, గీతా, మాధవి, దీప, విజయ లను ఎన్నుకున్నారు. వారు మాట్లాడుతూ మహిళా సమస్యలపై తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామన్నారు.

గ్రీన్ హిల్స్ కాలనీలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

ఎల్బీనగర్, మార్చి 8, (మనం న్యూస్): ఆర్కే పురం డివిజన్ గ్రీన్ హిల్స్ కాలనీలో బిఆర్ఎస్ సీనియర్ నాయకురాలు పుష్పలత రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ బిఆర్ఎస్ మహిళ వర్కింగ్ ప్రెసిడెంట్ పటేల్ సునీత రెడ్డి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసి అందరూ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి తరం మహిళ అన్ని రంగాల్లో రాణిస్తూ, పురుషులతో సమానంగా విజయాలు సాధిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్

నల్గొండ
సూర్యాపేట-యాదాద్రి

కవితకు ఈడీ నోటీసులు బీజేపీ కక్ష సాధింపు చర్యలు

● బీఆర్ఎస్ నేత సంజయ్ దాస్ గౌడ్

చిట్యాల, మార్చి 8 (మనం న్యూస్): మాజీ ఎంపి, ఎమెల్సీ కల్వకుంట్ల కవిత కు ఈడి నోటిలు జారీ చేయడం కక్ష సాధింపు చర్యలు గా భావిస్తున్నామని తెలంగాణ ఉద్యమ కారుడు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ ఒక ప్రకటనలో అన్నారు. పార్లమెంట్లో మహిళ రిజర్వేషన్ల బిల్లును పెట్టాలని డిమాండ్ చేస్తూ శాసన మండలి సభ్యురాలు కల్వకుంట్ల కవిత ఈ నెల పదవ తేదీన ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర ధర్నా కార్యక్రమం నిర్వహించ తలపెట్టిన సందర్భంగా బిజేపి కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు సంస్థలను ఉపయోగించి నోటీసులు ఇవ్వడం కవిత పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుంది. ఈ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామ్నారు. సీఎం కేసీఆర్ కు, బీఆర్ఎస్ పార్టీకి దేశ వ్యాప్తంగా వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక బిజేపి ప్రభుత్వం దుర్మార్గమైన చర్యలకు పాల్పడుతుంది.. రానున్న రోజుల్లో ప్రజలే బిజేపి ప్రభుత్వంకు బుద్ధి చెబుతారన్నారు. దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వని పెన్షన్లు రాష్ట్రంలో సుమారు 40 లక్షల మంది మహిళ లకు అసరా పెన్షన్లు ఇస్తున్న ఘనత సీఎం కేసీఆర్ నేతృత్వంలోనీ తెలంగాణ ప్రభుత్వం ది అన్నారు. కల్వకుంట్ల కవిత కు అందరు అండగా ఉంటారన్నారు.

మహిళలకు భద్రత కల్పిస్తున్న కేసీఆర్

గుండాల, మార్చి 8 (మనం న్యూస్): ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలోని మహిళలకు సంపూర్ణ ఆరోగ్య భద్రత కల్పిస్తున్నారని ప్రభుత్వ విప్పు ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు బుధవారం మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన జాతీయ మహిళా దినోత్సవం లో పాల్గొని ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళలకు అనేక పథకాలు ప్రవేశపెట్టారని అమ్మాయి కాన్పుకు 102 వాహనం ఆరోగ్య లక్ష్మి పథకం ద్వారా 12 వేల రూపాయలు కేసీఆర్ కిట్టు పాఠశాలలో చదువుకుంటూ 12 సంవత్సరాలు నిండిన అమ్మాయిలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండడానికి హాయ్ జెనిక్ కిట్టు అందజేస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్ సర్పంచ్ చిందం వరలక్ష్మి ఎంపీటీసీ కుంచాల సుశీల జిల్లా అడిషనల్ యశోద వైద్యాధికారి హైమావతి ఎమ్మార్వో జ్యోతి ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

శాంతిభద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా ఉండాలి

● డీసీపీ రాజేష్ చంద్ర



మోత్కూరు, మార్చి 8 (మనం న్యూస్): మోత్కూరు పోలీస్ స్టేషన్ ను బుధవారం యాదాద్రి డీసీపీ ఎం.రాజేష్ చంద్ర ఆకస్మికంగా తనిఖీ చేశారు. కానిస్టేబుళ్ల ఫిట్నెస్, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే విధానం, సిబ్బంది కిట్ల వాడకం తదితర అంశాలను పరిశీలించారు. పెండింగ్ కేసులు, రికార్డులు తనిఖీ చేశారు. గ్రామాల్లో పెట్రోలింగ్ ఏ విధంగా నిర్వహిస్తున్నారని, దొంగతనాల నియంత్రణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని, సీసీ కెమెరాలు పని చేస్తున్నాయా లేదా అన్నది అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలతో పాటు నేరస్తులు, రౌడీ షీటర్ల సమాచారం పై ఆరా తీశారు. సిబ్బంది పనితీరు, క్రైం రివ్యూ చేసి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇయర్ ఇన్స్పెక్షన్ లో భాగంగా మోత్కూరు స్టేషన్ ను తనిఖీ చేసినట్టు తెలిపారు. వాహనాలకు నంబర్ ప్లేట్లు తప్పని సరిగా ఉండాలని, లేనిపక్షంలో వాహనాలను సీజ్ చేస్తామన్నారు. రామన్నపేట పోలీస్ సర్కిల్ దూరమవుతుందని, మోత్కూరు, అడ్డగూడూరు, గుండాల, ఆత్మకూరు(ఎం) మండలాలతో మోత్కూరును పోలీస్ సర్కిల్ ఏర్పాటు చేసే అవకాశం ఉందా అని అడగ్గా అది ప్రభుత్వం తీసుకోవాల్సిన నిర్ణయమని తెలిపారు. సిబ్బంది క్వార్టర్స్ శిథిలావస్థకు చేరిన విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతామన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా ఉండాలని, విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రామన్నపేట సీఐ మోతీరాం, ఎస్ఐ వి. జానకిరాంరెడ్డి ఆయన వెంట ఉన్నారు.

వైఎస్సార్ సువర్ణ పాలన షర్మిలమ్మతోనే సాధ్యం

నడిగూడెం, మార్చి 8, (మనం న్యూస్): వైఎస్సార్ సువర్ణ పాలన షర్మిలమ్మతోనే సాధ్యమని వైఎస్సార్ తెలంగాణ పార్టీ కోదాడ నియోజకవర్గ ఇంఛార్జి పచ్చిపాల వేణుయాదవ్ అన్నారు. మండల కేంద్రంలో వైఎస్సార్ తెలంగాణ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వైఎస్సార్ తెలంగాణ పార్టీ కోదాడ నియోజకవర్గ ఇంఛార్జి పచ్చిపాల వేణుయాదవ్ మాట్లాడుతూ త్వరలో జరగబోయే నడిగూడెం మండలం విస్తృత స్థాయి సమావేశంలో వివిధ పార్టీల నాయకుల చేరికలపై చర్చించడం జరిగిందన్నారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు మళ్లి ప్రతి పల్లెకు ప్రతి గడపకు చేరాలంటే వైఎస్సార్ తెలంగాణ పార్టీ ఆధినేత్రి వైఎస్సా షర్మిలమ్మతోనే సాధ్యమని ప్రజలు నమ్ముతున్నారు. కావున రాష్ట్రంలో బలమైన ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్న షర్మిలమ్మ నాయకత్వంలో పనిచేయడానికి వివిధ పార్టీల నాయకులు పెద్ద ఎత్తున పార్టీలో చేరుబోతున్నారని తెలిపారు. ఈసమావేశంలో వైఎస్సార్ తెలంగాణ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కన్నెబోయిన రామారావు, మండల పార్టీ అధ్యక్షుడు ఎస్‌కే రహీం, లక్ష్మి, నర్సింహారెడ్డి, దున్న రవి, శ్రీకాంత్‌రెడ్డి, పవన్, లక్ష్మయ్య, వంశీ, వెంకన్న, వీరబాబు, చారి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

హాలియా, మార్చి 8, (మనం న్యూస్): అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా పుర పాలక సంఘ కార్యాలయం నందు మున్సిపల్ చైర్ పర్సన్ గారికి గౌరవ సన్మానం మున్సిపల్ సిబ్బంది చేత చేయడం జరిగింది. చైర్పర్సన్ గారి చేతుల మీదుగా గౌరవ మహిళ సభ్యులకు, కోఆప్షన్ సభ్యులకు, మహిళ కార్యాలయ సిబ్బందికి శాలువాలతో సన్మానం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమం నందు గౌరవ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు మున్సిపల్ మేనేజర్ గారు మరియు కార్యాల సిబ్బంది పాల్గొనడం జరిగింది.

బీబీనగర్‌లో....

టైగర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు పంజాల సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ సందర్భంగా స్థానిక పాఠశాలల ఆయమ్మలు, గ్రామ పంచాయతీ మహిళా సిబ్బందికి చీరెలను అందజేసి, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సురేష్ గౌడ్ మాట్లాడుతూ.. సేవ చేసే అవకాశం అందరికీ రాదని అన్నారు. దాదాపు గత 20 సంవత్సరాల నుంచి పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండటం తన అదృష్టంగా భావిస్తున్నాని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గోలి ప్రణీతాపింగల్ రెడ్డి, సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మిశ్రీనివాస్, ట్రస్ట్ సభ్యులు సామ ఇంద్రసేనా రెడ్డి, నేదునూరి ముఖేష్, ఉపసర్పంచ్ దస్తగిరి, వార్డు సభ్యులు బెండ ప్రవీణ్, టంటం రఘు, సామల వేణు, నెల్లుట్ల ప్రశాంతిశ్రీశైలం, మంగ లింగేష్, రొడ్డ యమున, గ్రామపంచాయతీ మహిళ సిబ్బంది, పాఠశాలల ఆయా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కోదాడలో....

ఎస్సార్ ప్రైమ్ స్కూల్లోఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. దీనిలో భాగంగా విద్యార్థుల తల్లులకు క్రీడలను నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డాక్టర్

సమత విచ్చేసి, మహిళలు అన్ని రంగాలలో ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మునీర్ మాట్లాడుతూ మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఇప్పుడు అన్ని రంగాలలో మహిళలు ముందడుగులో ఉన్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్వరూప, సైదాబీ, ఉమా, కుమారి, దివ్యభారతి, షహనాజ్, గౌస్య, కల్పన, సజన, స్వప్న, శైలజ, మరియు విద్యార్థుల తల్లులు పాల్గొన్నారు.

చిట్యాల నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం సన్నిహితుల ఆధ్వర్యంలో....

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా చిట్యాల మండలంలో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం సన్నిహితుల ద్వారా మహిళలకు చీరల పంపిణీ చేయించారు. ఉద్దీపన ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని అన్నీ గ్రామలలో మండల కేంద్రంలో అంగన్వాడీ టీచర్లకు, ఆశ వర్కర్లకు, ఆయమలకు, గ్రామ పంచాయతీ సిబ్బందిలకు, ప్రైవేటు పాఠశాలల టీచర్లకు, మున్సిపల్ కార్మికులకు, మహిళా సంఘం నాయకురాలకు సుమారుగా 5 వేల పైచిలుగా చీరలు స్థానిక నేతలచే పంపిణీ చేశారు. మహిళలు అన్నిరంగాల్లో పురోగమించినప్పుడే దేశాభివృద్ధి సంపూర్ణం అవుతుందని పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళందరికీ శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక నాయకులు మాట్లాడుతూ విభిన్న రంగాల్లో మహిళలు సాధిస్తున్న అపూర్వ విజయాలు నారీశక్తిని చాటుతున్నారని కొనియాడారు. మహిళాశక్తిని చాటే దిశగా తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. మహిళా సాధికారతను సంపూర్ణంగా సాధించేందుకు, వారి గౌరవాన్ని పెంచుతూ, స్త్రీ జనోద్ధరణే లక్ష్యంగా ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నట్టు స్పష్టం చేశారు. మహిళల అభ్యున్నతి, సాధికారతే లక్ష్యంగా వారి సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ప్రవేశపెట్టిన పథకాలతో తెలంగాణ మహిళా సంక్షేమ రాష్ట్రంగా వెలుగొందుతున్నదని అన్నారు. ఆడపిల్లలు తల్లి కడుపులో ఎదుగుతున్న దశ నుంచి జననం, ఆరోగ్యం, రక్షణ, సంక్షేమం, విద్య, వివాహం, వికాసం, సాధికారత లక్ష్యంగా గొప్ప పథకాలను అమలు చేస్తూ కంటికి రెప్పలా కాపాడుకుంటున్నామని వెల్లడించారు. మహిళల సర్వతో ముఖాభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న సమర్థ కార్యాచరణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాజీ మార్కెట్ చైర్మన్ కాటం వెంకన్న, చిట్యాల మాజీ ఎంపీటీసీ ఎద్దులపూరి క్రిష్ణ, బట్టు ఐలేష్, కోసనం అశోక్, అద్దెల లింగారెడ్డి, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్టలో....

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని యాదగిరిగుట్ట పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయం ఆవరణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ పారిశుద్ధ మహిళా కార్మికులను, మహిళలను శాలువాతో సత్కరించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. మహిళలు తన కుటుంబాన్ని సమర్థవంతంగా ఎలాగైతే తీర్చిదిద్దుతారో అలాగే తమ తమ పనులలో నైపుణ్యంతో ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రాజేష్, గౌడ్, గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ బబ్బూరి మౌనిక శ్రీధర్ గౌడ్, ముక్కెర్ల మల్లేష్ యాదవ్ కో ఆప్షన్ సభ్యులు గొర్ల పద్మ పేరబోయిన పెంటయ్య ఎండి రిజ్వానా, కె నరేష్ రెడ్డి మేనేజర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాగారంలో....

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఎస్ఐ జి. ముత్తయ్య అన్నారు. మండల కేంద్రంలో రూరల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సెంటర్ ఫర్ ఎక్స్ట్రాన్స్ (రైస్ స్వచ్ఛంద సంస్థ) హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో మునైటెడ్ వే ఆఫ్ మైదరాబాద్ సహకారంతో ఏరాపటు చేసిన ఉచిత

కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమానికి బుధవారం అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్ఐ ముత్తయ్య పాల్గొని మహిళలను శాలువాతో సత్కరించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని స్వయం ఉపాధి అవకాశాలను ఏర్పరుకోవాలన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ముఖ్యంగా మహిళకు భద్రత కల్పించుటకు పోలీస్ యంత్రాంగం ఏప్పుడు ముందుంటదని మహిళలకు ఎలాంటి ఆపద ఎదురైనా వెంటనే 100నంబర్‌కు డయల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మొగుళ్ల అమరేందర్, బుడిగె శ్రీను, రమేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

జాజిరెడ్డిగూడెంలో....

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కుంచమర్తి గ్రామ పంచాయతీలో జాజిరెడ్డిగూడెం మండల ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మినర్సయ్యయాదవ్‌తో పాటు సర్పంచ్ ఉగ్గం ఉపేంద్రలింగరాజును గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఏనుగు రవీందర్‌రెడ్డి, వీబీకే సుజాత, కోఆప్షన్ గొల్ల స్వరూప, స్వరాజ్యం, మల్లమ్మ, వెంకటమ్మ, శైలజ, స్వప్న, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ నాయకత్వంలో మహిళా సాధికారత

● కేసీఆర్ ప్రతి పథకం వెనుక మానవీయకోణం

● కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

కోదాడ, మార్చి 8 (మనం న్యూస్): మహిళా సంక్షేమానికి పాటుపడిన ఏకైక నాయకుడు కేసీఆర్ అని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని శ్రీ సీతారామ ఫంక్షన్ హాల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్క రించుకుని ప్రభుత్వం తరపున నిర్వహించిన ప్రపంచ మహిళా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొన్నారు. అనంతరం నియోజకవర్గ వ్యాప్తంగా మహిళలకు వడ్డీ లేని రుణాల కింద 13 కోట్ల 56 లక్షలు రూపాయలు,ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన 81 మందికి 40 లక్షల రూపాయల చెక్కులను,శ్రీనిధి పథకం ద్వారా 35 కోట్ల 80 లక్షల 49 వేల రూపాయల చెక్కుల పంపిణీ,కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా 113 మందికి ఒక కోటి 53 లక్షల 13 వేల138 రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడ కనీవినీ ఎరుగని రీతిలో తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నేతృత్వంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది అని ఆయన తెలిపారు.మహిళలు వంటింటికే పరిమితం చేసిన గత పాలకులు ప్రస్తుతం సీఎం కెసిఆర్ నేతృత్వంలో అన్ని రంగాల్లో మహిళలు పురుషులతో పాటు సమానంగా రాణించడం జరుగుతుంది అని ఆయన తెలిపారు. సీఎం కేసీఆర్ మహిళల కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారు అని ఆయన గుర్తు చేశారు. ఆడబిడ్డ పెళ్లి కి సహాయం,పుట్టిన బిడ్డ నుండి ఇంటికీ చేర్చేవరకు దేశంలో మహిళలకు ఎక్కడ లేని విధంగా తెలంగాణాలో పథకాలు అమలు అవుతున్నాయి అని ఆయన అన్నారు. మహిళలూ తలచుకుంటే సాధించలేనిది ఏమీ లేదు నేలమీద నుండి అంతరిక్షంలోకి వెళ్ళేదాకా మహిళాలదే ఆధిపత్యం నడుస్తుంది అని ఆయన అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పథకాలు దేశానికి ఆదర్శం అని ఆయన అన్నారు.రాష్ట్ర ప్రజలకు టిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది అని అన్నారు.అభివృద్ధి లో,సంక్షేమంలో బిఆర్ఎస్ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రభుత్వం చేసే ప్రతి సంక్షేమ ఫలం ప్రజలకు సమృద్ధిగా అందుతున్నాయని అని అన్నారు. పేదింటి ఆడపడుచులు పెళ్లిళ్లకు లక్ష రూపాయలు ఇవ్వడం జరిగింది అని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తూ దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం టిఆర్ఎస్ ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు, జడ్పిటిసిలు, అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్లు, ప్రజా ప్రతినిధులు, అన్ని స్థాయిల అధికారులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పట్టణ బస్టాండ్ యథావిధిగా కొనసాగేలా కృషి చేయాలి

● బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కి అఖిలపక్షం వినతి

యాదగిరిగుట్ట, మార్చి 8, (మనం న్యూస్): యాదగిరిగుట్ట పట్టణ బస్టాండ్ ను యధావిధిగా కొనసాగించడానికి కృషి చేయాలని కోరుతూ అన్ని రాజకీయ పార్టీల, ప్రజాసంఘాల ఐక్య కార్యచరణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం బిజెపి రాష్ట్ర కార్యాలయం హైదరాబాదులో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ ని కలసి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని అఖిలపక్షం నాయకులు తెలిపారు. యాదగిరిగుట్ట పట్టణ బస్టాండ్ ఆధారంగా వేలాది మంది కుటుంబాలు ఉపాధిని పొందుతున్నారని బస్టాండ్ ను ఇక్కడి నుంచి తరలించడం వల్ల ఉపాధి పోయి వేలాది కుటుంబాలు బతుకుదెరువు లేక రోడ్లో పడే పరిస్థితి ఏర్పడుతుందని తెలియజేశారు. స్థానిక నిరుద్యోగులకు దేవాలయంలో ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా అక్రమంగా ఇతరులకు కల్పించరని తెలిపారు. భక్తులకు మౌలిక సదుపాయాలు, వసతి సౌకర్యలు లేక ఇబ్బందులు పడుతున్నారని. పాత హై స్కూల్ స్థలంలో వేయి గదులు వసతి సౌకర్యాలు నిర్మాణం చేయవలసిన అవసరం ఉందని కూడా తెలియజేశారు.

ముఖ్యంగా రిటైర్డ్ ఈవో గీతారెడ్డిని తొలగించాలని వినతి పత్రం అందజేసి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మా సమస్యలను పరిష్కరించాలని కోరారు. బండి సంజయ్ స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని పట్టణ బస్టాండ్ యధావిధిగా కొనసాగించడానికి మీ సమస్యలను పరిష్కారం కు కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రచ్చ శ్రీనివాస్, సీపీఐ జిల్లా కమటీ సభ్యులు బబ్బూరి శ్రీధర్, సింగిల్ విండో వైస్ చైర్మన్ కాటబత్తిని ఆంజనేయులు, బిజెపి జిల్లా కోశాధికారి కాదూరి అచ్చయ్య, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ గుడ్ల నరేష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బట్టు సతీష్ రాజ్, బిజెపి మహిళా మోర్చా నాయకురాలు రంగ రేఖ తదితరులు ఉన్నారు.

మహిళ సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కృషి

● మహిళా సాధికారతతోనే సమాజాభివృద్ధి

● ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

హుజూర్‌నగర్, మార్చి 8, మనం న్యూస్: మహిళలు అన్ని రంగాలలో రాణించాలని, మహిళ సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి రజితల చేతుల మీదుగా కేక్‌కట్ చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. పట్టణంలోని కొండిన్య కల్యాణలక్ష్మీ, షాదిమూబారక్ పథకం ద్వారా మంజూరైన రూ. 60లక్షల 69వేల 60రూపాలయ విలువైన చెక్కులను 60మంది లబ్ధిదారులకు, నియోజకవర్గ వ్యాప్తంగా మహిళలకు వడ్డి లేని రుణాల క్రింద రూ. 12కోట్ల 41లక్షలు,శ్రీనిధి పథకం ద్వారా రూ. 36కోట్ల 34లక్షల 65వేలు ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మహిళల కోసం అనేక పథకాలను రూపొందించి ఆడబిడ్డగా పుట్టిన నాటి నుండి వృద్ధాప్యము వరకు ఆ పథకాల ద్వారా సముచిత స్థానాన్ని, గౌరవాన్ని ఇస్తూ కాపాడుకుంటూ వస్తుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వేళల మహిళ లోకాన్ని వెన్నంటి వారిని అభివృద్ధిలో పాలీ భాగస్తులను చేస్తున్నారన్నారు. అనంతరం మహిళలకు మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహిళ ప్రజాప్రతినిధులను అధికారులను శాలువ షీల్డ్‌తో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి, మఠంపల్లి, గరిడేపల్లి ఎంపీపీలు పార్వతికొండనాయక్, పెండెం సుజాత శ్రీనివాస్, ఏంపీడీవో శాంతకుమారి, సీడీపీవో విజయకుమారి, పట్టణ బీఆర్ఎస్ మహిళ అధ్యక్షురాలు దొంతిరెడ్డి పద్మరాంరెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, కౌన్సిలర్లు జక్కుల శంభయ్య, గుండా ఫణికుమారి,దొంగరి మంగమ్మ, అట్లూరి మంజూల హరిబాబు, మలిదశ ఉద్యమకారులు కవిత, పాల్గొన్నారు.

బెస్ట్ అంగన్‌వాడీ టీచర్‌గా శైలజ

త్రిపురారం, మార్చి 8 (మనం న్యూస్): దామరాచర్ల ప్రాజెక్ట్ నుంచి మన త్రిపురారం మండలం అంగన్వాడీ టీచర్ బెస్ట్ అంగన్వాడీ టీచర్‌గా కంచన పల్లి శైలజ ఎంపిక కావడం జరిగింది.

నేడు కల్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ

బీబీనగర్, మార్చి 8 (మనం న్యూస్): మండలంలోని నెమురగొముల గ్రామ పరిధిలోని వీఎల్ఎన్ ఫంక్షన్ హాలులో బుధవారం(నేడు) మద్యాహ్నం 12 గంటలకు కల్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. లబ్ధిదారులు సకాలంలో వచ్చి చెక్కులను తీసుకోవాలని వారు కోరారు.

మహిళా ఆరోగ్యం ఇంటింటా సౌభాగ్యం

● నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్

నల్లగొండ, మార్చి 8, (మనం ప్రతినిధి): నిడమ నూరు మండ ల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరో విప్లవాత్మక కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన 'మహిళ ఆరోగ్యం.. ఇంటికి సౌభాగ్యం' అని నమ్మిన ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్రావు మహిళల ఆరోగ్యం కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేసిన ఆరోగ్య మహిళ పథకాన్ని ప్రారంభోత్సవం చేసిన ఈనాగార్జునసాగర్ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నోముల భగత్ గారు మాట్లాడుతూ మొదటి దశలో రాష్ట్రవ్యాప్తంగా 100 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఈ కార్యక్రమం అమలు దశలవారీగా 1200 కేంద్రాలకు విస్తరించనున్నారు. ఇందులో పీహెచ్సీలు, యూపీహెచ్సీలు, బస్తీ దవాఖానలు ఉంటాయి. ఇక్కడ ప్రతి మంగళవారం ప్రత్యేకంగా 'ఉమెన్ క్లినిక్'లు నిర్వహిస్తారు. ఆడవారు ప్రధానంగా ఎదుర్కొనే 8 రకాల ఆరోగ్య సమస్యలకు వైద్యం అందిస్తారు. 57 రకాల పరీక్షలు ఉమెన్ క్లినిక్కు వచ్చే మహిళలకు అక్కడికక్కడే బీపీ, షుగర్, అనీమియా పరీక్షలు నిర్వహిస్తారు. బీపీ, షుగర్ పరీక్ష యంత్రాలు ఇప్పటికే అందుబాటులో ఉండగా, అనీమియా కో సం హిమోగ్లోబిన్ మీటర్లను సరఫరా చేశారు. వీటితోపాటు టీ డయాగ్నోస్టిక్స్ ద్వారా 57 రకాల వైద్య పరీక్షలు చేస్తారు. రిపోర్టులను 24 గంటలలోపే అందిస్తారు. సమస్యలను గుర్తిస్తే, అక్కడికక్కడే తగిన మందులు

సీపీఆర్ గురించి అందిరికీ అవగాహన ఉండాలి

కరీంనగర్ బ్యూరో, మార్చి 8 (మనం న్యూస్)ః మారుతున్న మనిషి జీవనవిధానంతో అతిచిన్న వయస్సులో గుండె సంబంధిత వ్యాధుల బారిన పడుతు వారిని కాపాడే తక్షణ తరుణోపాయం సిపిఆర్ విదానం గురించి అందరు అవగాహనను కలిగి ఉండాలని రాష్ట్ర ఆర్థిక, వైద్యఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరిష్ రావు పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో రాష్ట్ర బీసి సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి సౌజన్యంతో నిర్వహించనున్న కార్డియాక్ హెల్త్ స్క్రీనింగ్, మీ గుండే పదిలం కార్యక్రమంలో హరీష్‌రావు విశిష్ట అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కరోనా తరువాత ఆరోగ్య పరిస్థితుల్లో మార్పులు చోటు చేసుకుని కార్డియాక్ అరెస్ట్, హర్ట్ అటాక్ వంటి హృద్రోగ సమస్యలు అధికంగా వస్తున్నాయన్నారు. మనతోనే ఉండి గుండె సంబంధిత సమస్యతో కుప్పకూలే వారిని తక్షణం రక్షించడంలో భాగంగా వారిని ఆసుపత్రికి తరలించడానికి అంబులెన్స్‌కు సమాచారమివ్వడమే కాకుండా సిపిఆర్ విధానం ద్వారా చాతిపై భాగంలో నొక్కడం, నోటి ద్వారా శ్వాసను అందించడం గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఒక్కప్పుడు వయస్సు పైబడిన వారికి మాత్రమే వచ్చే హృద్రోగ సమస్యలు ఇప్పుడు 18 సంవత్సరాల పిల్లలు కూడా చనిపోతున్నారని అన్నారు. అలాంటి పరిస్థితులను జిల్లాలోని విద్యార్థులు ఎదుర్కోకుండా, కళాశాల స్థాయి 18



సంవత్సరాల మొదలుకొని 40 సంవత్సరాల వరకు గల విద్యార్థులకు ఐఎంఏ సహకారంతో ఉచితంగా గుండే స్క్రీనింగ్, ఈసిజి మరియు 2డి ఎకో వంటి గుండే పరీక్షలు నిర్వహించడంతో పాటు సమస్యలు ఉన్నవారికి ఉచితంగా మందులను కూడా ఇవ్వతలపెట్టిన రాష్ట్ర బీసి సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ కు ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు. ఈ తరహా కార్యక్రమం దేశంలోనే ప్రప్రథమమని కొనియాడారు. కళాశాలు యోగా, ప్రాణాయామం ప్రతిరోజు క్లాసులలో బాగంగా నిర్వహించాలని, తద్వారా పిల్లలు మానసిక ఒత్తిడిని, సమస్యలను సమర్ధవంతంగా ఎదుర్కోకొనే అవకాశం ఉంటుందని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ మెడికల్ కళాశాలలొ తరగతులను నిర్వహిస్తున్నామని తెలిపారు. వాకింగ్ వలన కూడా ఆరోగ్య పరిస్థితులను మెరుగు పరుచుకోవచ్చని పేర్కొన్నారు. కళాశాల విద్యార్థుల కొరకు ప్రత్యేక కంటివెలుగు శిబిరాలను ఏర్పాటు చేసి కంటి పరీక్షలను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర బిసి సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ, కొన్ని రకాల సూచనలను అందిస్తు హర్ట్ అటాక్ వస్తే, ఎటువంటి సూచనలు ఇవ్వకుండా కోన్ని సెకన్లలోనే మనిషిని కుప్పకులేలా చేసిది కార్డియాక్ అరెస్ట్ అని అన్నారు. ఈ కార్డియాక్ అరెస్ట్ కారణంగా కోన్ని నెలల క్రితం వాకింగ్ కు వెల్లిన వారి సోదరుడు చనిపోయిన విషయాన్ని గుర్తు చేశారు. తన వద్ద ఖరీదైన వైద్యం చేయించుకునే స్థాయిలో ఉన్నప్పటికి ఎమిచేయలేని పరిస్థితి ఎదురైదని తెలిపారు. ఈ మద్య కాలంలో చిన్నవయస్సు వారు కూడా గుండే సమస్యలతో చనిపోతున్నారని, అలాంటి పరిస్థితులు మనం ఎదుర్కోకూడదనే జిల్లాలోని ఐఎంఏ సహకారంతో గుండే పరీక్షలను నిర్వహించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. ఇందులో మొదట హర్ట్ స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించడం జరుగుతుందని వచ్చే రిపోర్టుల అదారంగా అవసరాన్ని బట్టి ఈసిజి, 2 డి ఎకో వంటి పరీక్షలను నిర్వహించడం జరుగుతుందని, సమస్యలను బట్టి కొన్ని రకాల మందులను పూర్తి ఉచితంగా అందివ్వడం జరుగుతుందని తెలిపారు. మొదటి విడతలో కళాశాల స్థాయి విద్యార్థులకు, ఆ తరువాత వాకింగ్ కేంద్రాలు, జనసమూహ ప్రాంతాలు, ప్రదాన కూడళ్లలో మిగతావారికి పరీక్షలను నిర్వహించుకునేలా ప్రణాళికలను రూపొందించుకొవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్. వి. కర్ణన్, జడ్పి చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, నగర మెయర్ వై. సునీల్ రావు, మానకొండుర్ శాసన సభ్యులు రసమయి బాలకిషన్, జిల్లా గ్రందాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

యువకుడి అంత్యక్రియలకు హాజరై.. పాడె మోసిన బల్మూరి

జమ్మికుంట రూరల్, మార్చి 8 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం తనుగుల గ్రామానికి చెందిన తిరుపతి అనే యువకుడు ఆకస్మాత్తుగా గుండె నొప్పితో మరణించగా, ఆయన అంత్యక్రియలకు ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బల్మూరి వెంకటనర్సింగరావు బుధవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా యువకుని పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించిన వెంకట్, పాడె మోసి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మృతుని కుటుంబానికి ఎల్లవేళలా ఆసరాగా ఉంటామని తెలిపారు.

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మహిళలకు సన్మానం

జమ్మికుంట, మార్చి 8 (మనం న్యూస్)ః అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జమ్మికుంట వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న మహిళా సిబ్బందిని బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ అధ్యక్షుడు రావి కంటి నీలకంఠం, ప్రధాన కార్యదర్శి అయిత రమేష్, కోశాధికారి గుడివాడ సతీష్‌లు ప్రభుత్వ హాస్పిటల్ డాక్టర్ అనిత రెడ్డితో పాటు మహిళా సిబ్బందిని శాలువాలు, షీల్డులతో ఘనంగా సత్కరించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ జన్మకు కారణమైన స్త్రీ నీ గౌరవించడం మన సంప్రదాయమని గౌరవించని వారు అసలు మనుషులే కాదన్నారు. నేటి సమాజంలో మగవారితో పాటు సమానంగా పనిచేస్తూ సమాజంలో తమ ఆధిక్యతను చాటుకొని మహిళలు మగవారితో సమానంగా విజయం సాధిస్తారని నిరూపిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ నాయకులు శ్రీనివాస్,గొరిశెట్టి యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బహిరంగ సభను విజయవంతం చేయాలి

శంకరపట్నం, మార్చి 8 (మనం న్యూస్)ః కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో గురువారం నిర్వహించనున్న కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మానకొండూరు నియోజకవర్గ బహిరంగ సభ ఇంచార్జి చిలుక మధుసూధన్ రెడ్డి, టిపిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్‌గౌడ్‌లు పిలుపునిచ్చారు. బుధవారం మండలం కేంద్రంలో పార్టీ మండల శాఖ అధ్యక్షులు గోపుగోని బస్వయ్య అధ్యక్షతన బహిరంగ సభ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన హాత్ సే హాత్ జోడో కార్యక్రమం విజయవంతం అయిన నేపధ్యంలో నిర్వహించనున్న బహిరంగ సభకు ప్రతి ఒక్క కార్యకర్తల హాజరై జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు పాల్గొన్నారు.

ఆడబిడ్డల వివాహాలకు లగిశెట్టి శ్రీనివాస్ చేయూత

సిరిసిల్ల టౌన్, మార్చి 8 (మనం న్యూస్)ః రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఆడబిడ్డల వివాహాలకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లగిశెట్టి శ్రీనివాస్ చేయూతనందించారు. తంగళ్లపల్లి ఇందిరానగర్ గ్రామానికి చెందిన చెర్ల అంబయ్య, జగదాంబల కూతురు రచనతో పాటు, టెక్స్ టైల్ పార్క్ ఇందిరమ్మ కాలనీకి చెందిన వంగ శ్రీనివాస్, చంద్రకళల కూతురు సౌమ్య వివాహం సందర్భంగా బుధవారం పుస్తె, మట్టెలు. గాజులు, పట్టు చీర అందించి వారికి బాసటగా నిలిచారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, ట్రస్ట్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రాజరాజేశ్వరి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

కరీంనగర్, మార్చి 8 (మనం న్యూస్)ః శ్రీ రాజరాజేశ్వరి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన, మున్సిపల్ మహిళా కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఊకంటి సంపతికుమారి, సభ్యులు సరళ, సంగీత, నరహరి లక్ష్మారెడ్డి, ఆర్ఎస్‌పి.రెడ్డి, విద్యాసాగర్ రెడ్డి, శ్రీనివాస్, నారాయణ రెడ్డి, సన్మాన గ్రహీతలు డాక్టర్ ఎండి.నజియా, ఆశాజ్యోతి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు మమత, కవిత, సరిత, సామాజిక సేవకురాలు అంజలి, 56వడివిజన్ మున్సిపల్ మహిళా కార్మికులను శాలువా, మెమొంటోతో ఘనంగా సన్మానించారు.

ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

గోదావరిఖని,మార్చి08(మనంన్యూస్) అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని విజయమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మహిళ ప్రతిబోత్సవాలను ఘనంగా నిర్వహించారు.గోదావరిఖని మార్కండేయ కాలనీలోని లక్ష్మీ పంక్షన్ హాలలో మహిళా దినోత్సవం పురస్కరించుకొని గత మూడు రోజులుగా నర్వహించబడుతున్న ఆటల పోటీలు, పాటల పోటీలు, నృత్యా పోటీలలో రామగుండం నియోజకవర్గంలోని వేలాది మంది మహిళలు ఎంతో ఉత్సహంగా పాల్గొన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళ ప్రతిబోత్సవాల ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే చందర్ హాజరై మాట్లాడారు. సీఎం కేసీఆర్ మహిళల సంక్షేమ కోసం అనేక విధమైన పథకాలను రూపకల్పన చేస్తున్నారన్నారు. ఇందులో బాగంగానే నేటి మహిళా ఆరోగ్య సంరక్షణ కోసం ఆరోగ్య లక్ష్మీ పథకాన్ని ప్రవేశపెట్టి మహిళల ఆరోగ్యాలకు సంరక్షకుడిగా కేసీఆర్ చరిత్రలో నిలిచారన్నారు. ఆరోగ్యలక్ష్మీ పేరిట 100క్లీనిక్‌లనుఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మహిళలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబ సభ్యులందరూ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ప్రతి మహిళా ఆర్థికంగా ఎదగాలని కాంక్షిస్తూ విజయమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా సాధికారత కేంద్రాలను ఏర్పాటు చేసి కుట్టు శిక్షణ, మగ్గం ఫ్యాషన్ డిజైనర్, భ్యూటీషియన్ కోర్సులను

నిర్వహించడం జరుగుతుందన్నారు.ఇప్పటి వరకు సుమారుగా 5వేల మంది మహిళలు శిక్షణ పొందారని ఆయన పేర్కొన్నారు. శిక్షణ పొందిన మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్‌తో పాటు బ్యాంకులింకేజీ రుణాలను ఇప్పించడం జరిగిందన్నారు. ప్రతి మహిళా ఉన్నతంగా ఆలోచన చేసినప్పుడే కుటుంబం ఉన్నస్థాయికి చేరుకుంటుందని, ప్రతి మహిళా ఆర్థికంగా ఎదుగుతుందని గుర్తు చేశారు.

ఆదర్శ హాస్పిటల్‌లో.. అత్యుత్తమ వైద్య సేవలు అభినందనీయం

కరీంనగర్, మార్చి 8 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఆదర్శ హాస్పిటల్‌లో అత్యుత్తమ సేవలందించడం అభినందనీయమని ఐఎంఎ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బిఎన్.రావు అన్నారు. అన్ని రకాల వైద్యాలను ప్రజలకు అందుబాటులో ఉంచుతూ విశిష్టస్థాయిలో సేవలందిస్తున్నారని ఆస్పత్రి నిర్వాహకులను అభినందించారు. కరీంనగర్ లోని ఆదర్శ హాస్పిటల్ లో నూతనంగా ఉమెన్స్ క్యాన్సర్ క్లినిక్ ను హాస్పిటల్ మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ వంశీ చేతన బృందం, ఆదర్శ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈవో డాక్టర్ కరివేద సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిఎన్. రావు మాట్లాడుతూ ఆదర్శ హాస్పిటల్ లో క్యాన్సర్ కు సంబందించిన అన్ని రకాల అత్యుత్తమ వైద్య సేవలు 24 గంటలు అందుబాటులో ఉంటాయని, వీటిని ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. అన్ని రకాల ఆరోగ్య సేవలు అందించడమే లక్ష్యంగా ఆదర్శ హాస్పిటల్ ముందుకు సాగుతుందన్నారు. ఆస్పత్రిలో క్యాన్సర్ సంబంధించిన సేవలు అందించడం అభినందనీయమన్నారు. ఆదర్శ హాస్పిటల్ మెడికల్ అం

కాలజిస్ట్ డాక్టర్ వంశీ చేతన మాట్లాడుతూ ప్రజలు అన్ని రకాల ఆరోగ్య సమస్యలకు అత్యుత్తమ వైద్య సేవలు అందించడంలో తమ హాస్పిటల్ ముందుంటుందనిన్నారు. జిల్లాలో ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండేందుకు ప్రత్యేకంగా క్యాన్సర్ చికిత్స అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. ఆదర్శ హాస్పిటల్ ను జిల్లాలోనే అత్యుత్తమ ఆస్పత్రిగా నిలపడమే తమ లక్ష్యమని, దానికి సంబంధించిన అన్ని రకాల వసతులను కల్పించినట్లు పేర్కొన్నారు. ఈ నేపధ్యంలోనే ప్రత్యేకంగా ఉమెన్స్ క్యాన్సర్ క్లీనిక్ ను ప్రారంచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా కరీంనగర్ జిల్లా ఎఫ్.ఒ.జి. ఎన్ ఐ అధ్యక్షులు డాక్టర్ పి. చంద్రమతి .ప్రత్యేక ఆహ్వానితులుగా, జిల్లా ఐఎంఎ అధ్యక్షులు డాక్టర్ పి.రామ్ కిరణ్. జిల్లా కార్యదర్శి డాక్టర్ జి.వెంకట్ రెడ్డి, డాక్టర్ మహేష్, డాక్టర్ శ్రీధర్ చెట్ల, డాక్టర్ జాన్సిలక్ష్మి, డాక్టర్ శేష శైలజ, డాక్టర్ మానస తేజస్విని, డాక్టర్ ఆడెపు మానస, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కవితారెడ్డితో పాటు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలుః

ఆదర్శ హాస్పిటల్లో మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ వంశీ చేతన, డాక్టర్ అరుణ్ కటారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వంశి చేతన మాట్లాడుతూ ఒక స్త్రీ అమ్మగా, సోదరిగా, భార్యగా ఎన్నో రకాల శ్రమను పంచుతూ జననం, గమనం, సృష్టికి కర్తవు తానే అయి సమాజంలో గౌరవాన్ని పొందుతుందన్నారు. సమాజంలో స్త్రీ కి ఉన్న గౌరవం సృష్టిలో ఎవరికి లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ సీఈవో డాక్టర్ కరివేద సత్యనారాయణ రెడ్డి, జనరల్ సర్జన్ డాక్టర్ మానస తేజస్విని మెతుకు, గైనకాలజిస్ట్ డాక్టర్ ఆడెపు మానస, పిల్లల వైద్య నిపునులు డాక్టర్ పవిత్ర రెడ్డి, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆల్‌ఫోర్స్‌లో అలరించిన వీడ్కోలు సమావేశం

సుల్తానాబాద్,మార్చి 08 మనం న్యూస్ ః విద్యార్థులు సమాజంలో ఉన్నత లక్ష్యాలు సాధించి ముందంజలో ఉండాలని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన ఆల్‌ఫోర్స్ వ్యాలర్ -2023 వేడుకలు (పదవతరగతి విద్యార్థులు వీడ్కోలు కార్యక్రమం) ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తరగతి గదిలో నేర్చుకున్నటువంటి విషయాలను కేవలం తరగతి గదికే పరిమితం చేయకుండా విశ్లేషణ చేసి సాధన చేసి సమాజంలో అమలుపర చేటట్టుగా కృషిచేసి ఇతరులకు ఆధర్శంగా నిలవాలని సూచించారు. చిన్నతనం నుండి ప్రతి ఒక్కరు కూడా లక్ష్యాల గురించి తెలుసుకోవాలని వాటిని సాధించే పద్ధతులను తెలుసుకొని ఏర్పరచుకున్నటువంటి వాటిని సాధించి మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. నేడు మన భారతదేశంలో ఎంతోమంది విద్యార్థులు కఠోర శ్రమతో,దృఢ నిశ్చయంతో పుస్తకాలను చదువుతూ కొత్త విషయాలను తెలుసుకుంటూ నూతన ఉరవడిని సృష్టిస్తున్నారని గుర్తు చేస్తూ ప్రతి ఒక్క విద్యార్థికి సామర్థ్యం దానికి తోడుగా తెలివి ఉందని,వీటిని ఎవరు కల్పించారని కేవలం వ్యక్తిగత శ్రద్ధతో ఏకాగ్రతతో పొందుతారని అన్నారు. పాఠశాల స్థాయిలో నేర్చుకున్నటువంటి విషయాలు, అందించినటువంటి విద్య భావితరాల మీద ప్రభావం చూపెడుతుందని తెలుపుతూ తెలసుకున్నవంటి విషయానలు సరియైన రీతిలో ఉపాధ్యాయుల మార్గదర్శకమున వారి యొక్క అనుభవాన్ని సద్వినియోగం చేసుకొని ఉపాధ్యాయులకే కాకుండా తల్లిదండ్రులకు కూడా మంచి పేరుని తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. నేటి తరుణంలో చాలామంది విద్యార్థులు అతి చిన్న వయస్సులోనే సంచలనాలకు నాంది పలకడమే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొంది ఎత్తున కర్మాగారాలను స్థాపించి డబ్బులు సంపాధిస్తున్నారని చెప్పారు. విద్యార్థులందరూ కూడా వ్యసనాలకు బానిసలు కాకుండా చక్కటి విద్యను అందించిన ఉపాధ్యాయుల ఆశలకు అనుగుణంగా కృషి చేసి ఘన విజయాలను

వైపు అడుగులు వేయాలని,రాబోయే పరీక్షల్లో జాతీయస్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించి తెలంగాణ రాష్ట్ర కీర్తి పథకాన్ని రెపరెపలాడించాలని అభిలాషించారు. ఉత్తమ విద్యను అందించిన డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి విద్యార్థులు శాలువా,గజమాలతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. తోటి ఉపాధ్యాయులకు కూడా జ్ఞాపకం ప్రధానం చేసి గురుభక్తిని చాటుకున్నారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి ఓ మై ఫ్రెండ్ చదువుదామా మళ్లీ మళ్లీ స్నేహితుడా సెలవా మరి నీకు నృత్యాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

కరీంనగర్ పెద్దపల్లి

మహిళలకు మంచి విద్యను అందిస్తే చైతన్యంతో కుటుంబం, సమాజం బాగుపడుతాయి

పెద్దపల్లి,మార్చి 8 (మనం ప్రతినిధి) మహిళలు లేకుండా సృష్టి లేదని, మనందరికి జన్మనిచ్చే అమ్మకు, మహిళలకు మంచి విద్యను అందిస్తే చైతన్యంతో కుటుంబం, సమాజం బాగుపడుతాయని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక నందన గార్డెన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, మున్సిపల్ చైర్మన్ దాసరి మమతారెడ్డి, మహిళా కమీషన్ సభ్యులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ వివిధ రంగాలలో మహిళలు సాధించిన విజయాను గుర్తు చేస్తూ, మహిళల విజయాలు సెలబ్రేట్ చేసుకోవడానికి ప్రతి ఏటా మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటామని తెలిపారు. 115ఏళ్ల పైగా సుదీర్ఘ పోరాట ఫలితంగా ప్రస్తుత సమాజంలో కొంత వరకు మహిళలకు అవకాశాలు లభిస్తున్నాయని, ఇప్పటికి మహిళల పట్ల వివక్ష ఉండటం దురదృష్టకరమని పేర్కొన్నారు. విద్యద్వారా మహిళా అభ్యున్నతి, అభివృద్ధి సాధ్యమవుతుందని భావించి మహానీయురాలు సావిత్రి భాయిపూలే మహిళలకు ప్రత్యేక పాఠశాలలు ప్రారంభించారని, విద్యతో సామాజికంగా, ఆర్థికంగా మంచి స్థానానికి చేరుకోవచ్చని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి తెలిపారు. మహిళలను గౌరవించడం మన బాధ్యతని, ప్రతి పనిలో తను భాగస్వామిగా ఉండి కుటుంబాన్ని ధైర్యంగా నడిపించే మహిళలు సామజంలో సగభాగమని, జీవితాంతం అలసట లేకుండా ఉన్న మహిళల సంక్షేమం, వారి ఆరోగ్యం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి కార్యక్రమాలను చేపడుతుందని తెలిపారు. స్థానిక సంస్థ అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, మహిళా హక్కులు గురించి, చట్టాల గురించి అవగాహన కల్గి ఉండాలని, వివిధ రంగాలలో కృషి చేసిన మమిళలకు సన్మానించడం జరిగిందన్నారు. మహిళల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహానీయులను స్మరించుకోవాలని, భవిష్యత్తులో ఆర్థికంగా సామాజికంగా సమానత్వ దిశగా కృషి చేయాలని తెలిపారు. అనంతరం జిల్లాలో పనిచేస్తున్న 126మంది మహిళలకు సన్మానించారు. ఈకార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి రౌఫ్‌ఖాన్, జిల్లా విద్యాధికారి మాధవి, జిల్లా గ్రామీణాధికారి శ్రీధర్, బిసి వెల్ఫేర్ అధికారి రంగారెడ్డి, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల తల్లులకు ముగ్గుల పోటీలు

ఇల్లంతకుంట, మార్చి 8 (మనం న్యూస్)ః అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని పెద్ద లింగాపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థుల తల్లులకు బుధవారం ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోటీల్లో పాల్గొన్న మహిళలకు బహుమతులు అందించారు. మహిళా దినోత్సవం సందర్భంగా మధ్యాహ్న భోజన నిర్వాహకురాలిను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, విద్యా కమిటీ చైర్మన్ గన్నేరం నర్సయ్య, వైస్ చైర్మన్ ఉత్కం శ్రీనిధి, ఉపాధ్యాయులు రామలింగారెడ్డి, శ్రీనివాస్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సోమన్న గుట్ట ఘాట్ రోడ్డుకు రూ.పది కోట్లు విడుదల

మల్లాపూర్, మార్చి 8 (మనం న్యూస్)ః మండల కేంద్రంలోని సోమన్న గుట్ట దేవాలయ ఘాట్ రోడ్డుకు 10 కోట్ల రూపాయల నిధులు విడుదలైనట్లు ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని దేవాలయాలను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో నిధులు అందిస్తోన్నట్లు తెలిపారు. ఇప్పటికే యాదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం, కొమురవెల్లి మల్లన్న దేవాలయం ప్రభుత్వ నిధులతో అభివృద్ధి చేశారన్నారు. ఘాటు రోడ్డు పనులు వెంటనే ప్రారంభించి పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. తెలంగాణ ప్రభుత్వంలో కోరుట్ల నియోజకవర్గం అభివృద్ధి పనులకు, సంక్షేమ పథకాల అమలులో ముందు వరుసలో ఉందన్నారు.

ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

శంకరపట్నం, మార్చి 8 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రంలో బుధవారం ముదిరాజ్ మహాసభ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె స్వరూప ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకు కట్ చేసి, పండ్లు పంపిణీ చేసి, ఆటపాటలతో మహిళలందరూ వేడుకలు నిర్వహించుకున్నారు. అనంతరం పల్లె స్వరూప మాట్లాడుతూ మహిళలు గొప్పగా సమాజంలో ఎదగాలన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని అప్పుడే మహిళలు చైతన్యం వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శారద, లక్ష్మి, సునీత, లత, రాజేశ్వరి, రమ్య, పద్మ, రాధిక, రేణుక, సుష్మ మహిళలు పాల్గొన్నారు.

సరస్వతి శిశు మందిర్‌లో ఘనంగా మాతృ పాద పూజ

జమ్మికుంట, మార్చి 8 (మనం న్యూస్)ః అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలలో బుధవారం మాతృ పాద పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 40 మంది మాతృమూర్తులు పాల్గొనగా, వారికి పిల్లలు పాదపూజ చేసి తల్లుల ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం మాతృమూర్తులకు మన సంస్కృతి సంప్రదాయాలు పండుగల పైన క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ క్విజ్ లో భారత్ మాత, సరస్వతి మాత, రుద్రమదేవి, భూమాతలుగా నాలుగు టీంలను ఏర్పాటు చేసి మాతలందరూ కూడా ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చిట్టి రెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సమాజంలో మహిళల యొక్క పాత్ర ఎంతో ఉన్నతమైందన్నారు. సమితి కార్యదర్శి ఆకుల రాజేందర్, ఉపాధ్యక్షులు గుండా తిరుపతయ్య, ప్రబంధకారిని కార్యదర్శి దాసరి రవీందర్, సభ్యులు గర్రెపల్లి నిరుపారాణి, ప్రధానాచార్యులు గుడికందుల సుదర్శన్, ఆచార్యులు, పోషకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ — నారాయణపేట-వనపర్తి

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

మహబూబ్‌నగర్, మార్చి 8, మనం న్యూస్: అంతర్జాతీయ మహిళా దినోత్సవమును ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మహబూబ్‌నగర్ (సన్నిధి) అనాథ ఆశ్రమ ఆవాస కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంవీఎస్ డిగ్రీ కళాశాల అధ్యాపకులు అర్చన, దీప్తి, ప్రశాంతి, మరియు శ్రీలతల అనాధాశ్రమ విద్యార్థులకు అవసరమైన నిత్యవసర కాస్మోటిక్, స్టేషనరీ వస్తువులు మరియు పండ్లను పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ లయన్ నటరాజ్ అధ్యాపకులను మరియు అనాదాశ్రమ సిబ్బంది (మహిళలను) సన్మానించడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి జగపతిరావు మాట్లాడుతూ యువ అధ్యాపకులు సామాజిక సేవలో ముందుండి మహిళ అభ్యుదయానికి దోహదపడాలని కోరారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ కో-శాధికారి శ్రీ జగపతి రావు, వై సి కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎం విజయ్ కుమార్, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అమ్ము స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో మహిళా దినోత్సవ వేడుకలు

కరీంనగర్ కలెక్టరేట్, మార్చి 8 (మనం న్యూస్)ః అమ్ము స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ పి.సుజాత రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక వీరబ్రహ్మేంద్రస్వామి అనాథ ఆశ్రమంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆశ్రమంలో వృద్ధులకు వంట చేస్తూ, వారిని సొంత వ్యక్తుల్లా చూసుకుంటోన్న ఆస్రా సుల్తానా అనే మహిళను ఘనంగా సత్కరించారు. తదనంతరం నగరంలోని జ్యోతినగర్ పరిధిలో విధులు నిర్వహిస్తోన్న మున్సిపల్ మహిళ కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సుజాత రెడ్డి మాట్లాడుతూ మానవ జీవితంలో మహిళ పాత్ర, ప్రాధాన్యత వెలకట్టలేనిదన్నారు. ప్రస్తుత సమాజంలో ఇంటిని నడిపించడమే కాదు, దేశాన్ని, ప్రపంచాన్ని సైతం ప్రభావితం చేయగలమని ఎందో మహిళలు చాటి చెబుతున్నారన్నారు. మున్సిపల్ కార్మికులు చేస్తున్న సేవలు వెలకట్టలేనివని, అందులో మహిళా కార్మికులు చేస్తోన్న కృషి అభినందనీయమన్నారు. కరీంనగర్‌ను స్వచ్ఛభారత్ లో ముందుంచడానికి పారిశుధ్య కార్మికులు చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరూ అభినందించాలన్నారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

సుల్తానాబాద్,మార్చి 08 మనం న్యూస్ ః అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం సుల్తానాబాద్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్‌పర్సన్ బుర్ర మౌనిక శ్రీనివాస్‌గౌడ్ కేక్ కట్ చేసి సీట్లు పంపిణీ చేసి మహిళ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ బుర్ర శ్రీనివాస్,మహిళ డైరెక్టర్ కల్లేపల్లి రజని లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బుర్ర మౌనిక మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వంలో మహిళలకు అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడుస్తున్నారని,మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ అన్నెడి మహిపాల్ రెడ్డి,డైరెక్టర్లు పొన్నం చంద్రయ్యగౌడ్,గరిగంటి కుమార్‌బాబు,ఒజ్జ సంపత్,బోయిని ముత్యాలు,వడ్కాపురం ఆంజనేయులు, మార్కెట్ కార్యదర్శి సతీష్ కుమార్,సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళా దినోత్సవ వేడుకలు

సుల్తానాబాద్,మార్చి 08 మనం న్యూస్ ః మహిళలు అన్ని రంగాలలో రాణించాలని కేసీఆర్ సేవాదళం జిల్లా అధ్యక్షుడు దండే వెంకన్న పటేల్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యురాలు సూపర్డెంట్ రమ,సిబ్బందితో కేక్ కట్ చేయించి స్వీట్లు పంపిణీ చేసి వారిని ఘనంగా శాలువాతో సన్మానించి మహిళా దినోత్సవ వేడుకలను జరిపి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో ముందుండాలని, యంత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్రా దేవతా అని ఎక్కడైతే స్త్రీలను పూజిస్తారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని పురాణాల్లో చెప్పబడిందని,స్త్రీ లేనిదే సృష్టి లేదని అన్నారు. ఆదరించే అమ్మ అని పిలిపించుకునే అంత గొప్పతనం స్త్రీ జన్మదని ఆచరణలో తెచ్చిపెట్టిందని మానవత్వాన్ని ప్రపంచమంతా చాటిందన్నారు. ఈ కార్యక్రమంలో కేసీఆర్ సేవాదరం జిల్లా ప్రధాన కార్యదర్శి చాతల కాంతయ్య,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బొద్దుల సాయినాథ్,దాసరి సంపత్,వైద్యురాలు సునీత,తనుజ ,సిబ్బంది మధు చౌదరి,ఝాన్సీ,రాధిక,తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి

ముత్తారం,మార్చి 08 మనం న్యూస్ ః మహిళలు ప్రతి పనులలో ఆత్మవిశ్వాసలతో ముందుకు సాగాలని అప్పుడే విజయం సాధిస్తారని ముత్తారం ఎంపీపీ జక్కుల ముత్తయ్య పటేల్ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం నిర్వహించిన మహిళ దినోత్సవ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు పప్పు స్వరూప ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో ఎంపీపీ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎంపీపీ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకొస్తే అన్ని రంగాల్లో రాణించడానికి అవకాశం ఉంటుందని, మహిళల విజయం వెనకాల కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఉంటుందని,మహిళల భద్రత కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీటీంలను ఏర్పాటు చేసిందని వెల్లడించారు.మహిలా కమిషన్ ద్వారా మహిళలకు రక్షణ కల్పించడం కోసం 181 హెల్ప్‌లైన్ ఏర్పాటు చేశారని,ప్రతి మహిళ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.అనంతరం మహిళ మండల అధ్యక్షురాలు స్వరూప మాట్లాడుతూ ముఖ పరిచయాలు లేని వ్యక్తులకు తమ వ్యక్తిగత వివరాలను పంపించవద్దని సూచించారు. ప్రతి ముగ్గురు మహిళలలో ఒక మహిళ వేధింపులకు గురవుతున్నారని తెలిపారు.

ఇంటర్, పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

మహబూబ్‌నగర్, మార్చి 8, మనం న్యూస్: ఈనెల 15 నుండి ఏప్రిల్ 4 వరకు జిల్లాలో నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పబ్లిక్ పరీక్షలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్ ఆదేశించారు. బుధవారం అయన తన క్యాంపు కార్యాలయంలో ఇంటర్మీడియట్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షల ఏర్పాట్ల విషయమై సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఇంటర్ పరీక్షలు మార్చి 15 నుండి ఏప్రిల్ 4 వరకు నిర్వహించడం జరుగుతున్నదని, ఇందుకుగాను జిల్లాలో 32 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం 10802 మంది విద్యార్థులు, రెండవ సంవత్సరం 9422 మంది విద్యార్థులు మొత్తం 20వేల 224 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయని ఆయన పేర్కొన్నారు. పదవ తరగతి పరీక్షలు ఏప్రిల్ 3 నుండి 13వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని, ఇందుకుగాను జిల్లాలో 59 రెగ్యులర్ పరీక్ష కేంద్రాలు ,1 ప్రైవేట్ కేంద్రం మొత్తం 60 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. 12,561 మంది రెగ్యులర్ విద్యార్థులు, 268 మంది ప్రైవేట్ విద్యార్థులు, మొత్తం 12,829 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరుకానున్నట్లు కలెక్టర్ వెల్లడించారు .పదవ తరగతి పరీక్షలు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.45 వరకు ఉంటాయని తెలిపారు. ఇంటర్, పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ,ఎలాంటి మాల్ ప్రాక్టీస్ జరగకుండా చూసుకోవాలని, ప్రభుత్వ ఆదేశాలను తూ.చా తప్పకుండా పాటించాలని ఆయన అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా పరీక్షల నిర్వహణలో ఇంటర్మీడియట్, పదవ తరగతి బోర్డు ఆదేశాల మేరకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, విద్యార్థులు పరీక్షల ఒత్తిడిలో ఉంటారని ,అందువల్ల వారికి అవసరమైన ఏర్పాట్లన్నీ చేయాలన్నారు. ఆర్టీసీ ద్వారా ఆదనపు బస్సులను నడపాలని ,సకాలంలో బస్సులు నడిపేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఏఎన్ఎం, మెడికల్ అధికారులతో పాటు పారామెడికల్ సిబ్బంది, అవసరమైన మందులతో ఫస్ట్ ఎయిడ్ ఏర్పాటు చేయాల్సిందిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణను ఆదేశించారు. అన్ని పరీక్ష తాగునీరు, నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రశ్నాపత్రాలను స్పీడ్ పోస్టు ద్వారా పంపించేందుకు పోస్టల్ శాఖ చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షలు నిర్వహించే రోజులలో 144 సెక్షన్ విధించడంతోపాటు, జిరాక్స్ కేంద్రాలు మూసి ఉంచేలా ఉత్తర్వులు జారీ చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. పోలీస్ శాఖ తరపున అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయాల్సిందిగా పోలీసు అధికారులతో కోరారు. ఇంటర్ పరీక్షలతో పాటు, పదో తరగతి పరీక్షలకు ప్లేయింగ్ స్క్వాడ్ సిట్టింగ్ స్క్వాడ్ లను ఏర్పాటు చేయడం జరుగుతుందని, దీంతోపాటు జిల్లా, మండల స్థాయి అధికారులను ప్రత్యేకంగా ప్రతి కేంద్రానికి ఒకరి చొప్పున నియమించడం జరుగుతుందని, వీరు సంబంధిత పరీక్ష కేంద్రంలోనే ఉంటారని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, డీఈవో యాదయ్య, సంబంధిత శాఖల జిల్లా అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

మీ కోసం పనిచేసే వారెవరో... మిమ్ములను వాడుకునే వారెవరో ఉపాధ్యాయులు గుర్తించాలి

మహబూబ్ నగర్, మార్చి 8, మనం న్యూస్: ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ ఉపాధ్యాయ శాసన మండలి ఎంఎల్‌సి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన, ఉపాధ్యాయుల శ్రేయస్సు కోసం నిరంతరం పోరాడుతున్న గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ప్రశ్నించే గొంతుకను శాసనమండలికి ఎమ్మెల్సీగా పంపగలరని టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ ఉపాధ్యాయులను కోరడం జరిగింది. బుధవారం ఉదయం జిల్లా కేంద్రంలోని డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు ఉపాధ్యాయునిగా పనిచేసి, ఉపాధ్యాయుల కష్టాలు తెలిసిన గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి 16 సంవత్సరాలు ముందే తన పదవికి రాజీనామా చేసి ఉపాధ్యాయుల శ్రేయస్సు కోసం టి పి ఆర్ టి యు అధ్యక్షునిగా నిరంతరం పోరాడుతున్నాడని సంవత్సరాలుగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలుపొందిన వారు ఉపాధ్యాయుల కోసం ఏం చేశారో ఉపాధ్యాయులు గమనించాలని అనునిత్యం ఉపాధ్యాయ మేలుకై వారి గొంతుకై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న హర్షవర్ధన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని వినోద్ కుమార్ ఉపాధ్యాయులను కోరారు. 371 జీవోని అత్యంత ప్రాధాన్యత గల సమస్యగా గుర్తించిన వ్యక్తిగా ప్రారంభం నుంచి ఆ జీవోను వ్యతిరేకిస్తూ 317 జీవో వల్ల నష్టపోయిన ఉపాధ్యాయుల న్యాయం కోసం హర్షవర్ధన్ రెడ్డి పోరాడుతున్నాడని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 317 జీవోను రద్దు చేస్తామని, తెలంగాణ వాదమే స్థానికత కావున స్థానికత కోల్పోయిన వారికి మళ్ళీ స్థానికత కల్పిస్తామని వినోద్ కుమార్ తెలియజేశారు. పీఆర్‌సీలు, డీఏలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి సకాలంలో చెల్లిస్తామని, విద్యా వ్యవస్థను అభివృద్ధి చేస్తామని ఆయన అన్నారు. ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టే వ్యక్తిని, విద్యారంగం పటిష్టతతో పాటు ప్రతి పాఠశాల కళాశాల నిధుల లేమితో ఉన్న ప్రస్తుత తరుణాన్ని అధిగమించి ప్రతి బడ్జెట్లో నిధెఉలు కేటాయించేటట్టు చేయడమే కాకుండా సాధించే సత్తా గల గాల్‌రెడ్డి హర్షవర్ధన్ రెడ్డికి మార్చి 13న జరిగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, జిల్లా కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బెనహర్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జనరల్ దవాఖానలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

మహబూబ్‌నగర్, మార్చి 8, మనం న్యూస్: మహబూబ్‌నగర్ జిల్లాలోని ప్రభుత్వ జనరల్ దవాఖానలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు అస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాం కిషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జడ్పీ చైర్మన్, స్వర్ణ సుధాకర్ ముఖ్యఅతిథిగా మరియు తెలంగాణ రాష్ట్ర మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ కుమార్తె శ్రిహిత ప్రత్యేకఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ డి రాం కిషన్ అతిథులను శాలువా మరియు పుష్పగుచ్చాలతో సత్కరించారు. అనంతరం కేక్ కట్టింగ్ నిర్వహించి మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవంని పురస్కరించుకొని గత మూడు రోజులుగా అనగా 06.03.2023 నుండి 08.03.2023 వరకు డాక్టర్ రాధా- ప్రొఫెసర్ హెచ్‌వోడీ అధ్యక్షతన డాక్టర్ రమాదేవి - ప్రొఫెసర్ అండ్ హెచ్‌వోడీ, శోభారాణి - అసిస్టెంట్ డైరెక్టర్, స్వరాజ్యలక్ష్మి - ప్రిన్సిపల్ ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, అల్బీన - నర్సింగ్ సూపరింటెండెంట్ తో కూడిన కమిటీని ఏర్పరిచి అనేక ఆటల పోటీలు మరియు సాంస్కృతిక విజయవంతంగా నిర్వహించారు. ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో విజయం సాధించిన ఆస్పత్రి సిబ్బందికి ప్రశంసా పత్రాలు, షిల్డ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ కిషన్ మాట్లాడుతూ మహిళలు వారి జీవితంలో తల్లిగా, అక్క లేదా చెల్లిగా, భార్యగా, బిడ్డగా పోషించే పాత్రలు చాలా గొప్పవని కొనియాడారు. అలాగే రాజ్యాధికారంలో మహిళలకు సమానత్వం రావాలంటే మహిళలు వారి హక్కులపై పోరాడాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ డి ఎస్ మెంబర్స్ లక్ష్మి, శ్రీ సత్యం యాదవ్, డిప్యూటీ సూపరంటెండెంట్ డా.జీవన్, ఆర్ఎంవోలు- డా. సిరజుద్దిన్, డా. వకుల, డా. శ్వేత, డా. హైమావతి, నర్సింగ్ సూపరింటెండెంట్ శాంత బాయ్, సీహెచ్‌వో- రాములు నాయక్, ఎంపీహెచ్ఎస్- వెంకటేష్, నర్సింగ్ కళాశాల సిబ్బంది, ఆసుపత్రి నర్సింగ్ సిబ్బంది, సిబ్బంది మొదలైనవారు పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్ — గద్వాల-కల్వకుర్తి

రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

మహబూబ్‌నగర్, మార్చి 8, మనం న్యూస్: మహబూబ్‌నగర్‌లో జరిగిన మహిళా దినోత్సవ కార్యక్రమాలకు పాలమూరు యూనివర్సిటీ రిజిస్ట్రర్ శ్రీమతి గిరిజా, ఏ డి ఫిషరీస్ రాధ రోహిణి, అలాగే రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ నటరాజన్, మహబూబ్ నగర్ రీజినల్ మేనేజర్ శ్రీదేవి, డిప్యూటీ ఆర్ ఎమ్ (ఓ) డిప్యూటీ ఆర్ ఎం (ఎం) డిపో మేనేజర్ సుజాత, డిపో ఉద్యోగులు సూపెర్వైసార్లు తదితరులు పాల్గొన్నారు. తదనందరం ఆర్ టి సి ని ఆదరిస్తున్న ప్రయాణికులకు సన్మానం చేయడం జరిగింది. అలాగే ఉత్తమ మహిళా కండెక్టర్లకి ప్రశంస పత్రాలు ఇవ్వడం జరిగింది. రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ నటరాజన్ బస్టాండ్ స్వీపర్లకు శానిటైజషన్ కిట్స్ మరియు బ్లాంకెట్స్ ఇవ్వడం జరిగింది. మహిళా ఉద్యోగులందరు ఉదయం జరిగిన రంగోలి మరియు తదితర ఆటల పోటీల్లో పాల్గొనడం జరిగింది.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

మంథని,మార్చి 08 మనం న్యూస్ ః మంథని మండలంలోని చిన్న ఓదాల గ్రామపంచాయతీ సర్పంచ్ ఎడ్ల పద్మ-బాపు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం ప్రత్యేక మహిళా సభ ఏర్పాటు చేసి మహిళలకు,వార్డు సభ్యులకు శాలువాతో సన్మానించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ మహిళలు అన్ని విధాలుగా ముందడుగు వేసి ప్రజలకు సేవ చేసే అదృష్టం పొందాలని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళా ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు,ఉపసర్పంచ్ మోత్కు సంతోష్,వార్డ్ సభ్యులు వేముల రాజేందర్,కల్లేపల్లి సమ్మక్క,భాషవేని సుగుణ, గువ్వల కవిత,కటుకు రమాదేవి,కో ఆప్షన్ సభ్యురాలు కొండ సరోజన,పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్,అంగన్వాడీ టీచర్లు దాసరి పరిపూర్ణ,దువ్వాసి శారద, ఆశా వర్కర్లు మంథని సునీత,ఫీల్డ్ అసిస్టెంట్ పల్లె స్వప్న తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో పెట్టుబడులకు ఆహ్వానం

ధర్మపురి,మార్చి 08 మనం న్యూస్ ః జగిత్యాల జిల్లా ధర్మపురి శాసనసభ్యులు సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలంగాణ రాష్ట్రంలో అమెరికా ప్రవాసులకు పెట్టుబడులకు ఆహ్వానం అందించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఎన్నో సవాళ్లు ఎదురవుతున్నాయని వాటిని అధిగమించడానికి కృషి చేస్తున్నామని ఈ క్రమంలో ఇండియాలోని తెలంగాణ రాష్ట్రంలో భాగస్వాములు అయితే చాలా సంతోషిస్తామని పారిశ్రామిక అభివృద్ధి పెట్టుబడులకు సుస్థిరత విషయాల్లో తెలంగాణ చాంపిచన్గా నిలుస్తుంది అన్నారు. తెలంగాణ స్వర్గధామంగా ఉందని ఈ సందర్భంగా ఉందని ఈ సందర్భంగా మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. కేంద్ర భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ కేవలం దిగుమతుల కోసమే రాష్ట్రంలో సుంకం 49 శాతం తగ్గించే దిశగా నడుస్తుందని సేల్స్ సర్వీస్ ఛార్జింగ్ సుదపాయాల కోసం ఇండియాలో గణనీయంగా పెట్టుబడులకు స్వాగతిస్తున్నామని తెలిపారు.

మహిళలు అధికారికంగా రాణించాలి

ధర్మపురి,మార్చి 08 మనం న్యూస్ ః బుధవారం మహిళ దినోత్సవ వేడుకల్ని పురస్కరించుకొని ఘనంగా నిర్వహించుకున్నారు. రేణికుంట లావణ్య గృహం జక్కు పద్మ 11వ కౌన్సిలర్ సభ్యురాలను సన్మానించారు. మహిళలందరూ కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అలాగే ఇటీవల వైశ్య సంఘం మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలుగా ఎన్నికైన జక్కు పద్మను మహిళలందరూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ గ్రూప్‌ల సభ్యులు పాల్గొన్నారు.

మంథని ఆర్డీవో ఆఫీస్ ముందు చందనపూర్ ఎస్సీకాలనీ భూనిర్వాసితుల ధర్నా

రామగిరి,మార్చి 08 మనం న్యూస్ ః సింగరేణి ప్రభావిత గ్రామమైన రామగిరి మండలం చందనాపూర్ ఎస్సీకాలనీ నిర్వాసితులకు పూర్తిస్థాయి పరిహారం చెల్లించడంలో కాలయాపన చేస్తూ ఊరు ఖాళీ చేయమంటున్నారని చందనాపూర్ ఎస్సీకాలనీ నిర్వాసితులు మంథని ఆర్డీవో ఆఫీసు ఎదుట బుధవారం ధర్నా చేసి ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ మంథని ఆర్డీవోకు వినతిపత్రం అందించారు. సింగరేణి ప్రభావిత గ్రామమైన చందనాపూర్ ఎస్సీకాలనీ 2008 లో సింగరేణి సంస్థ స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. అప్పటి నుండి తమ ఇంటి స్థలాల పరిహారం పూర్తి మొత్తంలో చెల్లించలేదని, అలాగే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీల విషయంలో అనేక మంది పేర్లు మిస్ అయ్యాయని తెలిపారు. సర్వం కోల్పోయిన తమకు పూర్తి స్థాయిలో నష్టపరిహారం చెల్లించకుండా ఊరిని స్వాధీనం చేసుకోవాలని చూస్తున్నారని, ఎస్సీకాలనీకి విద్యుత్,నీటి సదుపాయాలు నిలిపివేస్తామని సింగరేణి అధికారులు హెచ్చరిస్తున్నాట్లు వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు పూర్తిస్థాయిలో పరిహరంతో పాటు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలో మిస్ అయిన పేర్లను పరిశీలించి ఇంటి అడుగు స్థలానికి బదులుగా బిట్టువల్లి ఆర్అండ్ఆర్ కాలనీలో కుటుంబానికి ఒక ప్లాట్ చొప్పున ఇప్పించాలని,అలాగే 18 ఏండ్లు నిండిన యువతి,యువకులకు అక్కేపల్లి,రచ్చపల్లి,అడ్రియాల,లధ్నాపూర్ గ్రామాలకు ఇచ్చినట్లుగానే ఎక్స్‌గ్రేషియా ఇప్పించాలని కోరారు. కాలనీ ఏర్పాటుకు ఒకే చోట స్థలం కొనుగోలు చేశామని,ఆ స్థలానికి అతి సమీపంలో వాగు ఉండటం మూలంగా వర్షాకాలంలో ఆ స్థలం నీట మునుగుతుందని, ఆ స్థలానికి ఆర్ అండ్ బీ రోడ్డుకు సమానంగా మట్టి పోయించాలని,అలాగే విద్యుద్,నీటి సాదుపాయం కల్పించాలని వారు కోరారు. ఈ సదుపాయలు కల్పించిన వెంటనే కాలనీ ఖాళీ చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఆర్డీఓకు వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసరి శంకర్,మాజీ ఎంపీటీసీ ఎలువాక ఓదెలు,మాజీ ఉపసర్పంచ్ కొండ శ్రీనివాస్,వార్డు సభ్యులు రాజు, సంతోష్,గ్రామస్థులు చంద్రయ్య, సునీత,రాజేశ్వరి,కనకమ్మతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

భద్రాచలం, మార్చి 8 (మనం న్యూస్): అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా భద్రాచలం పట్టణంలో స్థానిక సిపిఐ కార్యాలయం నందు మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని మహిళా సమాఖ్య సీనియర్ నాయకురాలు పడిసిరి పూలమ్మ అధ్యక్షత నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళా సమాఖ్య డివిజన్ కార్యదర్శి మువ్వ రామలక్ష్మి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతున్నారని మహిళలపై ప్రభుత్వాల చిన్న చూపు మాని చట్టసభల్లో 33% రిజర్వేషన్ కల్పించాలని శ్రమ దోపిడీకి వివక్షతకు వ్యతిరేకంగా మహిళ లోకం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అనంతరం మహిళా న్యాయవాది దాట్ల సంధ్య మాట్లాడుతూ మహిళలందరూ ఐక్యంగా ఉండాలని చట్టాలపై అవగాహన తెచ్చుకోవాలని అన్నారు అన్ని రంగాల్లోనూ మహిళలు రాణించాలని మహిళల కోసం అనేక హక్కులు రాజ్యాంగంలో కల్పించి ఉన్నాయని హక్కులు అమలు చేయడంలో పాలకులు వైఫల్యం చెందుతున్నారని దేశంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు కళాశాలలో విద్యార్థినిలపై జరుగుతున్న ర్యాగింగ్ లను ప్రభుత్వాలు ముక్కుపాదంతో అణిచి మహిళలకు రక్షణ కల్పించాలని మహిళా దినోత్సవం స్ఫూర్తితో మహిళలోకం మరింత ముందుకు పోవాలని ఆకాంక్షించారు. అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని మహిళలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య నాయకులు డేగల వెంకటమ్మ, కట్ట అమ్మాజీ, బైరు వరలక్ష్మి, సుశీలమ్మ, కాపుల ఉషారాణి, ఇమ్మంది భవాని, సరోజినీ, రమాదేవి, పుష్ప, చంద్రకళ, రమణమ్మ, మంజుల, సావిత్రి, సునీత పాల్గొన్నారు.

కారేపల్లిలో....

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం కారేపల్లిలొని బిఆర్ఎస్ మండల కార్యాలయంలొ ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా వైరా శాసన సభ్యులు లావుడ్యా రాములు నాయక్ సతీమణి రాంబాయమ్మ, కుమార్తెలు జయశ్రీ, ఝాన్సీలు హాజరైయ్యారు. మండల పార్టీ అధ్యక్షుడు పెద్దబోయి ఉమాశంకర్ వారికి సాదర స్వాగతం పలికారు. అనంతరం ఉమాశంకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలొ వారు మాట్లాడుతూ కారేపల్లిలొ అనుకోకుండా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించడం, వాటికి తాము హాజరు కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అతి తక్కువ సమయంలొ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఉమాశంకర్‌ను అభినందించారు. వైరా శాసన సభ్యుడిగా రాములు నాయక్ ఉన్నారు అంటే నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న మహిళా అబిమానమే కారణమన్నారు. నేటి ఆధునిక సమాజంలొ మహిళలు అన్ని రంగాలలొ పురుషులతొ సమానంగా ఉన్నారన్నారు. మండల బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు బాణోత్ పద్మావతి మాట్లాడుతూ మహిళల గురించి ఆలోచించిన ఎకైక ప్రభుత్వం బిఆర్ఎస్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలొ అమలౌతున్న అధిక శాతం సంక్షేమ పథకాలు మహిళల కోసం రూపొందించినవే అన్నారు. రాబోయే కాలంలొ మహిళలు చట్టసభలలొ సైతం సగభాగం ప్రాతినిధ్యం వహించాలన్నారు. ఈ కార్యక్రమంలొ వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాస్‌రావు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాస్‌రావు, డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య, మర్సకట్ల రోశయ్య, సర్పంచ్ గుగులోత్ పద్మామంగ్యా, ఎంపిటిసి ధారావత్ పాండ్యా నాయక్, నాయకులు ఆంగోత్ మత్రు, తొగరు శ్రీను ఆదెర్ల రామారావు, జాలా సాంబ, చీకుర్తి రవీందర్, బిఆర్ఎస్ మహిళా నాయకులు పప్పుల నిర్మల, తోటకూరి శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

మణుగూరులో దానధర్మ ట్రస్ట్ నిర్వాకురాలు గంట రాధా ఆధ్వర్యంలో .....

దానధర్మ ట్రస్ట్ నిర్వాకురాలు గంట రాధా సేవలు మరింత విస్తరించాలని మణుగూరు పట్టణ పుర ప్రముఖులు కొనియాడారు అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని అన్నారం గ్రామంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు లైన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ పిల్లారి శెట్టి హరిబాబు కంజు చంద్రమోహన్ కుడితిపూడి వెంకటేశ్వరరావు గంట రమేష్ సర్పంచ్ బట్ట సత్య నారాయణ ప్రముఖ లాయరు కందిమల్ల నరసింహా రావు డాక్టర్ శశిధర్ పూజారి చందు దామల్ల వెంకన్న పాల్గొని మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థ ద్వారా గంటా రాధా సేవలు మరువలేని అన్నారు గోదావరి వరద సమయంలో ప్రమాదాన్ని సైతం లెక్కచేయకుండా ఆహారాన్ని పంచిన మహిళ అన్నారు కులాలు మతాలకతీతంగా సామూహిక వివాహాలు నిర్వహించిన మహిళ ఘంటారాదని ప్రశంసించారు దానధర్మ ట్రస్ట్ నిర్వహణలో ముందుండే శ్రామిక మహిళలు ఘంటా రజిని జెట్టి సరోజిని సొంత పూరి మంగా గంట మంజుల గంట సంధ్య శ్యామల నర్సమ్మ లక్ష్మి హైమావతి రమాదేవి తదితరులు ఘనంగా సన్మానించారు అనంతరం దానధర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన నిర్వహించారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పట్టణ ప్రముఖులు మహిళలు వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

దమ్మపేటలో....

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని దమ్మపేట జాతీయ మహిళా సమాఖ్య దమ్మపేట మండల సమితి ఆధ్వర్యంలో పువ్వాడ మోడల్ కాలనీలో విప్లవ నగరలో ఘనంగా నిర్వహించినారు ఈ సందర్భంగా మహిళా సమాఖ్య కార్యదర్శి జానీ బేగం బుల్లెమ్మ మాట్లాడుతూ మహిళా సమైక్య జాతీయ దినోత్సవం జరుపుకున్నారు. కానీ కేంద్ర ప్రభుత్వానికి గాని రాష్ట్ర ప్రభుత్వాలకి గాని మహిళలపై చిత్త శుద్ధి లేదని మహిళలు అన్ని రంగాల్లో ఈరోజు ఉన్నా కానీ మహిళలను అణా గ తొక్కాలని మహిళలను మగవాడి బానిసగా విలాసవంతమైన వస్తువుగా చూస్తున్నారే తప్ప వాళ్లకి ఉన్న హక్కులను ఈ ప్రభుత్వాలు గానీ ఈ పాలకులు గాని ఎప్పుడూ అమలు చేస్తారని వారన్నారు. అలాగే మహిళలు ఈరోజున సాహసవంతులైన ఉద్యోగాల్లో రాణిస్తున్నారని కానీ ఏదో ఒక చోట మహిళలపై అగస్యాలు జరుగుతున్నాయని వాటిని అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం గానీ రాష్ట్ర ప్రభుత్వం గానీ విఫలమైందని సట్టా సభల్లో అన్ని రంగాల్లో మహిళలకు 50% హక్కు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాన్ బి నక్క నాగమణి సత్యవతి మాణిక్యమ్మ కృష్ణవేణి లక్ష్మి సరోజిని శాంతి తదితరులు పాల్గొన్నారు

మణుగూరు సింగరేణి ఆధ్వర్యంలో .....

అంతర్జాతీయ మహిళా దినోత్సవ స్ఫూర్తితో మహిళలు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఏరియా జిఎం దుర్గం రామచందర్ అన్నారు. మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏరియా సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో బుధవారం నాడు ఇల్లందు క్లబ్ లో జరిగిన వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు అమ్మ అనే పదం చాలా పవిత్రమైనదనీ అమ్మ అమ్మమ్మ నానమ్మ పెద్దమ్మ ఇలా అన్ని తెలుగు పదాలలో అమ్మకు ఎంతో విశిష్టత ఉన్నదని ఆ విశిష్టతను కాపాడుకుంటూనే నేడు మహిళలు అన్ని రంగాలలో ముందుకు దూసుకుపోతున్నారని అందుకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేదిక కావాలని ఆయన ఆకాంక్షించారు ఈ సందర్భంగా మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.మహిళ ఆర్థిక సాధికారికత సాధించే దిశగా సింగరేణి కూడా కుట్లు అల్లికలు, పోలీస్ రిక్రూట్మెంట్ శిక్షణ ఇతర వృత్తి విద్య శిక్షణలతో ఎంతగానో ప్రోత్సహిస్తుందని అలాంటి ప్రోత్సాహలను అందిపుచ్చుకోలని ఆయన మహిళలను కోరారు .ఏరియా సేవా అధ్యక్షురాలు దుర్గం సుమతి రామచందర్ మాట్లాడుతూ నేటి సమాజంలో దేశాభివృద్ధిలో స్త్రీ పాత్ర ఎంతో ప్రాముఖ్యత సంత రించుకుందని అయినప్పటికీ స్త్రీ జాతి ఇంకా ఎన్నో వేధింపులకు గురి అవ్వటం బాధాకరమన్నారు ఇలాంటి అసమాన తలను రూపుమాపేందుకు మహిళలు ఐక్యంగా అలుపెరుగని పోరాటం చేయాలని ఆమె కోరారు మంచి సమాజాన్ని నిర్మించడంలో కూడా స్త్రీ పాత్ర మరువలేనిదని ఆమె కొనియాడారు లేడీస్ క్లబ్ సభ్యులు సేవా మహిళలు చక్కని సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు వారిని కొనియాడారు, కార్యక్రమంలో భాగంగా సింగరేణి హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఈజీ స్వరూప రాణి గారిని, మణుగూరు మున్సిపాలిటి పారిశుద్ధ్య కార్మికురాలు సిహెచ్ కనకమ్మను శాలువా పుష్పగుచ్చం జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా వారి సేవలను కొని యాడారు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా పలువురు మహిళలు, యువతులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఎంతగానో అలరించాయి.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు. డిజియం(పర్సనల్) యస్.రమేష్ , టిబిజికేయస్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ అబ్దుల్ రవూఫ్, సేవా సెక్రటరీ షాకిర , ఇల్లందు లేడీస్ క్లబ్ సెక్రటరీ డి అనిత లలిత్ కుమార్, డి వై (ఎస్ ఈ) (సివిల్) రాజేంద్ర ప్రసాద్, లేడీస్ క్లబ్ సభ్యులు, సేవా సభ్యులు, సింగరేణి ఉద్యోగుల మహిళలు,సన్మాన గ్రహీత ఈ జి యస్ స్వరూప రాణి,హెడ్ మిస్ట్రెస్,సింగరేణి హై స్కూల్, సి హెచ్ కనకమ్మ ,స్వీపర్,మునిసిపాలిటీ,మణుగూరు, సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్, వీ రామేశ్వర రావు, పి బి అవినాష్, అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్వైజర్ జాన్ వెస్లీ, మాజీ సేవా కో ఆర్డినేటర్ ఎండీ యూసుఫ్, తదితరులు పాల్గొన్నారు..

మణుగూరులో...

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంధర్భంగా స్థానిక వంద పడకల ఆస్పత్రిలో బుధవారం మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ వైద్యులు డాక్టర్. భవాని, నర్సింగ్ సూపరిండెంట్ ఎ.దేవి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు కేకు కటుచేసి సీట్లు పంపిణీ చేసి మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యులు డాక్టర్. భవాని మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో రాణించి తమ ప్రతిభను చాటుకోవాలన్నారు. మారుతున్న కాలనికి అనుకూలంగా మహిళలు చైతన్యం కావాల్సిన అవసరం ఉందన్నారు. అర్థాగమైన మహిళలు సమానత్వం కోసం మగవారితో పోటిపడాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న స్వయం ఉపాధి పథకాలను అందిపుచ్చుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. అనంతరం నర్సింగ్ సూపరిండెంట్ ఎ.దేవి మాట్లాడారు. ప్రస్తుత ప్రపంచంలో మహిళలు అన్ని రంగాల్లో తమ చాతుర్యాన్ని చాటుతున్నారన్నారు. భవిష్యత్లో అన్నిరంగాల్లో మరింత ముందుకు దూసుకెళ్ళి దేశఖ్యాతిని చాటాలన్నారు. ఈ కార్యక్ర మంలో సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ సుధాకర్, వైద్యులు నరేష్, ఆనందరావు, వీర శేఖర్, విశ్వ నిఖిల్, సునీల్ మంజీకర్, మహిళా వైద్యులు కృష్ణ శ్రీ, శిరీష, అర్చన, స్వాతి, అనిత, సూపర్వైజర్లు సిద్దెల తిరుమల రావు, వెంకట్ లతో పాటు మహిళా ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మంలో....

నగరంలోని హార్వెస్ట్ పాఠశాలలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ ప్రశాంత లక్ష్మి, క్వెస్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ, కరస్పాండెంట్ పి. రవిమారుత్, ప్రిన్సిపల్ ఆర్. పార్వతీరెడ్డిలు పాల్గొని బెలూన్లు ఎగురవేసి, కేక్ కట్ చేసి ఉపాధ్యాయినీలు, విద్యార్థినీల నడుమ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ ప్రశాంత లక్ష్మి మాట్లాడుతూ నేటి నాగరిక సమాజంలో ఇంకా పురుషాధిక్యత కొనసాగుతూనే ఉందని, ఆడపిల్లను పురిటిలోనే వదులుకునే వారు ఇంకా మనం వార్తల్లో వింటూనే ఉన్నామన్నారు. ఆడపిల్ల పుట్టిన తర్వాత కూడా వివక్ష కొనసాగుతూనే ఉందన్నారు. ఆడామగ ఇద్దరికీ విద్యతో పాటు సమాన అవకాశాలు కల్పించినప్పుడే కుటుంబాలు, సమాజం అభివృద్ధి పథంలో కొనసాగుతుందన్నారు. అనంతరం పాఠశాల మైదానంలో విద్యార్థినులచే నృత్య ప్రదర్శన ఏర్పాటు చేశారు.

దుమ్ముగూడెంలో.....

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈరోజు దుమ్ముగూడెం మండలం పర్ణశాల పంచాయతీ సర్పంచ్ తెల్లం వరలక్ష్మినీ ఘనంగా సన్మానించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు పిలక వెంకటరమణరెడ్డి. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పిలక వెంకట రమణరెడ్డి మాట్లాడుతూ రాజకీయ అనుభవం లేకపోయినా అనూహ్యంగా రాజకీయాల్లోకి ప్రవేశించి సర్పంచ్ గా గెలిచి , కరోనా మహమ్మారి వంటి ప్రాణాంతకమైన వ్యాధి సమయంలో మరియు గోదావరి వరదలు వల్ల పర్ణశాలలో అపార నష్టం కలిగి ప్రజలు అల్లాడుతున్న సమయంలో మనోధైర్యం కోల్పోకుండా వానను వరదను లెక్కచేయకుండా తన యొక్క స్థాయికి మించి ప్రజలకు అండగా నిలిచి, కరోనా వరదలు సమయంలో ప్రాణాలకు తెగించి ప్రజలకు అండగా నిలిచిన మహిళా తెల్లం వరలక్ష్మి.అంతేకాకుండా ప్రతిపక్షంలో ఉండి ప్రజా సమస్యలను ప్రభుత్వానికి తెలియజేయడంలో తెల్లం వరలక్ష్మి ముందంజలో ఉంటుం దుమ్ముగూడెం మండలంలో ప్రశ్నించే గొంతుకు గా నిలుస్తుంది. అనేక మంది యువతకు ఆదర్శంగా నిలుస్తు , రాజకీయ మంటే సేవ అనే విధంగా రాజకీయం చేస్తున్న వరలక్ష్మినీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సన్మానించడం సంతోషకరమైన విషయం అని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెల్లం వరలక్ష్మి మాట్లాడుతూ నా సేవలను గుర్తించి సన్మానించిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు పిలక వెంకటరమణారెడ్డికి ధన్యవాదములు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఖాదర్ బాబు, పంచాయతీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

దుమ్ముగూడెం క్ష్మీనగరంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో.....

అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకొని మండల కేంద్రం లక్ష్మీనగరంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ ప్రజా ప్రతినిధులకు, మహిళా సంఘం నాయకులకు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు అన్నె సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ ఈరోజు మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని అన్నారు. మగవారికి ఎక్కడా తీసిపోకుండా పోటీపడి అన్ని రంగాలలో ముందంజలో ఉన్నారన్నారు. మన ప్రజా ప్రతినిధులు వారి బాధ్యతలను ఇబ్బందులను, ఆటంకాలను అధిగమించి నిర్వహిస్తున్నారన్నారన్నారు. వారిని ఈవిధంగా సత్కరించుకోవటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈసందర్భంగా ఎంపీపీ రేసు లక్ష్మీ, జడ్పిటిసి తెల్లం సీతమ్మ, మహిళా విభాగం అధ్యక్ష కార్యదర్సులు మద్దుకురి సంకీర్తి, పూసం సావిత్రి, ఎంపీటీసీ తునికి సీత, సర్పంచ్లు సోడే జ్యోతి,కారం జయ, జుంజురి లక్ష్మీ, సొంది నాగమణి, నూపా సుమిత్ర,కల్లూరి రజినీలకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి కణితి రాముడు, అధికార ప్రతినిది జానిపాషా, ఉపాధ్యక్షులు తునికి కామేష్, సొసైటీ డైరెక్టర్ బొల్లి వెంకట్రావు, నాయకులు దామెర్ల శ్రీనివాసరావు, కొత్తూరి సీతారామారావు, జుంజురి జయసింహ, శ్రీకాంత్, శేఖర్, మల్లేష్,కెల్లా శేఖర్ పాల్గొన్నారు.

భద్రాచలంలో....

ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భంగా రోటరీ క్లబ్ భద్రాచలం ఆధ్వర్యం లో ఏరియా ఆస్పత్రి లో

బాలింతలకు,గర్భవతులకు పండ్లు , బ్రెడ్లు రూ. 10000 వేలు విలువ చేసేవి పంచడమైనది. ఈ కార్యక్రమం లో రోటరీ క్లబ్ అధ్యక్షులు వీసం వసంత రావు, హాస్పటల్ సూపరింటెండెంట్ డాక్టర్ ముదిగొండ రామకృష్ణ, రోటరీ కార్యదర్శి రమేష్, ట్రైనర్ జి.నాగేశ్వరరావు, కోశాధికారి విద్యా సాగర్, ఇంకా రోటరీ బాధ్యులు అజీమ్, శ్రీ చలపతి, శ్రీ రఫి,శ్రీ బందు నరసింహారావు, పాష వరలక్ష్మి, భారతి హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

సత్తుపల్లి టౌన్‌లో...

స్త్రీలు గౌరవించబడిన చోట దేవతలు పూజలు అందుకుంటారని సత్తుపల్లి ఆర్టీసీ సహాయ మేనేజర్ విజయశ్రీ పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని బుధవారం విశ్వశాంతి విద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా మాట్లాడారు. విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు, నరుకుల సత్య నారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఈ సందర్భంగా స్వీట్లు అందజేసి శాలువా, బొకే పుష్ప గుచ్చంతో సత్కరించారు.ఈ సందర్భంగా విజయశ్రీ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్మిక ఉద్యమం నుంచి పుట్టుకొచ్చింద న్నారు. అమ్మను పూజించడం ,భార్యను ప్రేమించడం, సోదరుని దీవించడం, మహిళలను గౌరవించడం అలవ ర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా టీచర్లు, విద్యార్థినులకు ఆటల పోటీలు నిర్వహించారు. విశ్వ శాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ పురుషులకు దీటుగా మహిళలు అన్ని రంగాల్లో రాణించటం అభినందనీయం అన్నారు.

పాల్వంచ టౌన్‌లో.....

నేడు మహిళ లపై రోజు రోజుకి ఆకృత్యాలు పెరుగుతున్న యని,దీనికి బీజేపీ అనుసరిస్తున్న మహిళ వ్యతిరేక విధానాలె కారణమని అన్నారు.మనువాద పద్ధతులు సమాజం పై,ప్రత్యేకంగా మహిళలను టార్గెట్ చేస్తూ.బానిసల్లా ఉండాలని చెబుతున్న పాలకుల విధానల పై ప్రతి మహిళ తిరగబడాలని కె.సత్య పిలుపునిచ్చారు. పాల్వంచ పట్టణంలో పలు ప్రాంతాలలో సీఐటుయు అద్వర్యంలో మహిళ దినోత్సవ కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా సత్య మాట్లాడుతూ.అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 8 న అనవాయితీగా వస్తుందని,ఈ దినోత్సవాన్ని మొదట అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం గా పిలిచేవారని ప్రపంచవ్యాప్తంగా మహిళ రాజకీయ,సామాజిక,ఆర్థిక విషయాలపై పోరాటం చేస్తూ ఉందని అనారు.కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సాధికారిక ఎక్కడా లేకుండా మహిళలని చిన్నచూపు చూస్తున్న పరిస్థితి విధానాలను అవలంబిస్తున్నాయన్నరు.మహిళలు బయటికెళ్తే తప్పు,డ్రెస్ వేసుకుంటే తప్పు, మహిళల మీద జరిగే అత్యాచారాలు మహిళలు ఉద్యోగాల రిత్యా బయటకు వస్తూనే అత్యాచారాలు జరుగుతున్నాయని చెబుతున్న కేంద్ర బిజెపి ప్రభుత్వం చెప్పడం విడ్డురంగా ఉందన్నారు.మహిళలకు స్వేచ్ఛ,స్వతంత్రం ఎక్కడ వచ్చిందని సిఐటియు జిల్ల సహాయ కార్యదర్శి కే సత్య మాట్లాడారు.ప్రతి మహిళా ఒక రాజకీయ వేత్త కావాలని,అలాగే ప్రతి మహిళ సాధికారిధ పెంపొందించే విధంగా ఉండాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కమిటీ సభ్యులు పి. వెంకటరమణ, అంగన్వాడీ టీచర్స్ ఏ లక్ష్మి జానమ్మ మిడ్డేమిల్స్ యు.ధనలక్ష్మి జి.కుమారి,జి సుజాత,జి స్వరూప,పి కృష్ణవేణి,ఏం.లీల డి అనసూర్య,డి సువార్త, వై రంజిత,జి కనకమ్మ,డి జానకమ్మ పాల్గొన్నారు.

పెనుబల్లిలో....

పెనుబల్లి మండల ఎంపీడీఓ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యర్యం లో ఎమ్మెల్యే సండ్ర పిలుపులో భాగంగా ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి లక్కినేని ఆలేఖ్య పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ విజ్ఞ్య అనిత తహసీల్దార్ రమాదేవి ఎంపీడీఓ కె మహాలక్ష్మి లంకాసాగర్ ప్రభుత్వ డాక్టర్లు ప్రజా ప్రతినిధులు ఎంపిటిసి లు సర్పంచులు గ్రామ పంచాయితీ కార్యదర్స్ లాకు అంగన్వాడీ టీచర్లు సూపరవైజర్ లకు ఆశ వర్కర్లు పారిశుధ్య కార్మికులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎంపిపి అలాఖ్య ఎంపీడీఓ మహాలక్ష్మి తహసీల్దార్ రమాదేవి డాక్టర్ విజ్ఞ్య లు ఘనంగా సన్మానం తోటి మహిళలకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గౌరవ సలహాదారు లక్కినేని వినీల్ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కనగల వెంకటరావు మండల కార్యదర్శి భూక్య ప్రసాద్ సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు మందడపు అశోక్ కుమార్ ఎంపిటిసి ల సంఘం మండల అధ్యక్షుడు కనగల సురేష్ బాబు నిలాద్రి స్వర స్వామి ఆలయ డైరెక్టర్ వంగా సురేష్ చిన్న పండు చింతనిప్పు సత్యం ఎంపిటిసిలు సర్పంచ్ లు ప్రజా ప్రతినిధులు గ్రామ పంచాయితీ కార్యదర్స్ లు వి రావు ఆదినారాయణ ఎన్ వి నరసింహ రావు చక్రవర్తి ఇందిర సౌజన్య, తదితరులు పాల్గొన్నారు

ఖమ్మం కొత్తగూడెం

మహిళలపై అత్యాచారాలకు పాల్పడుతున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి

- కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సరియం రాజమ్మ

దుమ్ముగూడెం, మార్చి 8 (మనం న్యూస్): ఈరోజు దుమ్ముగూడెం మండలం ములక పాడు సెంట ర్లో యల మంచి సీతారామయ్య భవనంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమం ఐద్వా, సి ఐ టి యు, ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమానికి 5వ జిల్లా అధ్యక్షురాలు సరియం రాజమ్మ , సిఐటియు మండల కన్వీనర్ కోర్స చిలకమ్మ, పర్ణశాల సర్పంచ్ తెల్లం వరలక్ష్మి మాట్లాడుతూ, మన భారతదేశంలో రోజుకి వందలాది మహిళల పైన అత్యాచారాలకు పాల్పడుతున్న వారి పైన కఠినమైన చర్యలు తీసుకొనడం కోసం చట్టాలు తీసుకొని రావాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళలు ఆకాశంలో ఉండరు ఆకాశంలో సగభాగమై మనతోనే ఉంటారు అమ్మగా అక్కగా చెల్లిగా కూతురుగా స్నేహితురాలుగా భార్యగా వారి త్యాగం వారి ప్రేమ వారి అనుబంధం మహిళలు ఎంత గొప్పవాళ్లంటే ఎక్కడ చూసినా కనిపిస్తారు అని అన్నారు, మన ఇంట్లో కూడా ఉంటారు వారి గొప్పతనాన్ని గమనించి మనం అర్థం చేసుకుని వారిని సరైన రీతిలో గౌరవించాలి అది మార్చి ఎనిమిదో తారీకు కాదు ప్రతి నిమిషము గౌరవించాలని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు ,ఈ సమాజంలో ఆడపిల్లగా కడుపులో జీవం పోసుకోకముందే సమస్యలు పుట్టిన తర్వాత సమస్యలు చదువుకు వెళ్లేటప్పుడు సమస్యలు కాలేజీలో చదివేటప్పుడు సమస్యలు పెళ్లి చేసుకున్నాక సమస్యలు అన్ని సమస్యలను ఎదిరించి ప్రేమతో ఆప్యాయతతో అనుబంధాలతో తనేంటో నిరూపించుకుంటుంది అందుకని స్త్రీ అంటే ఆ మాటకి గొప్ప పరమార్థమే ఉంది ఆడపిల్లల్ని పుట్టనివ్వండి పెరగనివ్వండి చదవనివ్వండి సమాజంలో గౌరవం పొందనివ్వండి అని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు వారి అభివృద్ధి మన బాధ్యత అప్పుడే నిజమైన అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సర్పంచులు మీడియం జయ ,సోయం పార్వతి, కల్లూరి దేవి, పెసా కమిటీ చైర్మన్ వాగే రాజేశ్వరి, పోడియం వెంకటరమణ వార్డు మెంబర్, నరసమ్మ ,భాగ్య ,సోయం నాగమణి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు ఇనుగుర్తి రాజేశ్వరి, నాగమ్మ, సుశీల ,జ్యోతి సీత, ఇంకా తదితరులు పాల్గొన్నారు.

ఏకుల పోతమ్మతల్లి తిరుణాళ్ల మహోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి

దమ్మపేట, మార్చి 8 (మనం న్యూస్) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం, మొద్దులగూడెం గ్రామంలో శ్రీ ఏకులపోతమ్మ తల్లి తిరణాల మహోత్సవంలో పాల్గొని,ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన మాజీమంత్రి తుమ్మల నాగేశ్వరరావు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ

సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మంత్రి, ఎమ్మెల్యే

నాగారం, మార్చి 8 (మనం న్యూస్): మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో మంగళవారం శ్రీసీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్స వానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి-సునిత దంపతులు, తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిశోర్‌కుమార్-కమల దంపతులు కుటుంబ సమేతంగా విచ్చేసి మేళతాళాలు, డప్పు, చప్పుల మధ్య స్వామివారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. ఆనంతరం ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతూ ప్రత్యేక పూజా కార్యక్ర మాలను నిర్వహించారు. మంత్రి జగదీష్‌రెడ్డి సతీమణి గుంటకండ్ల సునిత, వైస్ ఎంపీపీ గుంటకండ్ల మాణిమాల కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగాణంలో 1200మందికి ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చైర్మన్ కట్టా శేఖర్‌రెడ్డి-రేణుక దంపతులు, గుంటకండ్ల రమేష్‌రెడ్డి దంపతులు, మహేష్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, వేమన్‌రెడ్డి, ఎంపీపీ కూరం మణివెంకన్న, తిరుమలగిరి మార్కెట్ చైర్‌పర్సన్ కొమ్మినేని స్రవంతిసతీష్, వైస్ చైర్మన్ యానాల రాంరెడ్డి, మాజీ వైస్ చైర్మన్ గుండగాని అంబయ్య, మండల అధ్యక్షుడు కళ్లెట్లపల్లి ఉప్పలయ్య, దేవాలయ కమిటీ చైర్మన్ ఆవుల సతీష్‌యాదవ్, వైస్ చైర్మన్ మామిడి మల్లయ్య, సర్పంచ్ గట్టు నర్సింహారావు, ఉపసర్పంచ్ ఎర్ర నరేష్, ఎంపీటీసీ జంపాల శోబారాణిరాజు, జిల్లా నాయకులు తాటికొండ సీతయ్య, పొదిల రమేష్, ఎర్ర యాదగిరి, వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధ్యక్షులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యం పట్ల మహిళలు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

- బీబీనగర్ లోని పీహెచ్ సీ లో మహిళా ఆరోగ్య పథకం ప్రారంభం.. - పాల్గొన్న జడ్పీచైర్మన్ సందీప్ రెడ్డి,కలెక్టర్ పమేల సత్పతి..

బీబీనగర్, మార్చి 8 (మనం న్యూస్) : మహిళలు అనారోగ్య భారిన పడి ఇబ్బందులు పడకుండా ఆరోగ్య విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరోగ్య మహిళ పథకంలో భాగంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన శిబిరాన్ని జడ్పీచైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, కలెక్టర్ పమేల సత్పతితో కలిసి ఎమ్మెల్యే మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళా దినోత్సవం రోజున ఇలాంటి కార్యక్రమం నిర్వహించుకోవడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆనంద జీవితంగా ముందుకు సాగుతుందన్నారు. ఆరోగ్య మహిళ పథకాన్ని ప్ ప్రతి ఒక్క మహిళ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమ లో ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, జడ్పీటీసీ గోలి ప్రణీతాపింగల్ రెడ్డి, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి, సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్, డిహెచ్ఎంఓ మల్లికార్జున్, డిప్యూటీ డిహెచ్ఎంఓ శిల్పిని, ప్రోగ్రాం ఆఫీసర్ ప్రశాంత్, ఎంపీడీఓ శ్రీవాణి, మండల వైద్యాధికారి యాదగిరి, వైస్ ఎంపీపీ వాకిటి గణేష్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాసులు, కార్యదర్శి చింతల సుదర్శన్, ఎంపీటీసీలు గోరుకంటి బాలచందర్, మూడావత్ వాణివీరునాయక్, గుంటిమీది అండాలు అశోక్, సర్పంచులు మన్నె రాజెందర్, సప్పిడి భారతమ్మ సంజీవరెడ్డి, నాయకులు కొంతం లింగయ్య గౌడ్, నారగోని మహేష్ గౌడ్, కాసుల సత్యనారాయణ గౌడ్, చీర ఐలయ్య, బొడ్డు అంజయ్య గౌడ్, దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పంజాల రమేష్ గౌడ్, మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్, బింగి శ్రీనివాస్, జక్కి నగేష్, శెట్టి నరేష్, మోయిన్, ఎలుగుల నరెందర్, జమ్మిగారి జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

40 లక్షల మంది మహిళలకు ఆసరా పెన్షన్‌లు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

- ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళ పక్షపాతి...

- బాలికల చదువులు కోసం గురుకుల పాఠశాలు ,కాలేజ్ లను ఏర్పాటు చేశారు

- విలేకరుల సమావేశంలో గుత్తా సుఖేందేర్ రెడ్డి

నల్లగొండ, మార్చి 8 (మనం ప్రతినిధి) : 40 లక్షల మంది మహిళలకు ఆసరా పెన్షన్ లు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయనమాట్లాడారు. మహిళల పక్షపాతి అని, వారి అభివృద్ధికి అనేక రకాలుగా కృషి చేస్తున్నారని అన్నారు. బాలికల చదువు కోసం అనేక పాఠశాలలో, కళాశాలలు ఏర్పాటు చేశారని అన్నారు . సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని అనేక రకాలుగా అభివృద్ధి చేయాలని చూస్తుంటే ప్రతిపక్ష పార్టీలు ఓర్వలేక ఆయనకు వ్యతిరేకంగా ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని అన్నారు అన్ని వర్గాల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని అన్నారు.

మహిళా రక్షణ, హక్కుల విషయంలో

భారత దేశానికే తెలంగాణ రాష్ట్రం నమూన:మంత్రి

సూర్యాపేట మార్చి 08 మనం ప్రతినిధిః మహిళా రక్షణ, హక్కుల విషయంలో భారత దేశానికే తెలంగాణ రాష్ట్రం నమూనగా మారిందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి అన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళా

దినోత్సం సందర్భంగా జిల్లా కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... రాష్ట్రంలో అన్ని రంగాలలో మహిళలకు సిఎం కేసిఆర్ పెద్ద పీట వేస్తున్నారని, మహిళలు అనుకుంటే సాధ్యం కానిదేదిలేదని అయితే వారికి కావాల్సింది ప్రోత్సహం అని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ మహిళల అభ్యున్నతి, సాధికారిత, సంక్షేమం, అభివద్ధే లక్ష్యంగా పథకాలను ప్రవేశ పెడుతున్నారని, ఆడబిడ్డలకు అండగా కేసిఆర్ అన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్‌తో ఆర్థిక భరోసే కాక బాల్య వివాహాలకు చెక్ పెట్టిన ఘనత కేసిఆర్‌కే దగ్గుతుందన్నారు. రాష్ట్రంలో షీ టీమ్స్‌తో అద్భుతమైన ఫలితాలు వస్తున్నాయ, ప్రతి పథకానికి మహిళల పట్ల కేసిఆర్‌కు ఉన్న ఆధరాభిమానాలకు నిదర్శనం అన్నారు. ఇదే కాక ఆడపిల్లలు తల్లి కడుపులో ఎదుగుతున్న దశ నుండి జననం, ఆరోగ్యం, రక్షణ, సంక్షేమం, విద్య, వివాహం, వికాసం, సాధికారత లక్ష్యంగా గొప్ప పథకాలను అమలు చేస్తు ముఖ్యమంత్రి కేసిఆర్ కంటికి రెప్పలా కాపాడుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం జిల్లాలో ఉన్న 14201 మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజి కింద రూ. 750 కోట్ల చెక్‌ను మంత్రి అందజేసి, గత 15 సంవత్సరాలుగా మండలంలోని మహిళా సమభావన సంఘాలకు సంబంధించి ఐకేపి అకౌంటెంట్‌గా విధులు నిర్వహిస్తున్న కందుకూరి జ్యోతిని సన్మానించారు. అదేవిధంగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఆరోగ్య మహిళ పథకాన్ని ప్రారంభించారు. ఆరోగ్య మహిళ పథకం ద్వారా 8 రకాల చికిత్సలు అందుబాటులో ఉంటాయని పేర్కొనారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, కలెక్టర్ ఎస్ వెంకట్రావు, అధనపు కలెక్టర్ హేమంత్ కేశవ్, పిడి కిరణ్, మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు. తిరుమలగిరిలో మహిళా సాధికారిత కొరకు పని చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ సర్కార్ అని మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్మినేని స్రవంతి అన్నారు. బుధవారం అంతర్జాతీ మహిళ దినోత్సవం సందర్భంగా మార్కెట్ యార్డులో వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం మార్కెట్ స్వీపర్లు కార్మికులను శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి సతీష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యాశాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎంపిపి మున్సిపల్ చైర్ పర్సన్ పోతురాజు రజిని, స్నేహలతలు ఉత్తమ ఎఎన్ఎమ్‌లతో పాటు మున్సిపల్ సిబ్బందిని బుధవారం ఘనంగా శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఎసి చైర్మన్ పాలెపు చంద్రశేఖర్, ఎంఈఓ శాంతయ్య, హెచ్ఎం ఆశోక్‌రెడ్డి, ఉపాధ్యయులు తదితరులు పాల్గొన్నారు. తుంగతుర్తిః మహిళలు అన్ని రంగాలలో రాణించాలని స్థానిక శాసన సభ్యులు గాదరి కిషోర్ కూమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళాదినోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. అన్నిట్లో సమానంగా ఉన్నప్పుడే మహిళలు సాధికారిత సాధించడం జరుగుతుందని, దీంతో మహిళలు ఆర్థిక

స్థితిగతులు బాగుపడటంతో పాటు సమాజ ం అభివృద్ధి చెందుతుందని చెప్పారు. మహిళల పట్ల పురుషుల ఆలోచన దోరణీ మారినపుడే స్త్రీలు అందల ఎక్కుతారని స్త్రీలను గౌరవించిన చోటే దేవత లు కొలువై ఉంటారని పేర్కొన్నారు. ఏ దేశ మహిళలకు లేని గౌరవం భారతీయ మహిళలకే ఉన్నదని తల్లిగా, సోదరిగా, భార్యగా, స్నేహితురాలిగా, మహిళలు జీవితంలో గొప్ప పాత్రను పోషిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో మహిళలకు అనేక సంక్షేమాలు ప్రవేశపెట్టి వారు ఆర్థికంగా బలపడేందుకు రూ. 750 కోట్లకు పైగా వడ్డీలేని రుణాలను ప్రభుత్వం విడుదల చేసిందని, దీనిలో భాగంగానే నియోజకవర్గంలోని 6 మండలాలలో రూ. 7,28,30000 వడ్డీలేని రుణాలను అందించడం జరిగిందని తెలిపారు. స్త్రీనిధి ద్వారా రూ.20 వేల కోట్లను మంజురు చేసిన ఘనత సిఎం కేసిఆర్‌కే దక్కిందని కొనియడారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ గుజ్జా దీపికా, అధనపు కలెక్టర్ ఎస్ మోహన్‌రావు, తిరుమలగిరి మున్సిపల్ చైర్ పర్సన్‌పోతురాజు రజిని, మార్కెట్ చైర్ పర్సన్ స్రవంతి, తుంగతుర్తి, నాగారం, అర్వపల్లి నుతనకల్, మండలాలకు చెందిన ఎంపిపిలు, నాగమణి, కవిత, మన్యం రేణుకా, సిడిపిఓస్ శ్రీజా, అధికారులు జడ్పీటిసిలు, దావుల వీర ప్రసాద్, కందాల దామోదర్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు అంగన్‌వాడీ ఆయాలు, టీచర్లు తదితరులు పాల్గొన్నారు. మహిళల్లో అనంత శక్తి దాగిఉందని 23వ వార్డు కౌన్సిలర్ వల్థాస్ సౌమ్యజానీ అన్నారు. బుధవారం ఆమె వార్డులో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పారి శుధ్య కార్మికులు, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎమ్‌ల ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చాగంటి అయ్యన్న, పిడమర్తిశంకర్,రాజు, తదితరులు పాల్గొన్నారు. రోమ్ము క్యాన్సర్‌పై అవగాహన కలిగి ఉండాలని స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ సుప్రజ అన్నారు. బుధవారం పట్టణంలోని అంతర్జాతీయ మహిళ దినోత్సవం సంద ర్భంగా మహిళలకు రోమ్ముక్యాన్సర్‌పై అవగాహన కార్యక్ర మాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రమేష్‌చ ంద్ర,సిబ్బంది శ్రీనివాస్, లింగరాజు, రాజేష్, వేణు, కృష్ణవేణి,నజీమా,లక్ష్మీ, మౌనికా తదితరులు పాల్గొన్నారు.

సమాన హక్కు ఉద్యమంలా కొనసాగాలి

- జిల్లా కలెక్టర్ శశాంక

మహబూబాబాద్, మార్చి 8 (మనం ప్రతినిధి): మహిళల భాగస్వామ్యం పెంచేందుకు సమాన హక్కును ఉద్యమంలా కొనసాగిస్తేనే తప్ప తగిన న్యాయం చేయకూరదని మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు మాలోత్ కవిత అభిప్రాయపడ్డారు. బుధవారం ఐ డి ఓ సి లోని సమావేశ మందిరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ శశాంక ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు మహబూ బాబాద్ శాసనసభ్యులు బానోతు శంకర్ నాయక్ లతో కలిసి ఎంపీ కవిత పాల్గొన్నారు.సభకు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తూ పార్లమెంట్ సభ్యురాలు మాలోత్ కవిత మాట్లాడారు.సమాన హక్కు ప్రకటించిన పొందలేకపోతున్నామన్న భావన మహిళల్లో ఉండిపోయిందని ఉద్యమంలో కొనసాగిస్తేనే భాగస్వామ్యాన్ని అందుకోగలుగు తామని నొక్కి వక్కాణించారు.తన ప్రస్థానం తన తండ్రి ప్రోద్బలంతోనే కొనసాగిందని తద్వారా భర్త సహకారం కూడా లభించిందని అందువలననే ఈ స్థాయికి చేరుకోకలిగాను అన్నారు.ప్రతి మహిళకు ఆత్మస్థైర్యం పెంపొందించేది విద్యనేనని విద్య తోనే ఏదైనా సాధించగలుగుతామన్నారు. అన్ని రంగాలలో పోటీ పడగలుగుతామన్నారు వ్యాపారం లో రాణించగలుగుతామన్నారు.తండాల్లోనే మార్పు వచ్చిందని ప్రభుత్వం కూడా కెసిఆర్ కిట్టు ఆసరా పెన్షన్లు స్త్రీ నిధి బ్యాంకు లింకేజీ వంటి పథకాలతో మహిళలను ప్రోత్సహిస్తున్నారని వాటిని అందిపు చ్చుకునే అవకాశం మాత్రం అంతంత మాత్రంగానే ఉందని వీటన్నిటిని గెలుపు సాధించేందుకు విద్య ఒక్కటే మార్గమన్నారు.జిల్లా కలెక్టర్ శశాంక్ మాట్లాడుతూ జిల్లాలో మహిళా భాగస్వామ్యమే ఎక్కువగా ఉందన్నారు మంత్రిగా పార్లమెంటు సభ్యురాలుగా జడ్పీ చైర్ పర్సన్ గా ప్రజాప్రతినిధులుగా అధికారులుగా అన్ని రంగాలలో పోటీ పడటం సంతోషకరంగా ఉందన్నారు ఎంపీపీలు 16 మంది ఉండగా అందులో 12 మంది మహిళలని జడ్పిటిసిలు 16 మంది ఉండగా 11 మంది మహిళలేనని సర్పంచులు 461 మంది ఉండగా అందులో 265 మంది మహిళలేనని ఎంపీటీసీలు 191 మంది ఉండగా అందులో 116 మహిళలేనని ఉద్యోగులలో కూడా 30% మహిళలే ఉన్నారన్నారు.1908 లో ఓటు హక్కు ఎంతోనే అంతర్జాతీయ మహిళా దినోత్సవం కి పునాది పడిందని సమానత్వం కల్పించిన సమానంగా రాణించలేకపోతున్నారన్న భావన ప్రతి ఒక్కరికి ఉందన్నారు అందుకు మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాల్సిన అవస రం ఉంది అన్నారు ఐక్యరాజ్యసమితి మహిళల సమానత్వం కోసం కృషి చేసిందని, మహిళలందరూ ఉద్యమిస్తేనే సాధ్యమవుతుంద న్నారు.తన తల్లి సహకారంతోనే కలెక్టర్ ను కాగలిగానన్నారు. మహిళలు తాము తక్కువ అన్న భావన విడనాడాలన్నారు విద్యతో ఆత్మస్థైర్యం ఏర్పడుతుందని స్వతంత్రత పొందుతామని తద్వారా సాధికారత సాధించగలుగుతామ న్నారు. ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ మహిళల స్థితిగతులు మెరుగయ్యాయని మరింత మెరుగయ్యేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసు కుంటూ తోటి మహిళలను ఎదిగేలా కోర్కోవాలని అన్నారు మహిళల సేవలు ఎనలేనివని ఎంత పొగిడినా తక్కువేనన్నారు సమాజంలో రాణిస్తున్నామంటే మహిళలే కారణమన్నారు చిన్నంతనం నుండి ధైర్యసహసాలు నూరి పోస్తూ చైతన్యవంతులుగా తీర్చిదిద్దుతూ స్ఫూర్తిదాయక సందేశాలను అందించడం గొప్ప విశేషం అన్నారు. మహబూబాబాద్ శాసనసభ్యులు బానోతు శంకర్ నాయక్ మాట్లాడుతూ తల్లి తండ్రి గురువు దైవం అని సరోజినీ ఝాన్సీ రుద్రమ్మ ఐలమ్మ వంటి మహిళలే కాక పూర్ణ వంటి మహిళ కూడా ఎవరెస్టును అధిరోహించి మహిళల్లో ఆత్మస్థైర్యం పెంపొందించింది అన్నారు.మహిళలు క్షణికావేశ ములో జీవితాలు కోల్పోవడం సమంజసం కాదన్నారు ఆలోచన ఉండాలని భవిష్యత్తు చాలా ఉందన్నారు ఆడవాళ్లు కన్నీళ్లు కారిస్తే మగవారు గుండెల్లో బాధ అనుభవిస్తారని అందరూ సమానమే నన్ను భావన ప్రతి ఒక్కరిలో ఉండాలన్నారు పావలా వడ్డీ రుణాలు తో మహిళల కుటుంబాలు ఆర్థికపరంగా వ్యాపారాలు చేపట్టి రాణించాలన్నారు.అనంతరం వివిధ రంగాలలో పోటీ పడుతూ రాణిస్తున్న మహిళలను 40 మందిని ఎంపిక చేసి శాలువా లను కప్పి మెమొంటోలు అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు అభిలాష అభినవ్ డేవిడ్ జడ్పీ సీఈవో రమాదేవి బాలల సంక్షేమ కమిటీ చైర్మన్ నాగవాణి జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు స్వప్న వ్యవసాయ శాఖ అధికారి చత్రు నాయక్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని వరలక్ష్మి మహబూబాబాద్ తాసిల్దార్ నాగ భవాని మహిళలు తదితరులు పాల్గొన్నారు.

యాదగిరీశుడికి వైభవంగా నిత్య పూజలు

- స్వామివారి నిత్య రాబడి రూ. 19,95,069

యాదగిరిగుట్ట, మార్చి 8 (మనం న్యూస్): యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామికి బుధవారం నిత్య విధి కైకర్యాలు వైభవంగా నిర్వహించారు. వేకువ జామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొల్పిన అర్చకులు గర్భాలయంలో కొలువుదీరిన స్వయంభులను సువర్ణ ప్రతిష్ట అలంకారమూర్తులను పంచామృతాలతో అభిషేకించి తులసీదళాలతో అర్పించారు. ప్రధాన ఆలయ మొదటి ప్రాకారమంటపంలో తిరుకల్యాణోత్సవం నిర్వహించారు. ప్రధానాలయ ముఖమండపంలో సువర్ణ పుష్పార్చనలు అష్టోత్తరాలు సాయంత్రం అలంకార జోడు సేవలు సహస్రనామార్చనలు పూజలు కొనసాగాయి. కొండపైన కొలువుదీరిన శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివుడికి రుద్రాభిషేకము ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనుబంధ ఆలయం పాత గుట్ట ఆలయంలో నిత్య పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. పాత గుట్ట లో కొలువుదీరిన స్వయంభు మూర్తులకు నిజాభిషేకం నిత్యార్చనలు నిత్య తిరుకల్యాణోత్సవాలు ఆగమశాస్త్ర రీతిలో కొనసాగాయి..,..... నిత్య ఆదాయం 19,95,069..... యాదగిరిగుట్ట దేవస్థానం కు వివిధ శాఖల నుండి వచ్చిన ఆదాయం 19,95,069 వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

తెలంగాణ ఆడపడుచులు రాణి రుద్రమదేవి స్వరూపాలు

-లిక్కర్ స్కామ్‌లో ఇరుక్కొని మహిళా జాతిని కించపరచడం సిగ్గుచేటు

-స్కామ్ చేసి సానుభూతి కోసం వెతుకుతున్న కవిత

-ఈడితో కేంద్ర ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదు

-చట్టం పని చట్టం చేసుకుపోతుంది

-దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు

దుబ్బాక టౌన్, మార్చి 08, మనం న్యూస్ః రజాకార్ల పాలనలో నుండి విముక్తి సాధించడానికి ఎంతో మంది మహిళలు రాణి రుద్రమదేవి స్వరూపాలుగా వీరోచిత పోరాటం చేసి, అనంతరం ఆంధ్రా పెత్తందార్ల పాలన నుండి తెలంగాణ రాష్ట్రానికి విముక్తి కల్పించ డంలో తెలంగాణ మహిళలు కీలక భూమిక పోషించారని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. నిన్నగాక మొన్న వచ్చి అడ్డదారిలో ఎమ్మెల్సీ పదవి చేజిక్కించుకొని చేసిన లిక్కర్ స్కామ్‌లో కవిత దొరికిపోతే నేడు యావత్ రాష్ట్ర మహిళాసమాజాన్నే ఈడి కించపరుస్తుందని మాట్లాడడం సిగ్గుచేటని ఆయన ఎద్దేవా చేశారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఎమ్మెల్సీ కవితకు ఈడి నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ తెలంగాణ మహిళా సమాజాన్ని కించపరుస్తున్నారని మాట్లాడిన కవిత మాటలను నిరసిస్తూ ఎమ్మెల్యే రఘునందన్‌రావు దుబ్బాకలో ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ మహిళామణులు రాణి రుద్రమదేవి, చాకలి ఐలమ్మ, సమ్మక్క సారలమ్మల స్ఫూర్తితో ఎన్నో వీరోచిత పోరాటాలు నిర్వహించి నేడు వీరవనితలుగా నిలుస్తున్నారన్నారు. కానీ మహిళా జాతికి అవమానం కలిగించేలా సీఎం కూతురు కవిత ఢిల్లీలో లిక్కర్ దందా జరిపి, అందులోని లొసుగుల ద్వారా బయటపడిన అవినీతిపై ఈడి విచారణ సందర్భంగా కవితకు నోటీసులు అందిస్తే అందుకు తెలంగాణ మహిళా జాతిని కించపరుస్తున్నారని మాట్లాడడం బిఆర్ఎస్ నాయకులకు, ఎమ్మెల్సీ కవితకు సరికాదన్నారు. లిక్కర్ స్కామ్‌లో ఇరుక్కున్న కవితకు, తెలంగాణ మహిళా ప్రజానీకానికి నక్కకు నాగలోకానికి ఉన్నంత భేదం ఉందని అభివర్ణించారు. ఈడి విచారణకు , కేంద్ర ప్రభు త్వానికి ఎలాంటి సంబంధం లేదని, చట్టం తన పని తాను చేసుకుని పోతుందన్నారు. చట్టం ముందు అందరూ సమానమేనని, విచారణ కోసం నోటీసులు ఇచ్చినంత మాత్రాన కేంద్ర ప్రభుత్వమే చేయిస్తుందని నిందలు వేయడం ఎంత వరకు సమంజసమని, అంత భయం లేనప్పుడు ఎలాంటి ఆరోపణలు లేకుండా నేరుగా ఈడి ముందు హాజరై తమ నిజాయితీని చాటుకుంటే బాగుంటుందన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో వచ్చిన నోటీసును కవితకు వచ్చిందిగానే చూడాలి తప్ప తెలం గాణ ఆడపడుచులకు వచ్చిన నోటీసుగా చూడరాద న్నారు. ఢిల్లీలో సౌత్ గ్రూప్ పేరిట పిళ్లై తదితరులు కలిసి చేసిన వ్యాపారంలో వచ్చిన అవకతవకలపై ఈడి నోటీ ఇచ్చిందని ఆయన స్పష్టం చేశారు. తమ ఆస్తులను పెంచుకోవడానికి అక్ర మంగా లిక్కర్ దందాను ఎంచుకున్నారని, నేడు నోటీసులు రాగానే రోడ్డుపైనకు వచ్చి ధర్నాలు, రాళ్లు రువ్వడాలు చేయమని పిలుపుని వ్వడం చాలా బాధాకరమన్నారు. ప్రజాస్వామ్య దేశంలో తెలంగాణ రాష్ట్రంలో మరో నియంత పాలన సాగుతుందన్నారు. కవితకు తాను ముందుగానే అరెస్ట్ అవుతాననే విషయం తెలుసునని, అవినీతిలో విచారణ ఎదుర్కొంటున్న ప్రతి ఒక్కరు కవిత పేరునే ప్రస్తావి స్తుంటే కాదని ఏ విధంగా చెప్తారని ఆయన ప్రశ్నించారు. 2014 నుండి 2018 వరకు రెండుసార్లు సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నా ప్రభుత్వంలో ఒక్క మహిళకు కూడా మంత్రి పదవి లేదని, ఆనాడు ఈ విషయంపై ఎందుకు నోరు విప్పలేదని, నేడు జనాభాలో 33 శాతం శాతం మహిళలకు రిజర్వేషన్‌లు ఇవ్వాలని మంత్రుల కేబినెట్‌లోకి ఏడుగురు మహిళలను తీసుకోకపోతే రాజీనా మా ఎందుకు చేయలేదని ఆయన ప్రశ్నించారు. గతంలో ఎంపిగా ఉన్న కవిత ఏనాడు కూడా మహిళా బిల్లు కల్పించాలని నోరు మెదపలేదని, రాష్ట్ర ప్రభుత్వం నుండి కూడా రిజర్వేషన్ కల్పించాలని ఎందుకు ఒత్తిడి చేయలేద న్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌పై నిజంగా బిఆర్ఎస్ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే బిఆర్ఎస్ ఎంపిలతో పార్లమెంట్‌లో లేవనెత్తి బిల్లు పాస్ అయ్యే విధంగా సహకరించాలన్నారు. తెలంగాణ ఆడపడుచులు ఏనాడూ సారా అమ్మి బ్రతకాలని కోరుకోలేదని, కానీ నేడు కవిత ఢిల్లీలో లిక్కర్ స్కామ్ చేసి తెలంగాణ ఆడపడుచుల పరువు తీసిందన్నారు. చేసిన అక్రమ వ్యాపారంపై ఈడి వివరణ ఇవ్వాలని కోరితే కేంద్ర ప్రభుత్వంపై, ఈడిపై అనవసరంగా బురద జల్లే ప్రయత్నం చేస్తుందన్నారు. ఏ తప్పు చేయకపోతే భయం ఎందుకు, వాయిదాలెందుకు నేరుగా ఈడి ముందు హాజరై తమ నిజాయితీని నిరూపించుకుంటే తామే అభినందిస్తామని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏనాడూ మహిళలను తక్కువ చేసి చూడలేదని, మహి ళలకు అందాల్సిన రిజర్వేషన్‌లను చక్కగా అందిస్తూనే వస్తుందని, ఖుద్దు తెలంగాణ గవర్నర్‌గా మహిళనే నియమించింది గుర్తించాలన్నారు. కేంద్ర ప్రభుత్వంపై, బీజేపి పార్టీపై ఎన్ని ఆరోపణలు చేసినా ఎలాంటి నష్టం లేదని, చట్టానికి కేంద్ర ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని, చట్టం తనపని తాను చేసుకుపోతుందని, ఈ విషయాన్ని బిఆర్ఎస్ నాయకులు గమనించాలన్నారు.

సమాజ నిర్మాణంలో మహిళలు కీలకం

మరిపెడ, మార్చి 8 (మనం న్యూస్): సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర కీలకమని, సృష్టికి సమస్త జగతికి మూలం స్త్రీలని, అతివలను గౌరవించిన నాడు దేవతలు మూర్తిభవిస్తారని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. బుధవారం ఆయన మరిపెడ మండల కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆడిటోరియంలో మునిసిపల్ చైర్పర్సన్ గుగులోత్ సింధూర రవి నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గుడిపూడి నవీన్ రావుతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తొలుత ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు, మహిళా కౌన్సిలర్లు, కోఆప్షన్లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం కేక్ కట్చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయా రంగాల్లో రాణిస్తున్న మహిళా ఉద్యోగులను, కార్మికులను ఎమ్మెల్యే సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఇంటికే పరిమితమైన అతివలు నేడు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తున్నారని, భయాన్ని వీడిన మహిళలు ఉన్నత స్థాయికి చేరారని గుర్తుచేశారు. మహిళ పాత్ర సమాజంలో అత్యంత కీలకమని కుటుంబ బాధ్యతల నుంచి మొదలుకుని నేడు ఉద్యోగాల వరకు వారు అన్నింట్లో ముందంజలో ఉన్నారన్నారు. పాశ్చత్య దేశాల మహిళలతో పాటుగా పోటీగా వివిధ రంగాల్లో రాణిస్తూ అందరి ప్రశంసలు పొందుతున్నారన్నారు. తెలంగాణలో మహిళలకు అత్యంత ప్రాధాన్యం కల్పిస్తున్నామని, డోర్నకల్ నియోజకవర్గంలో ప్రజా ప్రతినిధుల్లో 60శాతానికి పైగా అన్ని స్థానాల్లో మహిళలే ఉన్నారన్నారు. అదే విధంగా స్వయం ఉపాధి పొందుతున్న మహిళకు స్త్రీనిధి రుణాలు, గ్రూపు రుణాలు, బ్యాంకర్ల ద్వారా చేయూత, సబ్సిడిలు ఇలా ఎన్నో విధాలుగా మహిళా అభ్యున్నతికి బీఆర్ఎస్ ప్రభుత్వం తొడ్పాటు నిస్తుందన్నారు. అదే విధంగా మహిళల ఆరోగ్యానికి సైతం ప్రభుత్వం పెద్దపీట వేసిందని, మహిళల్లో రక్త హీనతను తగ్గించి వారిని ఆరోగ్యంగా ఉంచేందుకు ఆరోగ్య లక్ష్మి అనే కొత్త సంక్షేమ పథకం తీసుకొస్తున్నట్లు తెలిపారు. స్త్రీ గర్భందాల్చినప్పటి నుంచి ప్రసవించి పిల్లవాడు ఆరేళ్లు వచ్చే వరకు ప్రతి ఒక్క బాధ్యత తెలంగాణ ప్రభుత్వమే భరిస్తుందని గర్తించారు. దేశంలో మరే ప్రభుత్వం కూడా అందించనంతగా అతివకు చేయూతనందిస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ అన్నారు. కళ్యాణలక్ష్మి, షాదిముబార్, 102, కేసీఆర్ కిట్, న్యూట్రిషియన్ కిట్, వితంతు పింఛన్లు, ఆసరా పింఛన్లు, ఇలా ఎన్నో విధాల మహిళల సంక్షేమానికి కృషి చేస్తున్నామన్నారు. ఇంత కృషి చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్నిగెలి ఎంచాలని, మరో మారు దీవించి బంగారు తెలంగాణలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు రేఖ లతితా, గంధసిరి ఉపేంద్ర, బోడ పద్మ, కౌసళ్య, మాచర్ల స్రవంతి, ఎడెళ్లి పరశురాములు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పల నాగేశ్వర రావు, వైద్యాధికారి డా. గుగులోత్ రవి నాయక్, మునిసిపల్ కమిషనర్ సత్యనారాయణ రెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు జర్పుల కాలునాయక్, పట్టణ ఎస్టీ సెల్ అధ్యక్షుడు జాటోత్ బాలాజీ, వివిధ విభాగాల్లో పని చేస్తున్న మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

ఉమెన్ క్లినిక్

- మహిళల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

చిన్నకోడూరు, మార్చి 08, మనం న్యూస్ః మహిళల ఆరోగ్య రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య మహిళ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని జెడ్పి చైర్పర్సన్ రోజారాధాకృష్ణ శర్మ, ఎంపిపి మాణిక్యరెడ్డిలు అన్నారు. అంతర్జాతీయమహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి మహిళా ఆరోగ్యంగా ఉండాలనే సదుద్దేశ్యంతో సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావులు కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారన్నారు. జిల్లా వ్యాప్తంగా 13 ప్రభుత్వ ఆసుపత్రులలో ఈ కార్యక్రమం ప్రారంభమైందన్నారు. ప్రతి మంగళవారం ప్రత్యేకంగా ఉమన్ క్లినిక్‌లు నిర్వహించి మహిళలు ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలకు చెక్ పెట్టనున్నారన్నారు. దవాఖానాకు వచ్చే మహిళలకు బిపి, షుగర్‌తోపాటు మొత్తంగా 57 పరీక్షలు చేస్తారని తెలిపారు. ఈ సేవలను మహిళలు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ కాశీనాథ్, రాష్ట్ర కో ఆర్డినేటర్ శ్రీదేవి, డా. సరిత, ఎంపిడిఓ శ్రీనివాస్, రైబస జిల్లా సభ్యులు మేడికాయల వెంకటేశం, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు కాముని ఉమేష్‌చంద్ర, పార్టీ మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్, సీనియర్ నాయకులు కొండం రవిందర్‌రెడ్డి, వైద్య సిబ్బంది సూర్యప్రకాష్, మల్లికార్జున్, అజ్మత్ బేగం, సత్యలింగం తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ హామీల అమలుకై సీపీఐ ప్రజా పోరు యాత్ర

మరిపెడ, మార్చి 8 (మనం న్యూస్): కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ సాక్షిగా ఇచ్చిన రాష్ట్ర విభజన హామీల అమలుకై ఈనెల 25 నుండి ఏప్రిల్ 5 వరకు కొనసాగే సిపిఐ ప్రజాపోరు పాదయాత్ర జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి పిలుపునిచ్చారు.బుధవారం మరిపెడ మండల కేంద్రంలో స్థానిక శ్రీనివాస కాలేజీ యందు సిపిఐ మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ నిరంతరం శ్రామిక జనం పక్షాన నిలబడి అనేక ప్రజా పోరాటాలు చేస్తున్న భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రజల పక్షాన పోరాడుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలకు ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరుతూ మార్చి 25 నుండి ఏప్రిల్ 5వ తారీఖు వరకు ప్రజా పోరు యాత్ర సాగుతుందని పేర్కొన్నారు. 25న బయ్యారంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కునంనేని సాంబశివరావు ఈ యాత్రను ప్రారంభిస్తారన్నారు. మహబూబాబాద్ జిల్లాలో మూడు రోజులపాటు యాత్ర కొనసాగుతుందని, 26న మహబూబాద్ జిల్లా కేంద్రంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు అనే ఉమ్మడి వరంగల్ జిల్లాలో హనుమకొండ, వరంగల్, భూపాలపల్లి, ములుగు ,జనగామ, జిల్లాల సమగ్ర అభివృద్ధికై కోరుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు పూర్తి అయిన నేటికీ పార్లమెంట్ సాక్షిగా ఇచ్చిన విభజన హామీలైన బయ్యారంలో ఉక్కు పరిశ్రమ కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ గిరిజన యూనివర్సిటీ లను ఏర్పాటు చేయకపోవడం కేంద్ర ప్రభుత్వ రాజకీయ దివాలా కోరు విధానానికి నిదర్శనమని అన్నారు. మోడీ ప్రభుత్వం మోయలేని భారాలు వే స్తూ ప్రజా రంగ సంస్థలను కార్పొరేట్లకు కారు చౌకగా కట్టబెట్టడం సిగ్గు సేటుఅన్నారు.దేవుడి పేరుతో కుల మత ప్రాంత విద్వేషాలను రెచ్చగొడుతూ మరోపక్క రాజ్యాంగ సంస్థలను దుర్వినియోగం చేస్తూ ప్రతిపక్ష పార్టీలను అస్థిరపరిచే విధానాలను అవలంబిస్తుందని తీవ్రంగా మండిపడ్డారు.సిపిఐ ప్రజా పోరు పాదయాత్రల ను ప్రజలు పెద్ద ఎత్తున విజయవంతం చేసి కేంద్ర ప్రభుత్వ విధానాలకు చరమగీతం పాడడానికి పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు పోగుల శ్రీనివాస్ గౌడ్, సిపిఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు ఎండి రషీద్, సిపిఐ పట్టణ కార్యదర్శి మల్లెపాక యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఇంటిని గుడిగా మార్చే దేవతామూర్తి స్త్రీ

తొర్రూరు, మార్చి 8 (మనం న్యూస్) : ఇంటిని గుడిగా మార్చే దేవతా మూర్తి స్త్రీ అని స్త్రీ లేకుండా ఈ సృష్టే లేదని కొమ్మనపల్లి ప్రధానోపాధ్యాయులు రాయి పెల్లి యాకయ్య అన్నారు. కొమ్మనపల్లి ప్రాథమిక పాఠశాల లో రాయి పెల్లి యాకయ్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మహిళలను సన్మానించారు.ఈ కార్యక్రమం ను పురస్కరించుకుని యాకయ్య గారు మాట్లాడుతూ చిన్నప్పుడు పసి బిడ్డగా,కూతురిగా, చెల్లిగా,అక్కగా,భార్యగా,కోడలిగా,తల్లిగా,తల్లికి తల్లిగా నవ్వునూ,ఏడుపునూ కలిపి దిగమింగి ఇంటినే గుడి చేసే దేవతా మూర్తి స్త్రీ అని కొనియాడారు.ప్రతి కుటుంబం లో స్త్రీ పాత్ర చాలా కీలకమైనదని స్త్రీ ని గౌరవించడం మన సంప్రదాయం అని ప్రతి ఒక్కస్త్రీ అక్షరాస్యులై కుటుంబాన్ని చక్కదిద్దు కోవాలని అప్పుడే సంస్కారవంతమైన, నైతిక విలువలతో కూడిన మంచి సమాజం తయారవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద రవీంద్రకుమార్ గ్రామ సర్పంచ్ పాడ్య రమేష్,గ్రామ పెద్దలు బాసు నాయక్,మహిళలు కౌసల్య,కల్యాణి,వినోద,యాకమ్మ, బేబీ,కాంతి,మంగమ్మ,రజిత,ప్రమీల,కైలా తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల అక్రమ అరెస్టు సిగ్గు చేటు

తొర్రూరు, మార్చి 8 (మనం న్యూస్): తొర్రూర్‌లో మంత్రి కేటీఆర్ పర్యటన సందర్భంగా బిజెపి నేతలను అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేసి నర్సింహులపేట పోలీసు స్టేషన్ లో నిర్బంధించడం సిగ్గు చేటని బీజేపీ రాష్ట్ర నాయకులు నియోజకవర్గ ఇన్చార్జి పెదగాని సోమయ్య అన్నారు.మంత్రి కేటీఆర్ పర్యటన పేరు మీద పట్టణంలో మొత్తం షాపులు బంద్ చేసి కర్ఫ్యూ వాతావరణం స్రృష్టించారని తెలిపారు.రాష్ట్రంలో ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ నియంత్రృత్వ, నిరంకుశ పాలన కొనసాగుతోంది అని తెలిపారు.మహిళలపై అత్యాచారాలు హత్యలు దాడులు పేట్రేగిపోతున్నా కేసీఆర్ సర్కారు మొద్దు నిద్ర వీడడం లేదు అని తెలిపారు.మహిళా రక్షణ లో కేసీఆర్ సర్కారు పూర్తిగా వైఫల్యం చెందిందని ప్రీతి నాయక్ ఘటనపై ఇంత వరకూ కేసీఆర్ స్పందించక పోవడం సిగ్గు చేటని,లిక్కర్ స్కాం లో జైలుకెళ్లిన ఢిల్లీ మంత్రి సిసోడియా పై కేసిఆర్ సానుభూతి తెలియజేసి గిరిజన బిడ్డకు ఇంత అన్యాయం జరుగుతుంటే చోద్యం చూస్తూ తన దొరతనాన్ని మరోసారి నిరూపించుకున్నాడు అని తెలిపారు.కేటీఆర్ పర్యటన నేపథ్యంలో కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడమే అని,ఆ డబ్బుతో పట్టణంలో పేదలకు ఉపయోగకరమైన పనులు చేస్తే బాగుండు అని తెలిపారు.మంత్రి కేటీఆర్ పర్యటన తో తొర్రూరు పట్టణానికి కొత్తగా ఒరిగేదేమీ లేదని ఎద్దేవా చేశారు.లిక్కర్ స్కాం లో త్వరలో కేసిఆర్ కూతురు కవిత జైలుకు వెళ్ళడం ఖాయం అని తెలిపారు.ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ నియంత్రృత్వ పాలన అహంకార పాలనకు చేస్తున్న కేసిఆర్ సర్కారు కు కాలం చెల్లింది అని, రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ ఆధ్వర్యంలో పేదల ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమని జోస్యం చెప్పారు. అరెస్టు అయిన వారిలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్, తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, జిల్లా కార్యదర్శి పరుపాటి రాం మోహన్ రెడ్డి, ఓబీసీ మోర్చ రాష్ట్ర నాయకులు జలగం వెంకన్న, జిల్లా అధ్యక్షుడు కస్తూరి పులేందర్, ఎస్సీ మోర్చ మహా బాద్ పార్లమెంట్ ఇంఛార్జి అలిసేరి రవిబాబు,బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మనబోయిన కుమార్, బీజేపీ దంతాలపల్లి మండల అధ్యక్షుడు సందెల శ్రీనివాస్,బీజేవైఎం అర్బన్ ప్రధాన కార్యదర్శి నూకల నవీన్, ప్రదీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీ ఏరియాలో ఇటుక బట్టీలకు ప్రభుత్వ అనుమతులు తప్పనిసరి

బయ్యారం, మార్చి 8 (మనం న్యూస్): మండలంలో గత కొద్ది రోజులుగా అనుమతులు లేకుండా ఇటుక బట్టీలనిర్వహణపైకొంత మంది గ్రీవెన్స్ లో పిర్యాదు మేరకు దీనిపై జిల్లా కలెక్టర్ కె .శశాంక్ స్పదించి 40మంది ఇటుక బట్టీల యజమానులు జిల్లా వాటి అనుబంద శాకల అధికారులతో సమన్వయ సమావేశంను బుదవారం మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసి సమావేశం నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ ,ఆర్డిఓ కొమురయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆర్డిఓ మాట్లాడుతూ మండలంలో అనుమతులు లేకుండా ఇటుక బట్టీలు నిర్వహన జరుగుతున్నట్లు మా దృష్టికి గ్రీవెన్స్ లో పీసాచట్ట పరిదిలో లేవని , కొంతమంది పిర్యాదు చేశారని తెలిపారు .అనుమతులు లేకుండా ఏజెన్సీలో ఇటుక బట్టీల నిర్వహన నేరం అని అనుమతులు తీసుకున్న తరువాత కొనసాగించాలని అన్నారు . దీనిలో చట్టం అందరికి సమానమే అని గిరిజనులు , గిరిజనేతరులు ఎవరైనా బట్టీలు నిర్వహించాలంటే ప్రభుత్వ అనుమతులు తప్పని సరి అన్నారు .బట్టీల యజమానుల సమస్యలను ఏజెన్సీలో స్మాల్ స్కేల్ ఇండస్ట్రీ కింద పనులు చేసుకొని పలువురికి ఉపాది కల్పిస్తున్నట్లు ఆర్డిఓ కు విన్న వించారు .వివిదశాకలఅధికారుల బట్టీ సమస్యల అనుమతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. బట్టీ యజమానులుమాట్లాడుతూఈ ప్రాంతం లో గత యాబై సంవత్సరాల నుండి చిన్న పరిశ్రమలను ఏర్పాటు చేసుకొని ఎంతో మంది కార్మికులకు ఉపాది కల్పిస్తూ పంచాయితికి, మండలానికి, గృహ అవసరాల వారికి , ప్రభుత్వం వారికి ఆదాయం సమకూర్చుతూ తమ జీవనం గడుపుతున్నామని అధికారులకు తమ గోడును విన్న వించారు. ఇప్పటికిప్పుడు ఇటుక బట్టీలను కాళీ చేయమంటే లేబర్ కు లక్షల్లో అడ్వాన్స్ లు చెల్లించామని ఆవేదన వ్యక్తం చేశారు. బట్టీల ద్వారా మైనింగ్ రాయల్టి మైనింగ్ , 3 వేల కార్మికులు ద్వారా సంవత్సరానికి ప్రభుత్వానికి 80 లక్షల ఆదాయం ఇటుక బట్టీల ద్వారా రెవిన్యూ ఆదాయం వస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనింగ్ ఏడిఇంచార్జి రవీందర్ , లేబర్ఆఫీసర్ రమేష్, ఇరిగేషన్ ఏఇ శ్రీకాంత్ , కొత్త పేట , బయ్యారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, ఫారెస్టు బీట్ అధికారి రవి తదితరులు తెలిపారు.

మహిళలకు సముచిత స్థానం కల్పించడంలో ప్రభుత్వం విఫలం

సిద్దిపేట అర్బన్, మార్చి 08, మనం న్యూస్ః రాష్ట్రంలో మహిళలకు సముచిత స్థానం కల్పించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్ అన్నారు. సిద్దిపేటలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మున్సిపల్ మహిళా పారిశుద్ధ్య కార్మికులను అత్తు ఇమామ్ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు, హత్యలు జరుగుతున్నా వాటిని నియంత్రించడంలో ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోవడం లేదని ఆరోపించారు. వరంగల్‌లో వైద్య విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడి, మృతి చెందాక వారి కుటుంబానికి ప్రభుత్వం సరైన న్యాయం చేయలేదని ఆరోపించారు. ప్రభుత్వం కూడా మహిళా మంత్రులకు సరైన పదవి ఇవ్వలేదన్నారు. మహిళలు ఆర్థికంగా రాణించేందుకు సీఎం కేసీఆర్ మహిళలకు ఉద్యోగాలు కల్పించడం లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీతోనే మహిళలకు సముచిత స్థానం కల్పించడం సాధ్యమవుతుందన్నారు. కాంగ్రెస్ మైనార్టీ పట్టణ అధ్యక్షులు సయ్యద్ అతిక్, సిద్దిపేట పట్టణ ప్రధాన కార్యదర్శి గ్యాదరి మధు, యువజన కాంగ్రెస్ నాయకులు గయజుద్దీన్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేట

మండలంలో నక్సలైట్ల గ్రూపుల కలకలం..!

బయ్యారం, మార్చి 8 (మనం న్యూస్): బయ్యారం మండలంలో నక్సలైట్ల గ్రూపుల పేరుతో రిటైర్మెంట్ ఉద్యోగిని కిడ్నాప్ చేసి అతనిని అటవి ప్రాంతంలో రెండు రోజులు బంధించి అతని నుండి లక్షల రూపాయలు వసూలు చేసి బయటకుపంపిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చినట్లు సమాచారం.. మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని నామాలపాడు పై గుంపుకు చెందిన సింగరేణి ఉద్యోగి ఈ మద్య కాలంలో ఉద్యోగ విరమణ పొందినట్లు సమాచారం. తన వ్యవసాయ భూమిలో మొక్క జొన్న పంట పొలం వద్దకు వెళ్లగా అటు వైపు వచ్చిన కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు నక్సలైట్లమని చెప్పి ఆయనను గత పది రోజుల క్రితం అపహరించి మండలంలోని చింతోని గుంపు అటవీ ప్రాంతంలో బందించి వారి బందువులకు సమాచారం ఇచ్చి న కిడ్నాపర్లు 5 లక్షలు డిమాండ్ చేయడంతో ఆ డబ్బులు ఇచ్చి బయట పడినట్లు సమాచారం. గతంలో మండలంలో నక్సలైట్లు లెటరు ప్యాడులు తయారు చేసికొందరు కార్ల లో తిరిగి పలువురిని బెదిరింపులకు గురిచేసి లక్షల రూపాయల వసూళ్లు చేసిన సంఘటన మరువక ముందే ఈ మద్య కాలంలో ఈ సంఘటన చోటు చేసుకోవడం మండలంలో పలువురికి చర్చానీయాంశంగా మారింది.దీనిపై సమాచారం అందుకున్న జిల్లా పోలీసు ఇంటలిజెన్స్ అధికారులు కిడ్నాప్ గురైన బాదితుడు ను తీసుకొని గత వారం రోజుల క్రితం కేసు విచారణ నిమిత్తం సంఘటన ప్రాంతంలోని ప్రదేశాలు చూపినట్లు తెలుస్థుంది. దీనిపై స్తానిక సిఐ బాలాజి ని వివరణకు ప్రయత్నించగా వారు అందుబాటులో లేరు. దీనిపై పోలీసులు నక్సలైట్లా లేక నఖీలీలా అనే కోణంలో లో లోతుగా దర్యాప్తు చేస్తున్నట్లు పలువురి ద్వారా పక్కా సమాచారం.

మహిళలకు అవకాశంలో సగభాగం వాటా ఇవ్వాలి

చేర్యాల, మార్చి 08, మనం న్యూస్ః సమాజంలో మహిళలకు రక్షణ కల్పించాలని, ఉత్పత్తిలో సగభాగమైన మహిళలకు వాటాలో సగభాగం కల్పించాలని శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ దాసరి కళావతి డిమాండ్ చేశారు. చేర్యాల పట్టణ కేంద్రంలోని శివాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సదస్సు దాసరి పద్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా దాసరి కళవతి మాట్లాడుతూ కేంద్రంలో బీజేపి ప్రభుత్వం మహిళలకు రక్షణ అందించడం లేదని, అనేక చోట్ల అత్యాచారాలు జరుగుతుంటే వాటిని అరికట్టడకుండా మరో వైపు కేంద్ర మంత్రులు సైతం నీచపు మాటలు మాట్లాడుతూ మహిళలను కించపరిచే విధంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఉత్పత్తిలో సగభాగం ఉన్న వాటాలో సగభాగం ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. పని ప్రదేశాల్లో వారికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వాలకు ఉందన్నారు. అందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కఠినమైన చట్టాలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సదస్సులో ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి అత్తిని శారద, రమ రాధ, లావణ్య, సులోచన, నర్సవ్వ, భాగ్యలక్ష్మి, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

పోల్కమ్మ చెరువు వద్దనే దుర్గమ్మ గుడి నిర్మించాలి

చేర్యాల, మార్చి 08, మనం న్యూస్ః చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామంలో పోల్కమ్మ చెరువు వద్ద దుర్గమ్మ గుడి నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. సర్పంచ్ చీపురు రేఖ మల్లేశం గ్రామస్తుల నిర్ణయం మేరకు మెదలకుండా తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని తాము అమ్ముకునే స్థలమైన మార్కెట్ యార్డులో దుర్గమ్మ గుడి నిర్మాణం చేపట్టడం ఏంటని వారు ప్రశ్నించారు. దుర్గమ్మ గుడి నిర్మాణం చేపడితే ఈ ప్రాంతంలో స్థలం సరిపోదని గ్రామసుతలు అన్నారు. పోల్కమ్మ చెరువు వద్ద స్థలం అందుబాటులో ఉన్నందున దుర్గమ్మ గుడి అక్కడే నిర్మించాలని గ్రామస్తులంతా డిమాండ్ చేశారు. ఏఎంసి చైర్మన్ సుంకరి మల్లేశం ప్రజల అభిప్రాయం మేరకే పోల్కమ్మ చెరువు వద్ద దర్గమ్మ గుడి నిర్మాణం చేపట్టాలన్నారు. సర్పంచ్ రేఖ మల్లేశం ఎవరు అడ్డు వచ్చినా ఊరుకునేది లేదని మార్కెట్ యార్డు పరిధిలోనే గుడి నిర్మాణం చేపడుతామని చెప్పడంతో ఇరు వర్గాల మధ్య గంటపాటు గందరగోళం నెలకొంది. గ్రామస్తులు బోయిని రాజు, శ్రీనివాస్, సత్యనారాయణ, మెంట భూమయ్య తదితరులు దుర్గమ్మ గుడి నిర్మాణం పోల్కమ్మ చెరువు వద్దనే చేపట్టాలని నినాదాలు చేయడంతో పోలీసులు ఇరు వర్గాలను సముదాయించేశారు. దీంతో ఆలయ నిర్మాణ కార్యక్రమాలను వాయిదా వేశారు.

మృతుని కుటుంబానికి కత్తి కార్తీక ఆర్థిక సహాయం

మిరుదొడ్డి, మార్చి 08, మనం న్యూస్ః మిరుదొడ్డి మండల పరిధిలోని కొండాపూర్ గ్రామానికి చెందిన వంగ వేణుగౌడ్ (45)అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కత్తి కార్తీక గౌడ్ వారి కుటుంబాన్ని పరామర్శించి రూ. 5 వేల ఆర్థిక సహాయం అందించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ తరుపున అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎర్రోల్ల రాజు, సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నేటి బాలలే రేపటి వీర వనితలు

మిరుదొడ్డి, మార్చి 08, మనం న్యూస్ః నేటి బాలలే రేపటి వీర వనితలని, వారికి చిన్నప్పటి నుండే గౌరవించడం మన సాంప్రదాయమని మిరుదొడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ద్వితీయ సంవత్సరం విద్యార్థి డి. మహేష్ పాల్గొని ప్రథమ బహుమతి సాధించాడు. ఈ మేరకు బుధవారం గజ్వేల్‌లోని మహతి ఆడిటోరియంలో జిల్లా పోలీస్ కమీషనర్ శ్వేత చేతుల మీదుగా ప్రశంసాపత్రం, అవార్డు అందుకున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి వీర వనితలని, వారికి ఇష్టం ఉన్న రంగంలో మహిళలను ప్రోత్సహించడం ద్వారా ఎన్నో అద్భుతాలు సాధించే అవకాశం ఉందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థి మహేష్‌ను కళాశాల అధ్యాపక బృందం అభినందించారు.

మహిళా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

కురవి, మార్చి 8 (మనం న్యూస్): నేడు కురవి మండల కేంద్రములో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై వారు తెలంగాణ జాతిపిత గౌరవ ముఖ్య మంత్రి కెసిఆర్ చారిత్రాత్మక నిర్ణయాలతో మహిళా సాధికారత లక్ష్యంగా మహత్తర సంక్షేమ పథకాలు . కెసిఆర్ నిజమైన మహిళా బంధు. అనంతరం వారు వైద్యురాళ్ళను,సహ ప్రజాప్రతినిధీశులను శాలువాలతో ఘనంగా సత్కరించారు..ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బండి వెంకట్ రెడ్డి, స్థానిక సర్పంచ్ నూతక్కి పద్మనరసింహారావు, యంపిటిసి భాస్కర్,యంపిడిఓ సరస్వతి,డిప్యూటీ డిఎం హెచ్ ఓ ఉమాగౌరి ,వైద్యురాలు విరాజిత,ఏఎన్ఎంలు,ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నాలుగో టెస్టుకు మోదీ..

ఆస్ట్రేలియా ప్రధానితో కలిసి మ్యాచ్ వీక్షణ

అహ్మదాబాద్: బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో భాగంగా గురువారం నుంచి భారత్-ఆస్ట్రేలియా మధ్య అహ్మదాబాద్‌లో ఆరంభమయ్యే ఆఖరిదైన నాలుగో టెస్టుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రత్యేక అతిథిగా హాజరు కానున్నారు. ఆస్ట్రేలియా ప్రధాని ఆంటోని ఆల్బనీస్‌తో కలిసి ఆయన మ్యాచ్‌ను వీక్షించబోతున్నారు. ప్రపంచంలోనే పెద్దదైన నరేంద్ర మోదీ స్టేడియం సామర్థ్యం 1,32,000. కానీ ఒక మ్యాచ్‌కు హాజరైన అభిమానుల లెక్కల్లో మెల్బోర్న్ స్టేడియం (1,00,024)ది ఇప్పటిదాకా రికార్డుగా ఉంది. నాలుగో టెస్టులో అహ్మదాబాద్ మైదానం కనీసం 95 శాతం నిండినా.. మెల్బోర్న్ రికార్డు బద్దలు కావడం ఖాయం. బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో తొలి రెండు టెస్టులను భారత్ నెగ్గగా.. మూడో టెస్టులో ఆసీస్ ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే.

రెండున్నర రోజుల్లోనే ముగింపా..?

టెస్టు మ్యాచ్ అంటే అలా ఉండాలి: గంభీర్

న్యూఢిల్లీ: బోర్డర్ - గావస్కర్ ట్రోఫీలో మూడు టెస్టులు కేవలం రెండున్నర రోజుల్లోనే ముగిశాయి. స్పిన్ పిచ్‌లతో తొలి రెండు టెస్టుల్లో ఆసీస్‌ను మట్టికరిపించిన టీమ్‌ఇండియా.. మూడో మ్యాచ్‌లో మాత్రం ఓటమిని చూసింది. అయితే, నాలుగు టెస్టుల సిరీస్‌లో ఆసీస్‌పై 2-1 ఆధిక్యంలో భారత్ కొనసాగుతోంది. గురువారం నుంచి అహ్మదాబాద్ వేదికగా నాలుగో టెస్టు మ్యాచ్ ప్రారంభం కానుంది. మూడో టెస్టు జరిగిన ఇందౌర్ మైదానానికి ఐసీసీ మూడు డీమెరిట్ పాయింట్లను కేటాయించింది. అయితే, టెస్టు మ్యాచ్‌లు కేవలం రెండున్నర రోజుల్లోనే ముగియడంపై మాజీ క్రికెటర్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తాజాగా టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ గౌతమ్ గంభీర్ కూడా పిచ్ పరిస్థితి, టెస్టులు త్వరగా ముగియడంపై కీలక వ్యాఖ్యలు చేశాడు.''టర్నింగ్ ట్రాక్స్ మీద ఆటడం చాలా కష్టమని నాకూ తెలుసు. కానీ, కేవలం రెండున్నర రోజుల్లోనే టెస్టులు ముగియడం మాత్రం సరైందికాదు. ఎప్పుడైనా సరే పోటాపోటీగా మ్యాచ్ల ముగింపు ఉండాలని కోరుకుంటాం. దానికి ఉదాహరణ.. చివరి వరకు ఉత్కంఠభరితంగా సాగిన ఇంగ్లాండ్, న్యూజిలాండ్ టెస్టు మ్యాచ్నే తీసుకోండి. ఒక్క పరుగు తేడాతో కివీస్ విజయం సాధించింది. ఒకవేళ అలా కాకపోయినా.. కనీసం 4వ లేదా 5వ రోజుకైనా మ్యాచ్ సాగాలి. అంతేకానీ, కేవలం రెండున్నర రోజుల్లోనే టెస్టు పూర్తి కావడం మాత్రం బాగాలేదు'' అని చెప్పాడు.గతతరం ఆటగాళ్లతో పోలిస్తే ఇప్పటితరం ప్లేయర్లు స్పిన్ బౌలింగ్‌ను సరిగ్గా ఆడగలరా..? అనే ప్రశ్నకు గంభీర్ సమాధానం ఇచ్చాడు. ''ఈ విషయంపై కచ్చితంగా మాత్రం చెప్పలేను. పుజారా, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ చాలా చక్కగా స్పిన్ బౌలింగ్ను ఎదుర్కోగలరు. విరాట్, పుజారాకు వందకుపైగా టెస్టులు ఆడిన అనుభవం ఉంది. స్పిన్, ఫాస్ట్ బౌలింగ్ను అద్భుతంగా ఆడితేనే అలాంటి వంద మార్కు చేరుకునేందుకు అవకాశం ఉంటుంది. అయితే, ఇప్పుడు డీఆర్ఎస్ చాలా కీలక పాత్ర పోషిస్తోంది. గతంలో డీఆర్ఎస్ లేకుండా, ఫ్రంట్ఫుట్కు వచ్చినా ఎల్బీ కాకుండా ఉండేవారు. కానీ, ఇప్పుడు టెక్నిక్ను మార్చుకుంటూ ముందుకు సాగాలి. లేకపోతే త్వరగా ఆటగాడు పెవిలియన్కు చేరతాడు. దాని గురించి (డీఆర్ఎస్ ప్రభావం) మాత్రం అభిమానులు ఎక్కువగా మాట్లాడరు'' అని గంభీర్ వెల్లడించాడు.

న్యూజిలాండ్‌లో బుమ్రా సర్జరీ విజయవంతం..

క్రికెట్ రీఎంట్రీ అప్పుడే..

న్యూఢిల్లీ: కొంతకాలంగా వెన్నునొప్పితో బాధపడుతున్న భారత స్టార్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రాకు శస్త్రచికిత్స పూర్తయినట్లు తెలుస్తోంది. శస్త్ర చికిత్స కోసం బుమ్రాను బీసీసీఐ న్యూజిలాండ్‌కు పంపించింది.జోఫ్రా ఆర్చర్ (ఇంగ్లండ్), షేన్ బాండ్ (న్యూజిలాండ్)కు సర్జరీ చేసిన డాక్టర్ రోవన్ షాటెన్.. బుమ్రాకు చికిత్స అందించాడు. ఆ సర్జరీ విజయంవంతం అయిందని క్రిక్ బజ్ ఓ నివేదికలో తెలిపింది. అయితే, బుమ్రా పూర్తిగా కోలుకుని మైదానంలోకి వచ్చి మళ్లీ ఆడాలంటే దాదాపు ఆరునెలల సమయం పట్టొచ్చు. దీంతో బుమ్రా డబ్ల్యూటీసీ ఫైనల్, ఆసియా కప్లకు దూరం కానున్నాడు. పూర్తి ఫిట్ నెస్ సాధిస్తే అక్టోబర్, నవంబర్‌లో జరిగే వన్డే వరల్డ్ కప్‌లో ఆడే అవకాశం దక్కొచ్చు.న్యూజిలాండ్‌లోని క్రిస్ట్ చర్చ్ పట్టణంలో బుమ్రాకు శస్త్రచికిత్స జరిగింది. ఈ శస్త్ర చికిత్స విజయవంతమైనట్లు, దీని నుంచి ఆయన కోలుకుంటున్నట్లు క్రిక్ బజ్ వెల్లడించింది. బీసీసీఐ పర్యవేక్షణలోని బుమ్రాకు ఈ శస్త్రచికిత్స జరిగింది. ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్న బుమ్రా పూర్తిగా కోలుకోవడానికి మరి కొంత సమయం పట్టే అవకాశం ఉంది. దీంతో రాబోయే ఐపీఎల్, ఆ తర్వాత జరిగే ఆసియా కప్లో కూడా బుమ్రా ఆడే అవకాశం లేదు. గత ఆగస్టులో గాయపడ్డ బుమ్రా అప్పటి నుంచి ఆటకు దూరమయ్యాడు. వెన్ను నొప్పి కారణంగా సెప్టెంబర్లో జరిగిన ఆసియా కప్-2022, టీ20 వరల్ కప్, తాజా బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ వంటి కీలక టోర్నీలకు కూడా బుమ్రా దూరమయ్యాడు. త్వరలో ప్రారంభం కానున్న ఐపీఎల్ టోర్నీకి కూడా అందుబాటులో ఉండటం లేదు. ఇది ఐపీఎల్లో బుమ్రా ప్రాతినిధ్యం వహిస్తున్న ముంబై ఇండియన్స్ జట్టుకు గట్టి ఎదురుదెబ్బగానే చెప్పాలి. సర్జరీ పూర్తైన బుమ్రా కనీసం 24 వారాలపాటు విశ్రాంతి తీసుకోవాల్సి ఉంది. దీంతో కనీసం సెప్టెంబర్ వరకు అతడు ఆటకు దూరంగా ఉండాలి. ఈ నేపథ్యంలో ఆ తర్వాత స్వదేశంలో ప్రారంభమయ్యే వన్డే వరల్ కప్కు మాత్రమే బుమ్రా అందుబాటులోకి వస్తాడు. అంటే ఏడాదికిపైగా బుమ్రా జాతీయ జట్టుకు దూరమవుతున్నాడు.

జడేజాతో కష్టం..

ప్రతి బంతికి అప్పీల్ చేయమంటాడు

కెప్టెన్ రోహిత్ శర్మ

న్యూఢిల్లీ: బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో మొదటి రెండు టెస్టుల్లో విజయం సాధించి మంచి ఊపు మీదున్న టీమ్‌ఇండియాకు మూడో టెస్టులో కంగారులు షాకిచ్చారు. స్పిన్ అస్త్రంతో చెలరేగి భారత్ను ఓడించారు. ఈ మ్యాచ్‌లో స్వయం తప్పిదాలు కూడా టీమ్‌ఇండియా ఓటమికి కారణమయ్యాయి. మూడో టెస్టులో డీఆర్ఎస్‌లను సరిగ్గా వినియోగించుకోలేదు. మొదటి రోజే అన్ని రివ్యూలను వినియోగించుకుని తర్వాత సమీక్ష అవకాశాలు లేక ఇబ్బందిపడింది. మూడో టెస్టులో డీఆర్ఎస్ విషయంలో భారత్ సరైన నిర్ణయాలు తీసుకోలేదని, నాలుగో టెస్టులో ఈ తప్పిదాలను సరిదిద్దుకుంటామని కెప్టెన్ రోహిత్ శర్మ చెప్పాడు.'అవును మేం గత మ్యాచ్‌లో డీఆర్ఎస్ విషయంలో సరైన నిర్ణయాలు తీసుకోలేదని అంగీకరిస్తున్నాం. డీఆర్ఎస్‌కు వెళ్లడం కష్టం. ముఖ్యంగా రవీంద్ర జడేజాతో. అతను ప్రతి బంతిని ఔట్ అని భావిస్తాడు. ఆ మ్యాచ్‌లో చేసిన తప్పులను నాలుగో టెస్టులో సరిదిద్దికుంటామని ఆశిస్తున్నాం. దీనిపై మేం చర్చించుకుంటాం. ఈ మ్యాచ్లో డీఆర్ఎస్‌ను సరిగ్గా వినియోగించుకుంటామని భావిస్తున్నాం' అని రోహిత్ శర్మ వివరించాడు. మార్చి 9 నుంచి అహ్మదాబాద్ వేదికగా భారత్, ఆస్ట్రేలియా మధ్య నాలుగో టెస్టు ప్రారంభంకానుంది. ఈ మ్యాచ్‌లో ఎలాగైనా విజయం సాధించి సిరీస్‌ను 3-1 తేడాతో కైవసం చేసుకోవడంతో పాటు డబ్ల్యూటీసీ ఫైనల్‌కు దూసుకెళ్లాలని టీమ్‌ఇండియా భావిస్తోంది.

శ్రీకర్ భరత్‌కు మద్దతుగా నిలిచిన ద్రవిడ్

న్యూఢిల్లీ: తెలుగు కుర్రాడు శ్రీకర్ భరత్ ప్రస్తుతం ఆస్ట్రేలియాతో నాలుగు టెస్టుల సిరీస్‌లో ఆడుతున్నాడు. అయితే గత మూడు టెస్టుల్లో 8, 6, 23, 17, 3 పరుగులు మాత్రమే చేశాడు. దీంతో నాలుగు టెస్టుకు అతడిపై వేటు తప్పదనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. అందుకు తగ్గట్లుగానే మరో యువ బ్యాటర్ ఇషాన్ కిషన్ అహ్మదాబాద్ టెస్టు కోసం తీవ్రంగా సాధన చేస్తున్న ఫొటోలు సోషల్ మీడియాలో దర్శనమిచ్చాయి. అతడి శిక్షణను టీమ్‌ఇండియా ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్ దగ్గరుండి పర్యవేక్షించినట్లు వార్తలు వచ్చాయి. దీంతో గురువారం నుంచి ప్రారంభమయ్యే టెస్టుకు తుది జట్టులో భరత్‌కు బదులు ఇషాన్ వస్తాడని అనుకుంటున్న వేళ.. రాహుల్ ద్రవిడ్ మాత్రం భరత్‌కు మద్దతుగా మాట్లాడాడు. ప్రెస్ కాన్ఫరెన్స్‌లో విలేకర్లు భరత్ ప్రదర్శనపై ప్రశ్నకు ద్రవిడ్ సమాధానం ఇచ్చాడు.''భరత్ ప్రదర్శనపై మేం ఎలాంటి ఆందోళన చెందడం లేదు. అతడి దృక్పథంపై మళ్లీ ప్రశ్నలు వస్తున్నాయి. సవాళ్లు, పరిస్థితులను అర్థం చేసుకొని ఆడేందుకు ప్రయత్నిస్తాడు. మూడో టెస్టులో భరత్ గొప్పగా రాణించనప్పటికీ.. తొలి ఇన్నింగ్స్లో అతడు చేసిన 17 పరుగులు మాత్రం చాలా కీలకం. దిల్లీలోనూ చాలా పాజిటివ్గా ఆడాడు. కఠినమైన పిచ్‌లపై కాస్త అదృష్టం కలిసిరావాల్సి ఉంటుంది. కానీ, భరత్‌కు అదే కలిసిరాలేదు. అయితే, అతడు ఆడే విధానం బాగుంది. అందుకే భరత్ బ్యాటింగ్‌పై ఆందోళన చెందకుండా మరింత దృష్టిపెడతాం'' అని రాహుల్ ద్రవిడ్ మద్దతుగా నిలిచాడు.శ్రీకర్ భరత్ బ్యాటింగ్‌లో కాస్త నిరాశపరిచినప్పటికీ.. కీపింగ్ నైపుణ్యం మాత్రం ఆకట్టుకుంది. డీఆర్ఎస్‌లు తీసుకోవడంలో కెప్టెన్ రోహిత్ శర్మ నమ్మకాన్ని దక్కించుకున్నాడు. ఇక నాలుగో టెస్టు భారత్‌కు కీలకంగా మారింది. ఇందులో విజయం సాధిస్తేనే టీమ్‌ఇండియా ప్రపంచ టెస్టు ఛాంపియన్షిప్ ఫైనల్‌కు దూసుకెళ్లే అవకాశాలు మెరుగవుతాయి. లేకపోతే శ్రీలంక - న్యూజి లాండ్ సిరీస్ ఫలితంపై ఆధారపడాల్సిన పరిస్థితి ఉంటుంది. అహ్మదాబాద్ వేదికగా జరిగే ఈ మ్యాచ్‌ను ప్రత్యక్షంగా దాదాపు లక్ష మందికిపైగా వస్తారనే అంచనా ఉంది. అలాగే భారత ప్రధాని నరేంద్ర మోదీ, ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోని వీక్షించేందుకు వస్తారు.

రవిశాస్త్రి వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించిన రోహిత్

న్యూఢిల్లీ: బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో తొలి రెండు టెస్టుల్లో అద్భుత విజయాలను నమోదు చేసిన టీమ్‌ఇండియా.. మూడో మ్యాచ్‌లో ఓటమిని మూటగట్టుకుంది. ఈ ఓటమిపై మాజీ కోచ్ రవిశాస్త్రి చేసిన వ్యాఖ్యలపై కెప్టెన్ రోహిత్ శర్మ ఘాటుగా స్పందించాడు. 'అతి విశ్వాసమే' మూడో టెస్టులో టీమ్‌ఇండియా కొంపముంచిందని ఓటమి అనంతరం కామెంటరీ బాక్స్‌లో ఉన్న రవిశాస్త్రి వ్యాఖ్యలు చేశాడు. ఈ వ్యాఖ్యలపై రోహిత్ తాజాగా మాట్లాడుతూ.. బయటి వ్యక్తులు చేసే ఇలాంటి వ్యాఖ్యలు చెత్తగా ఉన్నాయని అసంతృప్తి వ్యక్తం చేశాడు. 'నిజాయితీగా చెప్పాలంటే.. మేం రెండు మ్యాచ్లు గెలిచాం. బయటి వ్యక్తులేమో అతి విశ్వాసం అంటున్నారు. ఈ వ్యాఖ్యలు చెత్తగా ఉన్నాయి. ఎందుకంటే.. మేం నాలుగు మ్యాచ్లో ఉత్తమ ప్రదర్శన ఇచ్చేందుకే ప్రయత్నిస్తాం. రెండు మ్యాచ్లో గెలవడం ద్వారా మనం ఆగిపోకూడదు. ఇలాంటి వ్యాఖ్యలు చేసే బయటి వ్యక్తులు.. ముఖ్యంగా డ్రెస్సింగ్ రూమ్లో భాగం కాని వాళ్లకు.. మాలో డ్రెస్సింగ్ రూమ్లో ఏం చర్చ జరుగుతుందో వాళ్లకు ఏం తెలుస్తుంది' అంటూ రోహిత్ మండిపడ్డారు. 'మేం అన్ని మ్యాచ్‌లలో మంచి ప్రదర్శన ఇవ్వాలనుకుంటున్నప్పుడు.. బయటి వ్యక్తులు చేసే ఇలాంటి వ్యాఖ్యలను పట్టించుకోం' అని రోహిత్ స్పష్టం చేశాడు.'ఇది అతి విశ్వాసం కాదు.. కనికరం లేకుండా ఆడటం. ప్రత్యర్థి జట్టుకు ఏ చిన్న అవకాశం ఇవ్వకుండా నిర్దాక్షిణ్యంగా ఆడాలని ప్రతి క్రికెటర్ మైండ్లో ఉంటుంది. మేం అదే మైండ్సెట్తో ఆడతాం' అంటూ రోహిత్ వివరించాడు.బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో చివరి టెస్టు.. అహ్మదాబాద్ వేదికగా ఈ నెల 9 నుంచి ప్రారంభం కానుంది.

అభిమానులు లేనిదే నాలాంటి కళాకారులు లేరు..

అభిమానులు లేనిదే నాలాంటి కళాకా రులు లేరన్నారు నటసింహ, టీడీపీ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ.. విజయవాడలో వేగా జ్యూవెలరీ షోరూంను ప్రజ్ఞా జైస్వాల్, వేగా జ్యూవెలరీ సంస్థల ప్రతినిధులు నవీన్ కుమార్, సుధాకర్‌లతో కలిసి ప్రారంభించిన ఆయన.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వేగా జ్యువెలర్స్ ప్రారంభోత్సవానికి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు.. చాలా మంది బంగారు షాపు ప్రారంభోత్సవానికి వస్తున్నానంటే రకరకాలుగా మాట్లాడుకున్నారు.. ఆయన నాకేమీ పర్వాలేదు.. తెలుగువారిని ముందుండి నడిపించడంలో నేనెప్పుడూ ముందుంటానని చెప్పుకొచ్చారు.. ఇక, మా ఇంటి పేరుతో ఉన్న నందమూరి రోడ్ లో ఈ షోరూంను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు బాలయ్య.మహిళలకు ఎంతో ఇష్టమైనవి ఆభరణాలు కమ్మలు, గాజులు, బంగారుపు నగలను భర్తలతో చెప్పి కొనిచ్చుకోండి అంటూ మహిళలకు సూచించిన బాలయ్య.. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.. మహిళలు అన్ని రంగాల్లో ముందున్నారు.. మన తెలుగింటి ఆడపడుచులు ప్రపంచవ్యాప్తంగా ఎక్కడ ఉన్న వారందరికీ కూడా నా ప్రత్యేక అభినందనలు అన్నారు.. ఇక, తాజాగా విడుదలైన తన చిత్రం వీర సింహారెడ్డి చిత్రాన్ని ప్రజలందరూ ఆదరించారాన్ని ఆనందం వ్యక్తం చేశారు.. మరోవైపు అన్ స్టాపబుల్ టాక్ షో ని అంతా కలిసి విజయవంతం చేశారని కృతజ్ఞతలు తెలిపారు.. అభిమానులు లేనిదే నాలాంటి కళాకారులు లేరన్న బాలయ్య.. మహిళా దినోత్సవం సందర్భంగా అన్ని రంగాలలో సాధికారత సాధించిన మహిళలందరికీ ఇవే నా శుభాకాంక్షలు అన్నారు. ఇక, బాలయ్య, హీరోయిన్ ప్రజ్ఞా జైస్వాల్ విజయవాడ రావడంతో.. అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.. దీంతో.. నందమూరి రోడ్ సందడిగా మారింది.

నా తండ్రి నీచుడు.. అందుకే సిగ్గులేకుండా చెప్పా: ఖుష్బూ

ప్రస్తుతం సమాజంలో ఒక మహిళ.. నిజాన్ని నిజాయితీగా చెప్పినా ఆమెపై విమర్శలు గుప్పిస్తున్నారే కానీ సపోర్ట్ ఇచ్చేవారు చాలా తక్కువమంది ఉన్నారు. అది హీరోయిన్లు అయితే మరింత ట్రోల్స్ చేస్తూ ఉంటారు. ఏ విషయంలో అయినా ఒక ఆడది అబద్దాలు చెప్తుందేమో కానీ లైంగిక వేధింపులకు గురయ్యాను అని మాత్రం పొరపాటున కూడా చెప్పదు. ఇక ఇండస్ట్రీలో ఆ విషయం చెప్తే ఎక్కడ తమ కెరీర్ ను నాశనం చేస్తరేమో అన్న భయంతో ఎంత బాధ ఉన్నా బయటికి మాత్రం నవ్వుతూ కనిపిస్తారు. ఇక ఈ మధ్యనే వారు ఆ భయాన్ని వదిలిపెట్టారు. తమను లైంగికంగా వేధించనవారి పేరులు మీడియా ముందుకు చెప్పుకొస్తున్నారు.రెండు రోజుల క్రితం సీనియర్ నటి ఖుష్బూ తాను చిన్నప్పుడు లైంగిక వేధింపులకు గురయ్యినట్లు చెప్పుకొచ్చింది. తన కన్న తండ్రే తనను లైంగికంగా వేధించినట్లు చెప్పుకొచ్చింది. దీంతో ఆమెకు సపోర్ట్ చేయాల్సింది పోయి.. ఆమెపై ట్రోల్స్ చేస్తున్నారు. సిగ్గులేదా..? కన్నతండ్రి ఇలా చేశాడు అని చెప్పి పరువు తీస్తున్నావ్ అంటూ విమర్శిస్తున్నారు. ఇక ఈ విమర్శలపై ఖుష్బూ స్పందించింది. నా తండ్రి నీచుడు. అతడి గురించి చెప్పడానికి నేనెందుకు సిగ్గుపడాలి. సిగ్గుపడాల్సింది నేను కాదు అలా నాతో ప్రవర్తించిన వ్యక్తి.. ఈ విషయం చెప్పడం వలన నాలా బాధపడిన వారు ఇప్పుడు బయటికి వచ్చి వారికి జరిగిన చేదు అనుభవాలను ఎంతో ధైర్యంగా చెప్పుకొస్తున్నారు అని తెలిపింది. ప్రస్తుతం ఖుష్బూ వ్యాఖ్యలు నెట్టింట వైరల్ గా మారాయి.

మనం సినిమా

ఎన్టీఆర్-ధనుష్ వెట్రిమారన్ మూవీ నిజమేనా?

ఎన్టీఆర్, ధనుష్ కథానాయకులుగా తమిళ దర్శకుడు వెట్రిమారన్ ఓ పాన్ ఇండియా మూవీని చేస్తున్నారని గత కొద్ది రోజులుగా వార్తలు చక్కర్లు కొడుతున్న సంగతి తెలిసిందే.గత రెండు రోజులుగా సోషల్మీడియాలో ఈ వార్త విపరీతంగా ట్రెండ్ అవుతోంది. అధికారికంగా ప్రకటించడమే తరువాయి అంటూ పలు వెబ్సైట్లు సైతం రాసుకొచ్చాయి. ఈ క్రమంలో తాజా వార్తలపై ఎన్టీఆర్ టీమ్ స్పందించింది. అవన్నీ ఆధారాల్లేని వార్తలని, అవాస్తవాలని స్పష్టం చేసింది. ఈ మేరకు ప్రకటన కూడా విడుదల చేశారు.''ఎన్టీఆర్, ధనుష్, వెట్రిమారన్లు కలిసి సినిమా చేస్తున్నారని, గత రెండు, మూడు రోజులుగా కొన్ని అనధికార వార్తలు హల్చల్ చేస్తున్నాయి. ఆ వార్తలన్నీ అవాస్తవం. దయచేసి ఆ ఊహాగానాలను నమ్మొద్దు'' అని పేర్కొంది. ఇక ఈ సినిమా పాన్ ఇండియా మూవీ అని, రెండు భాగాలుగా వస్తుందని కూడా కొందరు రాసుకొచ్చారు.ప్రస్తుతం కొరటాల శివ దర్శకత్వంలో ఎన్టీఆర్ నటిస్తున్నారు. జాన్వీకపూర్ కథానాయిక. 'ఎన్టీఆర్ 30' వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ సినిమాతోనే జాన్వీ తెలుగు ఇండస్ట్రీలోకి అడుగు పెడుతున్నారు. ప్రస్తుతం ఎన్టీఆర్ ఆస్కార్ అవార్డుల వేడుకలో పాల్గొనేందుకు లాస్ ఏంజిల్స్ వెళ్లారు. అక్కడి నుంచి తిరిగి వచ్చిన తర్వాత కొరటాల మూవీ షూటింగ్ పాల్గొంటారు. దీని తర్వాత ప్రశాంత్నీల్ దర్శకత్వంలో ఓ మూవీని చేస్తారు. పాన్ ఇండియా మూవీగా ఇది తెరకెక్కనుంది. మరోవైపు విజయ్సేతుపతితో వెట్రిమారన్ ఓ సినిమా చేస్తున్నారు. దీని తర్వాత సూర్యతో 'వాడివసల్' చేస్తారు. ఇక ధనుష్ ఇటీవల 'సార్'తో మంచి విజయాన్ని అందుకోగా, ప్రస్తుతం అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వంలో 'కెప్టెన్ మిల్లర్' మూవీ చేస్తుండగా, దీని తర్వాత శేఖర్ కమ్ములతో ఓ సినిమా చేయనున్నారు.

భలే గమ్మత్తుగా రామ్ చరణ్- శంకర్ టైటిల్..?



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా మారాడు. ఆర్ఆర్ఆర్ తర్వాత చరణ్ నటిస్తున్న చిత్రం చరణ్ 15. స్టార్ డైరెక్టర్ శంకర్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా దిల్ రాజు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ సినిమాను నిర్మిస్తున్నాడు.ఇక ఈ చిత్రంలో చరణ్ సరసన కియారా అద్వానీ హీరోయిన్ గా నటిస్తుండగా.. అంజలి, శ్రీకాంత్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇకపోతే ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకొంటుంది. ఈ చిత్రంలో చరణ్ రెండు విభిన్నమైన పాత్రల్లో కనిపించనున్నాడు. తండ్రి కొడుకులుగా తొలిసారి చరణ్ ద్విపాత్రాభినయం చేస్తున్నాడు. దీంతో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి.ఇక ఈ సినిమా టైటిల్ గురించి ఎప్పటినుంచో సోషల్ మీడియాలో రచ్చ జరుగుతోంది. సర్కారోడు, అధికారి, సీఎం అంటూ ఏవేవో పేర్లు వినిపిస్తున్నాయి. ఇక తాజాగా ఆ లిస్ట్‌లోకి ఇంకో టైటిల్ వచ్చి చేరింది. అదే 'సీఈఓ'. ఈ టైటిల్ ను మేకర్స్ ఫిక్స్ చేసినట్లు తెలుస్తోంది. ఇందులో చరణ్ ఎన్నికల అధికారిగా కనిపించనున్నాడు. దీంతో ఈ టైటిల్ అందుకు పర్ఫెక్ట్ గా సెట్ అవుతుందని చెప్పుకొస్తున్నారు. సీఈఓ అంటే చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ అని అర్థం అంట. ఇక ఇదే టైటిల్ ను ఫిక్స్ చేయమంటూ అభిమానులు చెప్పుకొస్తున్నారు. ఇంకొంతమంది భలే గమ్మత్తుగా ఉందే అంటూ కామెంట్స్ పెడుతున్నారు. మరి ఇందులో నిజం ఎంత అనేది తెలియాలంటే మేకర్స్ అధికారికంగా ప్రకటించేవరకు ఆగాల్సిందే.

బాహుబలిలో ఆ పాత్ర కోసం ఆడిషన్‌కు వెళ్లా.. అందుకే ఇవ్వలేదు!

తెలుగు సినీ ఖ్యాతిని పెంచుతూ అగ్ర దర్శకుడు రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన అద్భుతమైన విజువల్ వండర్ 'బాహుబలి'. రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా పాన్ ఇండియా మూవీ రూపు రేఖలనే మార్చేసింది. ఈ సినిమాలో నటించిన ప్రతినటుడికీ ఎంతో గుర్తింపు వచ్చింది. అయితే, కొందరు నటీనటులు ఈ సినిమాలో చేసే అవకాశాన్ని వివిధ కారణాల వల్ల కోల్పోయారు. అలాంటి వారిలో అందాల కథానాయిక రాశీఖన్నా కూడా ఒకరు. తాను 'బాహుబలి'లో ఎందుకు నటించలేకపోయిందోనన్న విషయాన్ని ఆమె తాజాగా ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు.''బాహుబలి' ఆడిషన్స్ జరుగుతున్నాయని తెలిసి, నేనూ వచ్చాను. అందులో తమన్నా పోషించిన అవంతిక పాత్ర కోసం ఆడిషన్ ఇచ్చాను. అయితే, సుకుమారమైన ముఖం, చేతిలో కత్తి ఉండటాన్ని రాజమౌళి సర్ అస్సలు చూడలేకపోయారు. ఆ పాత్రకు అందంతో పాటు, రఫ్నెస్ కూడా కావాలి. నేను ప్రేమ కథలకు చక్కగా సరిపోతానని భావించి, 'నా స్నేహితుడు ఒకరు లవ్స్టోరీ చేస్తున్నారు. అక్కడకు వెళ్లు. ఆ కథ కూడా నీకు బాగా నచ్చుతుంది' అన్నారు. అలా నేను ఆ నిర్మాత దగ్గరకు వెళ్లి కథ విన్నా. దక్షిణాది సినిమాలంటే పాటలు, డ్యాన్స్ అనే భావన ఉండేది. కానీ, 'ఊహలు గుసగుసలాడే' చేసిన తర్వాత నాకు మంచి పేరువచ్చింది.తెలుగు ప్రేక్షకులు నన్ను ఆదరించారు. తమిళ్, మలయాళ అవకాశాలు వచ్చాయి'' అని రాశీఖన్నా చెప్పుకొచ్చింది.ఆ సినిమా తర్వాత వివిధ భాషల్లో మంచి పాత్రలు దక్కించుకున్నారు రాశీఖన్నా. ఇటీవల వెబ్ సిరీస్‌లోనూ ఆమె నటి స్తున్నారు. గతేడాది 'రుద్ర' లో అలరించగా, తాజాగా 'ఫర్జీ'లో మంచి పాత్ర ను చేశారు. నటిగానే కాదు, గాయనిగా కూడా తనదైన ముద్రవేశారు. ప్రస్తుతం ఆమె నటిస్తున్న 'యోధ' చిత్రం చిత్రీకరణ దశలో ఉంది. తెలుగులో ఆమె నటించిన చివరి చిత్రం 'థ్యాంక్యూ'. తమిళంలో 'తిరుచిత్రాంబళం'లో నటించి అలరించారు.

'పుష్పరాజ్'తో నేచురల్ బ్యూటీ.. ఫిక్సేనా..?

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటిస్తోన్న క్రేజీ ప్రాజెక్టులో ఒకటి 'పుష్ప 2'. సుకుమార్ దర్శకత్వం వహిస్తోన్న ఈ ఊర మాస్ సినిమా కోసం సినీ ప్రియులు ఆశగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో 'పుష్ప 2'కు సంబంధించిన ఓ ఆసక్తికర వార్త ఇప్పుడు నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తోంది. నేచురల్ బ్యూటీ సాయిపల్లవి ఈ సినిమాలో నటించనున్నారని సమాచారం. ఇందులో ఓ పాత్ర కోసం సుకుమార్ టీమ్ ఆమెను సంప్రదించిందని, రోల్ నచ్చడంతో ఆమె వెంటనే ఓకే చెప్పిందని, షూట్ కోసం పది రోజులపాటు డేట్స్ ఇచ్చిందని నెట్టింట ప్రచారం జోరందుకుంది. ఈ వార్తలపై అటు బన్నీ అభిమానులు, ఇటు సాయిపల్లవి ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు, సాయిపల్లవి నిజంగానే ఈసినిమాలో నటిస్తున్నారా? అనే దానిపై ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.ఎర్రచందనం స్మగ్లింగ్ నేపథ్యంలో తెరకెక్కిన పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'పుష్ప ది రైజ్'. అల్లు అర్జున్ - సుకుమార్ కాంబోలో వచ్చిన హ్యాట్రిక్ ప్రాజెక్ట్ ఇది. రష్మిక కథానాయిక. 2021లో విడుదలైన ఈ యాక్షన్ ఎంటర్టైనర్ బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబట్టింది. సాయిపల్లవి విషయానికి వస్తే.. గతేడాది విడుదలైన 'విరాటపర్వం', 'గార్గి'తో మంచి పేరు సొంతం చేసుకున్నారు. వీటి తర్వాత ఆమె నుంచి కొత్త సినిమా అప్డ